Reg. No. M 4479.

ఆంధ్రపత్రిక

316141

Founder : K. NAGESWARA ROW.

WEEKLY EDITION

37. vol. | Andhra Patrika Madras, Sunday, 8-10-44. తారణ సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి | No. 5

విడిపత్రిక 2 అణాలు

మా సద్భావాలను జిన్నా గారు గ్రహింపలేదు

తాను కోరేదేమో కూడ స్పష్టంగ తెలుపడు

తగాదా పరిష్కారానికి తన ప్రణాళిక ఉత్తమ సాధనమని సి. ఆర్. ప్రకటన

మద్రాసు, అక్టోబరు 7: నేనాగ్రాంనుండి మద్రాసుకు నిన్న సాయంకాలం వచ్చిన శ్రీ సి. రాజగోపాలాచారిగారిని నేటి ఉదయం మా ప్రతినిధి త్యాగరాయనగరంలో వారి స్వగృహంలో సందర్శించగా గాంధీ - జిన్నాలకు ఒక పరిష్కారం కుదరక పోవటం యావత్తు దేశానికీ, ముఖ్యంగా ముస్లిములకూ చాలా నష్టదాయకమని అభిప్రాయం తెలిపారు.

జిన్నా ప్రకటనపై రాజాజీ విమర్శ

బెజవాడ, అక్టోబరు 6: ఈ ఉదయం ఈవూరు మీదుగా మద్రాసు వెళ్లుతూ, సి. రాజగోపాలాచార్యులుగారు, మొన్నటి బొంబాయి పత్రికా సమావేశంలో జిన్నా చేసిన ప్రకటనను గురించి అభిప్రాయ మడగ వచ్చిన అసోసియేటెడ్ ప్రెస్సు ప్రతినిధికి ఈ క్రిందివిధంగా జవాబిచ్చారు:

"విషయం కేవలం గెలియని వారికీ, అదివరకే పక్షపాత బుద్ధితో మనస్సు ఏకోన్ముఖంగా స్థిరంచేసుకొని యున్నవారికీ గాంధీజీవైఖరి గురించి జిన్నాగారు చేసిన విమర్శ చూస్తే గాంధీజీ ధోరణి పాడు పాడుగా కనిపించవచ్చు. జిన్నాగారు చేసిన ఆరోపణలు, యేవో అక్కడా ఇక్కడా గనక కాస్త మార్పులు చేస్తే జిన్నాగారికే మళ్లీ సరిగ్గా అన్వయిస్తాయి. కాని పక్షపాత మనస్సులతో సబబూ సందర్భాలనూ, నీతి నీకులనూ పాటింపక తొలగదోసే ఇటువంటి ప్రయత్నాలు సరియైన ప్రశాంత నిర్ణయానికి దారితీయజాలవు.

జిన్నాగారు మేము సూచించిన పరతులలోని నిజాయితీని మెచ్చుకొని హర్షించనూ లేకపోయారు; వాటిలోని నిజమైన ప్రాముఖ్యాన్ని గ్రహింపనూ లేకపోయారు. చిరకాలంగావస్తూ మనస్సులో పాతుకుపోయియున్న ఆపనూనాలూ, వైరాలూ గ్రహణశక్తిని స్తంభింపజేయుచుతప్పవు. ఇది ఇరుపక్షాల్లోనూ నిజంకావచ్చు. కాని, ఆశయసిద్ధే గనక మన కాంక్షింపేటట్టయితే కిటికీని మనం తొలగించుకోక తీరదు.

స్పష్టంగా చెప్పడే!

నా ప్రణాళికలోనూ, గాంధీజీ వ్యక్తిగత ప్రణాళికలోనూ సూచింపబడిన పరతులు లేటదనంలో కనీసం సగం లేటదనంతో నన్నూ జిన్నాగారు తన సూచనలనూ, తన పరతులనూ విశదంగా తెలియజేస్తే ఎంత బాగుండేది? అప్పుడు ఉభయులూ పుణ్యతారతమ్య మెక్కడో, చిక్కెక్కడో ప్రజలు స్వయంగా గ్రహించడానికి వీలయ్యేదికదా! ఆయన ఏదో బోనంటాడు; వల అంటాడు. అవ్యక్తమైనట్టి, స్పష్టనిర్వచనం లేనట్టి 'సూటిసూత్రాలు' కన్నా గొప్ప బోనుగాని, గొప్ప వలగాని వేరేదీ లేదు. లాహోరు తీర్మానంలోని మూలసూత్రాల కొప్పుకొమ్మని మమ్మల్ని కనుగొని విరామం లేకుండా ఆయన అడుగుతూ వస్తున్నాడు పక్షపాతం లేకుండా చూడగలిగే ఒక మామూలు వ్యక్తి సదరు తీర్మానంలో ఏ దయితే సూటిసూత్రమని కనిపిస్తుందో దానిని మేము ఏనాడో ఒప్పుకొన్నాము. అది ఏదంటారా? 'ముస్లిం ప్రాముఖ్యం గల ప్రాంతాలేవైతే వున్నవో అవి అన్నీ ఒక ప్రత్యేక రాజ్యంగా ఏర్పడిపోవలెనని లీగువారు' అంటున్న తీర్మానభాగమే ఆ మూలసూత్రం. సయోముస్లిం ప్రాముఖ్య నిర్ణయ పరతుతోను, సయోపరిహార్దు నిర్ణయ పరతుతోనూ, ఈ విషయంలో సదరు ప్రాంతాల్లోని ప్రజల అభీష్టాన్ని అనుసరించే మార్గంతోనూ మేమిదా సూత్రానికి ఏనాడో ఒప్పుకొన్నాము. ముస్లిం లీగు అఖిలభారత దేశం తాలూకు ఒక ఐచ్ఛికసంఘం అది ఎంత ముఖ్యమయినదయినా అయుగాక, దాని తీర్మానాలు రాజ్యాంగ చట్టబద్ధమయిన వోటింగు హక్కుమీద ఆధారపడిన ఒక నిర్దిష్ట ప్రాంతంలోని వోటు స్థానం మాత్రం ఆక్రమించలేవు ఈ ప్రత్యేక రాజ్యాంగం ఒక్కటి తప్ప సదరు లాహోరు తీర్మానంలో ఈ విభజన ఏసూత్రాలమీద నడవవలెనో నిర్ణయించుట గట్టిపరచు వేరే ఏ ఒక్కటీ లేదు.

ఇటువంటి అస్పష్టమైన సిద్ధాంతానికి నేనూ ఒప్పుకోలేను; ఇతరులూ ఒప్పించలేను. ముఖ్యమైన పరతులనూ, కోరుతున్న కోరికను సాధించడానికి గల మార్గాల వివరాలనూ విశదంగా పరిష్కరించుకోకుండా గడియమని లాహోరు తీర్మానాన్ని నేనూ అంగీకరించలేను; ఇతరులనూ అంగీకరింపజేయలేను అని జిన్నాగారికి నచ్చజెప్పడానికి గాంధీగారు ఎంతో ప్రయత్నించారు. కాని, లాభం లేకపోయింది.

నిజభావన జరిగుండదా దానికి సంబంధించిన ప్రాంతాల్లోని ప్రజలు సంప్రతించవలసిన అవసరమే లేదనడాన్ని బుజువుచేయటానికి పరిపాటుకమైన

5-వ పేజీ చూడుడు

సామాన్ దీవి మిత్రకైవసం

పెలోపొనీసెస్‌లో ట్రిపోలిస్ కూడా స్వాధీనమయ్యెను

లైరో, అక్టోబరు 6: ఒక పన్న బ్రిటిషు సేన గ్రీసుసేన కలిసి సామాస్ దీవిని ఆక్రమించెను.

అచ్చట ఫాసిస్టుదళాలు కొద్దిగా ప్రతిఘటించి లోబడిపోయెను. మిత్రబలాలకు నష్టమేమీ కలుగలేదు. జర్మన్ సేనలు ఇటాలియనుసేనలను వదలివేసి ఆ దీవిని అదివరకే ఖాళీచేసిరి. సెప్టెంబరు మధ్య కాలంలో మధ్యభాగపు ప్రాంతాలమీద మిత్రసేనల వత్తిడి ఎక్కువైనపుడు తాము దీనిని వదలివేసేటప్పుడు తమతో ఇటాలియనులను కూడా వెంటపెట్టుకొని పోవునట్లు జర్మనులు వాగ్దానంచేసియు సెప్టెంబరు 29 వ తేదీని వారు వేరే ఒక దీవికి వెళ్లిపోయినపుడు ఇటాలియనులను అక్కడే వదలివేశారని కొందరు ఖైదీలు చెప్పిరి. గ్రీసు సివిల్ అధికారులు సామాస్ దీవిలో ప్రజలకు అన్నవస్త్ర సహాయముల అందజేస్తున్నారు.

రియాన్ ఆక్రమణ

మిత్ర పెట్టనీలు ఏడ్రియాటిక్ తీరాన పట్రాస్ నుండి తూర్పుదిశగా దాడి సాగిస్తూ రియాన్ పట్టణాన్ని పట్టుకొన్నవి. ఈ బలాలు తృప్తికరమైన ఫలితాలతో కాస్తు సింధుశాఖలోని శత్రు నావలపై దెబ్బతీసెను.

రియాన్ పట్టణం మిత్రవశమైనందున కొరింథు సింధుశాఖ ప్రవేశద్వారమును రక్షించుకోడం జర్మనులకు కష్టమగుచున్నది. అటువైపులో అండిరాన్ రేవు ఒకటి కూడ యీనాటికి జర్మన్ ఫిరంగి కాల్పులు లేకపోయెను.

ట్రిపోలిస్ కైవసం

మధ్య పెలోపొనీసెస్‌లోగల ట్రిపోలిస్ బ్రిటిషువారికి లోబడిపోయినదని బి.బి.సి. విలేఖరి చెప్పుచున్నాడు.

మిత్రసేనలు ఆల్బేనియాలో మొదలు కాకుండ ఎదురుగానుండే సాగాండేస్ గైమైర్ల దూరములో దిగినటు యిప్పుడు తెలుపబడుచున్నది. ఈ స్థలంలో జర్మనులు బాగా దిటువుగా కందకాలు ద్రవ్వకొని సారాంజే డెఫ్రిలోడు పాకుచునా శత్రువుల స్థావరాలను ఏర్పరచుకొని యున్నారు.

సిక్కులకు గాంధిజీ అభయం

బొంబయి సంప్రతింపులకు పూర్వం తారాసింగుకు వ్రాసిన లేఖ

లాహోరు, అక్టోబరు 6: అకాలీ నాయకుడైన మాస్టర్ తారాసింగుకు గాంధీగారు వ్రాసిన ఈ క్రిందిలేఖను పంజాబులో ప్రముఖుడైన కాంగ్రెసువాదియైన సర్దార్ శార్దూలసింగ్ జాబాల్ గారు నేడు విడుదలచేశారు.

గాంధీజీ లేఖ

"సేవాగ్రాం, ఆగస్టు 15:

ప్రియమైన మాస్టరు తారాసింగుగారికి:

రవ తేదీనాటి దయగల మీ లేఖకు గాను మీకు నా వందనాలు. అది తగోజు నన్నే వాచేతికి వచ్చింది. ఒక్కడికి చేరడమేమో 10-వ తేదీనాడే చేరింది. కాని, నా పేరటవచ్చే తపాలాకు ఆలస్యం తప్పలేక రాసులుగా కుప్పలుగా పెరిగిపోతూ వుండడ్డట్టి మీ లేఖవంటి ముఖ్య ఉత్తరాలు కూడ చేరవెంటనే నాకు అందకుండా పోయడం అనివార్యమవుతుంది. గడచిన 12 గంటలూ పరిపాటులకు విరుద్ధంగా చేరినటంత ఆరోగ్యం నాకింకా కలగలేదు. ఈ ఆరోగ్యాలేమి తాలూ మీ ఉత్తరానికి నేనత్వరగా సమాధానం ఇస్తున్నానో మీకు చూపడానికే నాని మరి రుజువూ కాదు.

ఇంతకూ ఈ అలస్యంవల్ల వచ్చిన నష్టమేమీ లేదు. అభిప్రాయాలు మేమేమీ కొత్తబోయినదేమీ లేదు. పెద్ద పెద్ద సమస్యల పెద్ద పెద్ద కోరికలూ, వాగ్దానాలకూ అంతిమలువ యిస్తూనో చిన్న చిన్న సంఘాలు చిన్న చిన్న కోరికలకూ, హక్కులకూ గూడా అంతేవిలువ యిచ్చితీరుతాను. నా ముఖ్యసిద్ధాంతమే అది. దానిని నేను అనుష్ఠించకపోయానంటే పెద్దపాత్ర బాటుచేసినవాణ్ణవుతాను. ఈ భావనతోనే ప్రస్తుతానికి మీవద్ద సెలవు తీసుకొంటాను. సత్యానే ఆశతో సిద్ధిపోసుని తొందర తొందరపడి పరిష్టటు చేసుకోవడం సర్వథా ధర్మమూ, న్యాయమూ అయిన పనిని సాధించేటట్టు ఉభయులూ తగినబలాన్ని ప్రసాదించుని భగవంతుని ప్రార్థిద్దాము.

ఇట్లు, విశ్వాసపాత్రుడు,
యం. కె. గాంధీ."

దీనిని విడుదలచేస్తూ జాబాల్ గారు ఇట్లా చెప్పారు: "తారాసింగుగారు తాము గాంధీగారికి వ్రాసిన లేఖమాత్రమే బయటపెట్టారు గాని, ఆ పెట్టెనాటికి గాంధీగారి జవాబు తమచేతికి అందకుండా దానిని బయటపెట్టనేలేదు అయిన యెడల దుకలా చేశారో నాకు తెలియకుండావున్నది. నాకోసం మన్నించి, గాంధీగారే స్వయంగా తమ లేఖనకలు నాకు దయతో పంపిచారు. నామిత్రులు యిప్పటికి స్వతిరేకమే అయినా విధిలేక దీనిని నేను విడుదలచేస్తున్నాను. సిక్కులకు విషయంలో గాంధీగారు యింతమాత్రం అన్యాయంగా ప్రవర్తిస్తున్నారో ఈ లేఖ నుబట్టి ప్రజలే నిర్ణయింపగలరు."

పాకిస్థాన్ - హిందుస్థాన్

రెండు స్వతంత్ర రాజ్యాలుగ విభజన

విదేశ పత్రికాప్రతినిధికి జిన్నా తెలిపిన అభిప్రాయాలు

బొంబాయి, అక్టోబరు 6: విదేశపత్రికా విలేఖరితో 2½ గంటల సేపు సంభాషించిన అ. భా. ముస్లిములీగు అధ్యక్షుడగు ఎమ్. ఏ. జిన్నాగారు ఈక్రిందివిధంగా చెప్పిరి:

హిందూముహమ్మదీయ విభేదములను తొలగించుటకు ఆచరణ యోగ్యమైనట్టియు, వాస్తవిక పరిస్థితుల కనుగుణమైనట్టియు మార్గమొక్కటే సూత్రమే కలదు. అది యేదన, పశ్చిమోత్తర పరిహార్దు రాష్ట్రమునంతటిని బెలుచిస్థానా, సింధు, పంజాబు, బెంగాలు, ఆసాము రాష్ట్రములను యిస్తుడున్న పరిహార్దులతో సర్వస్వతంత్ర ముస్లిమ్ రాజ్యములుగా నర్మీకరించి, తద్వారా భారతదేశమును పాకిస్థాను, హిందూస్థాను అను రెండు పర్వ స్వతంత్రభాగములుగా విభజించుటయే పాకిస్థానువారి హిందూమైనారిటీ యెడల పక్షపాతి ప్రభుత్వము ధర్మబుద్ధితో వ్యవహరించు నటియు, హిందూస్థానువారలు ముస్లిమ్ మైనారిటీల యెడల హిందూస్థాన్ ప్రభుత్వము ధర్మబుద్ధితో వ్యవహరించునటియు మనము ఒప్పుకొనుటకు విశ్వసింపవలెను. వారు మనుష్యులను విశ్వసించినయెడల 2 కోట్ల 50 లక్షల మహమ్మదీయులను వారికి ఒప్పజెప్పేయ సంకల్పులమైయున్నాము.

జన వాక్యము

మాకు గాంధపబడిన సూచన మాతెలివితేటలను తృణీకరించునదిగా నున్నది. మహమ్మదీయులకు సంపూర్ణముగ (అబ్సల్యూట్) మెజారిటీ లేనప్పుడు జనవాక్యమూకు అంగీకరింపవలెనని నేను కోరబడితిని. అబ్సల్యూట్ మెజారిటీ అనుపదమున అర్థమేమని నేను గాంధిగారినడిగితిని. మొత్తం జనాభాలో మేము 100 కి 70 వంతులమంటె హెచ్చుగానున్నప్పుడు మాత్రమే వోటులేకుండా క్రోలు ఓపంగబడవలెనని ఆయన చెప్పెను. ఈ విషయమున ఆయన అభిప్రాయమునకు శాస్త్రీయ రీత్యా గావింపబడిన నిర్వచనమును మేము అంగీకరింపవలెనని ఆచార్యగారు చెప్పిరి. అనగా ఎన్నిక జరుపు ప్రాంతమునందలి మొత్తం జనాభాలో (వోటుచేయు ప్రజలను కూడ కలుపుకొని) 100 కి 51 వంతులు మెజారిటీ యుండవలెను. వోటుచేయువారి సంఖ్యలో 100 కి 51 వంతులు కాదు. ఇట్టి మెజారిటీ పొందే పార్టీ వారికను ఆశి ప్రజలకను ఇసిక్కిల్లకు పైకెక్కు తెలియకలదు. కనుక బహుళాశ ఖండఖండములుగా ఛేదింపబడుటట్టియు, ఆచరణయోగ్యము కానట్టియు పాకిస్థానును మాకు వదలు జనవాక్యమున కంగీకరింపవలసినదిగా నేను కోరబడితిని. యుద్ధం మగి నమీదట, 100 కి 75 వంతుల సాధారణ హిందువుల చేతులలో నుండు తాత్కాలిక జాతీయప్రభుత్వము మాకు తోడ్పడ నంగీకరించిన మీదట ఈ జనవాక్యము గైకొనబడును. కనుక పరిహార్దును నిర్ణయించునట్టియు, జనవాక్యమును తెలిపేటట్టియు సంగ్రామానంతర కమిషనును యేర్పరచు పక్షమున హిందూ మెజారిటీ ప్రభుత్వమైయుండును. అదియే స్థిరమైన ఫెడరల్ ప్రభుత్వమునుగా మారి నదరు కమిషనును నియమించు జనవాక్యము కనుగొనుటకు పూర్వము, ఆనగా పాకిస్థాన్ రాజ్యప్రాప్తిపూర్వమే కమిషను తెలియక పూర్వము, ఏ స్వరూపములో నైనను నేను పాకిస్థాను పొందుటకు ఒక మరుతుగా దేశరక్షణము, ఆర్థిక విషయములు, విదేశాంగ వ్యవహారములు, వాణిజ్యము, కస్టమ్సు, రాకపోకలు మున్నగునాని విషయమై కొన్ని నియమములు, యేర్పాట్లను అంగీకరింపవలసినదిగా కోరబడితిని. ఇదు విషయమై మేము ఒడంబడిక కుదుర్చుకొనవలసిన హిందువులు 100 కి 75 వంతుల మెజారిటీ గలిగిన ప్రభుత్వముతోనైయున్నది. మాకు మిగిలినదేమి? పాకిస్థాను సరిహద్దులలో మాత్రమేగాక, పాకిస్థాను రాజ్యములోగూడ చిన్న చిన్న ద్వీపమువంటి హిందూస్థానులుండునని తలపవచ్చును. అదిగాక అస్థిరాక ముఖ్యమైన ఈ శాఖలు జాతీయ ప్రభుత్వకేంద్రములలో నుండును.

ఇది స్వాతంత్ర్యమౌదు. యిది ఒక విధమైన ఫ్రీయు స్వపరిపాలనము. యీ ఫ్రీయు స్వపరిపాలనము, ప్రధానతమైన మయములలో హిందువులు అస్థిరముగా నున్న ఫెడరల్ ప్రభుత్వమునకు లోబడియుండును మహమ్మదీయులు మైనారిటీలో నున్నతకాలము (వారెప్పుడు మైనారిటీలోనే యుండరు) యిట్టి యేర్పాటులు మేము హిందూ మెజారిటీ పరిపాలనముపై ఆధారపడవలసినవారమగుదుము.

ఇట్టి ఫెడరేషను యేరాజ్యాంగ విధానమునకనుసరించి అమలుచేయబడునో నిర్ణయింపవలసిన దని నేను గాంధిగారినడిగితిని ఇది ప్రధానతమమైన విషయములు. ప్రస్తుత రాజ్యాంగ విధానమును తుడిచివేసి, దాని స్థానే మరియొక రాజ్యాంగ విధానమును తయారు చేయవలెనని గాంధిగారు సూచించిరి. కాని వెంటనే అమలులోనికి వచ్చుటట్టియు, భారతదేశ విస్తృతపై సాధారణపడుట్టియు నగు ప్రజాపత్రాక పార్లమెంటరీ ప్రభుత్వ ప్రాతిపదికపై ప్రస్తుత రాజ్యాంగ విధానమునస్థానే మరియొకదానిని తయారు చేయుటకు నే నెట్లు గీకరింపలేకపోయెను.

ఇందుకు మే మంగీకరించితిమా పాకిస్థానకు శాశ్వతంగా తిరోదయము లాంగిన వారమగుదుము. పాకిస్థానుసమస్య భూస్థాపితమగును. నేనిట్లు చెయవలెనని గాంధిగారు కోరిరి. "నేను కోరినదాని నంగీకరింపని యెడల సమస్త శాసనోల్లంఘనమునకు గడగుడు హక్కు నేనుంచుకొనెదను" అని గాంధిగారనుచున్నారు. నేను బ్రిటిషు వారికి అనుకూలుడనగు ఆరోపణ గాని పనీలేదు. విదేశపాలనము వుండకూడదని భారతీయుడని చెప్పవలసి వచ్చెడ్డు కోరుటలేదు. కాని ఈ తెలివంపుకు నేను లోగిన యెడల కాంగ్రెసు కోర్కెలను అంగీకరించవాడనగు నా మీద బోధపడుటలేదా? కాంగ్రెస్ కోర్కెలు పాకిస్థానకు విరుద్ధముగానున్నవి బ్రిటిషు ప్రభుత్వమువారు లొగిపోయినయెడల భారతమహమ్మదీయులు ఒక్క హిందూ మెజారిటీ పరిపాలనముపై మాత్రమేగాక, బ్రిటిషువారి సహాయముతో జయముసాధించిన హిందూ మెజారిటీ పరిపాలనము నెదుర్కొనవలసివచ్చును. శాసనోల్లంఘనమునకు గడంగుడు ముద్దేశ్యము గాంధిగారికి లేకయుండ ఆయన అట్లు చెప్పవలెను. ఆగస్టు తీర్మానమును ఉపసంహరించుకొనవలెను. ఆయన దానిని ఉపసంహరించుగానడు. దానిని పునర్ద్రాటించుచున్నాడు. నిజమేమన, మహమ్మదీయులపై ఏకోవిధమగు కంట్రోలును తమ కొసంగు ఒడంబడిక కుదుర్చుకొనవలెనని హిందువులు వాంఛించుచున్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యము విషయమై మాకుగల భావములను వారు అగీకరింపరు.

ఇతిహాసాను మరియొక గొప్ప యిబ్బందిని మేమెదుర్కొనవలసిన వారమైతిమి. గాంధిగారు వ్యక్తిగతముగా మాటలాడెను. "నేను ముస్లిమ్ లీగు అధ్యక్షుడు "మనకు ఒడంబడిక కుదుర్చుకొనవలెగి, మా కమిటీ ఈ ఒడంబడికను నిరాకరించినయెడల నాకు అవమానము కలుగును. కాంగ్రెస్ కమిటీవారు మీరుచేసికొన్న ఒడంబడికను నిరాకరించిన యెడల నేను కేవలము వ్యక్తిగతముగా మాట్లాడుచున్నానని చెప్పి మీరు తప్పుకొనవచ్చును, అని నేను గాంధిగారితో చెప్పితిని.

బ్రిటిషు వారుండుటవల్ల మా ఒడంబడికకు ప్రతిబంధకము కలగుచున్నదని గూడ గాంధిగారు చెప్పిరి. ఒడంబడికకుదరగూడదని వాంఛించు బ్రిటిషువారు కొందరుకలరు. కాని మేము ఒడంబడికకు రాకుండ చేయగల దేమియులేదు. మనస్వాతంత్ర్యము, ఆత్మస్వాతంత్ర్యము మాకుకలదు. సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెనని మహమ్మదీయులు కోరుచున్న కోర్కెను అంగీకరించిన యెడల పది సమావేశములలో ఒడంబడిక కుదురుటకు అడ్డుపడగలదేదియు ఈ ప్రపంచంలో లేదు అప్పుడే మహమ్మదీయుల మధ్యను హిందువుల మధ్యను నిజమైన సహకారభావ మేర్పడగలదు. అప్పుడు, ఇతరులకు లాభకరమగుచుండుటచే, ఇతరుల అభిప్రాయములను తప్పనిసరిగా అంగీకరింపవలసినవారు గాక, తమ యిండ్లలో పెత్తందారులైనవారు యిష్టపూర్తిగా సహకారము గావించెదరు.

రూజ్‌వెల్టు, చర్చిల్ స్టాలినుల సమావేశం

వాషింగుటను, అక్టోబరు 7:

రూజ్‌వెల్టు, చర్చిల్, స్టాలినుల సమావేశం ఒకటి ఏర్పాటు చేయబడినదనియు త్వరలోనే ఇది జరుగుననియు తెలియుచున్నది.

కామన్సులో భారతసమస్యల చర్చ

వచ్చేవారం జరుగును

లండను, అక్టోబర్ 6: వచ్చేవారం మంగళవారం బుధవారం నాడు కామన్సు సభలో భారతదేశాన్నిగూర్చి చర్చజరుగునియు, అమెరికాగారు ఒక ప్రకటన గావించెదరనియు తెలియుచున్నది. ఈ సందర్భంలో కాంగ్రెసుశ్రేణి విడుదలగూర్చి ఒక సుముఖమగు ప్రకటన గావింపబడవచ్చునని యునైటెడ్ ప్రెస్ విలేఖరి సూచిస్తున్నాడు.

కాంగ్రెసు కార్యసంఘ సభ్యులు డా. సయ్యదు మహమ్మదుగారు

ఎట్టి షరతులు లేకుండ విడుదల చేయబడిరి

బొంబాయి, అక్టోబర్ 6: కాంగ్రెసు కార్యసంఘసభ్యులును, అహమదునగరు కోటలో 1942 ఆగస్టు 9 వ తేదినుండి ఇతరసభ్యులతోపాటు నిర్బంధమునం దుంచబడియున్న డా॥ సయ్యదు మహమ్మదుగారు నేటిదినం విడుదల చేయబడిరి.

వీరు కొంతకాలంనుండి అనారోగ్యంగ నుండినందునను కడపట 10 దినములనుండి నెత్తురుకక్కుచుండినందునను, కంటిజాడ్యం అధికమయ్యెనగనును ఈ కారణములవల్ల ప్రభుత్వమువారు ఎట్టి షరతులు లేక విడుదలచేసిరనియు తెలియుచున్నది.

వీరు నేటిదినం అహమదు నగరునుండి పూనామీదుగ బొంబాయికి పోయిరి. పూనాలో కొంతమంది విద్యార్థులు సదస్సుపై ప్రస్తుతసమయంలో హిందూముహమ్మదీయ ఐక్యతను సాధించుటయే ప్రధాన విషయమనియు, అందులకు అందరు కృషిసలుపవలయుననియు ఉద్బోధించిరి. రెండు మూడు దినములు బొంబాయిలో వుండి అటుపిమ్మట వీరు వారాసు వెళ్లెదరు.

న్యూఢిల్లీ వార్త

న్యూఢిల్లీ, అక్టోబరు 7. ఆనారోగ్య కారణములవల్ల డా॥ సయ్యదుమహమ్మదుగారు విడుదల చేయబడిరని ప్రకటింపబడిన వార్త సరికాదనియు, డా॥ సయ్యదు మహమ్మదుగారు ఆరోగ్యంగ వున్నారనియు, వారి విడుదలకు కారణం అనారోగ్యం కాదనియు ఢిల్లీలోని అధికారవర్గ ద్వారా తెలియుచున్నది.

కాంగ్రెసుపార్టీవారు హాజరవుతారు

బొంబాయి: అక్టోబరు 6: వచ్చే నవంబరు నెలకు కాంగ్రెసుసభ్యులు హాజరవుటకు కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు భూలాభాయి దేశాయిగారు అనుమతి ఇస్తానని త్వరలోనే న్యూఢిల్లీ ప్రయాణం కానున్నారని తెలుస్తోంది.

సామాన్ దీవి మిత్రకైవసం

జిన్నా వౌఢ్యం: మహాత్ముని వౌనం

చక్కని సమాధానమని వర్ధా రాజకీయవర్గాల అభిప్రాయం

(మా ప్రత్యేక విలేఖరి)

వర్ధా, అక్టోబరు 6: "గాంధీగారు ఇప్పుడేమీ చెప్పదలచుకోలేదు. ఇకముందు ఏమన్నా చెప్పదలచుకుంటే తప్పకుండా చెబుతాను." అని గాంధిమహాత్ముని కార్యదర్శి ప్యారేలాల్ గారిని జిన్నా పత్రికాప్రతినిధులు సమావేశాభిప్రాయాన్ని నేరుగ అడగ్గా చెప్పారు.

పత్రికా ప్రతినిధులు సమావేశపూర్తి వివరాలు ఇక్కడకు ఇవాళే చేరినయి. జిన్నా ప్రకటనపై మహాత్ముడు మౌనం ఎందుకు దాల్చవలసివచ్చెనో అందులో కొత్త ఏమీ లేకపోవటమే గాంధీకి దూషణకు ప్రతిదూషణ చేయలేదు వివాదాంశమును స్పష్టపరచటానికి గాని, లేదా, వ్యవహారం త్వరగా తేల్చుకోవటానికి గాని జిన్నా చెప్పింది అక్కరకువస్తుందని తోచినట్లయితే గాంధీజీ తప్పకుండా సమాధానం చెప్పేవాడే. రాజాజీ ప్రణాళికను జిన్నా నిరాకరించడంలో ఆశ్చర్యం ఏముంది? మలబార్‌కొండ సంభాషణల వల్ల ఫలితంగా ఇంకా ఏమైన కొంత దారికి రాగలడేమో అనుకోవటం తటస్థించింది. తాత్కాలికంగా సంభాషణలు భగ్నమైనా పునః పరిశీలనకు అవసర పర్యావలోకనం చేస్తారనుకున్నారు. కాని ఈ సంభాషణలవల్ల నూతన జ్ఞానోదయం కాలేదు. ఆయన తగవులూరుబుద్ధి మరింత అధ్వాన్నమైంది. జిన్నా విభజనోద్యమజైతిన అప్రయోజకత్వాన్ని, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవటానికి గాంధీగారిపై దూషణకు పూనుకున్నాడు జిన్నాగారి గర్జనలకన్నిటికీ గాంధీజీ మౌనమే దివ్యమైన సార్థకమైన వ్యాఖ్యానంగా వుంది ఇటువంటి గంభీర భావం సత్యమైన ప్రచారమునకు రాజమార్గమని గాంధీజీ అభిప్రాయం అయితే జిన్నాగారికి సమాధానం ఇవ్వదల్చా అని ఇక్కడ వున్న ఒక ప్రముఖ నాయకుణ్ణి కదలేశాను "ఆయన సంగతి రాజాజీ చూడగలడు బొంబె రాజాజీ ప్రణాళికను తీసుకొని దానిపై గాంధీ వివరణ తయారుచేశాడు ఇప్పుడు మళ్లీ ఆవుద్యోగం రాజగోపాలాచారిగారే చూసుకోవలసివుంటుంది" అని ఆయన సమాధానం చెప్పాడు. గాంధీజీ తాను జోక్యం కలుగజేసుకొనే సమయం వచ్చిందని అనుకొనేదాకా, ఈ వివాదం నడపే భారం రాజాజీపైనే వుంటుంది.

నిజపరిస్థితి

బొంబై సంభాషణలు భగ్నమైనానాటికి పరిస్థితులు ఒకరూపు దాల్చలేదు. గాంధీగారికి సంబంధించినంత వరకూ ఆయన ప్రణాళిక నిలచేవుంటుందని ఇక్కడి అభిప్రాయం. అయినా జిన్నాగారు కార్యాత్మకమైన ప్రసంగం చెయ్యలేదు ఇప్పటిలాగే, అవివేకంగానూ, మొండిగానూ, కజ్జాకు కాలుదువ్వుతూనే తట్టాడాడు. ఆయన అంత దురుసుగా మాటాడినా గూడా అస్పష్టస్థితి ఏమీమారలేదు. చేతనైనంతవరకూ వుత్తమమైనదాన్ని ఇదిగో తీసుకోమని గాంధీ ఇచ్చాడు జిన్నా పరిస్థితిని అధ్వాన్నం చేశాడు. జిన్నాగారు చెప్పినట్టు, పాకిస్థాన్ ధ్రువస్థాపితమైతే తోడకాలు వదలవలసినస్థితి వస్తుందంటే-కన నినాదాలకు ఒక స్వరూపం ఇచ్చి ఒక ప్రణాళికను తయారుచేసి, బరదాకి తెచ్చి వ్యాంగాని, పరిపక్వాంతకరణగాని జిన్నాగారికి లేకపోవటంవల్ల నేనన్న మాటసి. ఆర్. ప్రణాళిక విభజనసూత్రాన్ని ఒప్పుకున్నది. ఒప్పుకోవటమేగాక ఒక ఆచరణయోగ్యమైన విధానాన్ని గూడా సూచించింది. అట్లాంటి తరుణంలో జిన్నాగారు సరసంగా వివరాలను చర్చించటానికి బదులుగా పాకిస్థాన్ అని మళ్లీ ఒక పొలికేక వేశారు. అది లాహోర్ తీర్మానానుసారమే అనుకోండి. కాని పంజాబు, బంగాళాల్లోని ముస్లింలు, ముస్లిమేతరులూగూడా నోరులేని జీర్ణాలుగా ఒప్పుకోవాలట.

రెండుజాతుల సిద్ధాంతం

రెండుజాతుల సిద్ధాంతాన్ని అంగీకరించినా రెండు స్వతంత్ర రాజ్యాలుగా, పరస్పర సంబంధం లేకుండా వుండకలెనని కోరటం చాలా అసాధ్యమైన విషయంగా వుంది. ఇక్కడనేమరలుసుకొనినట్లూ పిన కాంగ్రెసు ప్రముఖుల అభిప్రాయం యిదే. బొంబాయిలో అంబేద్కర్ చెప్పిన విషయం జిన్నాగారికి అన్నివిధాలా మంచి సమాధానంగా కనిపిస్తోంది. ఆయన గాంధీకి మిత్రుడుకాడు. కాంగ్రెసు అభిమానీ కాడుగదా. ముస్లింలీగుతో ప్రమేయ లేకుండా దానికి సంబంధించిన ముస్లిం నాయకులతో మాట్లాడవలెననే సంకల్పం కాంగ్రెసు నాయకులకు లేదు. కాని ముస్లిం లీగు నాయకులు కొత్త ధోరణిలో రాయబారాలను సాగించవలసిందని జిన్నాగారికి అధికారం ఇవ్వదల్చును. లేదా ఫెడరేషను పద్ధతినగాని కాన్ఫెడరేషను పద్ధతినగాని రెండు మిత్రరాజ్యాలకూటమిగాగాని పరస్పర సమాలోచనకు యోగ్యమైన మరొక రాజ్యాంగ పద్ధతిని సూచిస్తూ ముస్లిం నాయకులు ఒక నూతన విధానాన్ని సూచించవచ్చు.

జాతీయ ప్రభుత్వం

ప్రస్తుత యుద్ధపరిస్థితులను బట్టిచూస్తే, పాకిస్థాన్ యేర్పడటానికి పూర్వం, తాత్కాలికంగా జాతీయ ప్రభుత్వం ఏర్పడవలసిన అగత్యం కనిపించడంలేదు. కనుక తిరిగి పాకిస్థాన్ విషయమై చర్చ సాగేయెడల కొత్త దృక్పథంతో వ్యవహారాలను పునర్విమర్శ చెయ్యవలసివుంటుంది. ఈ విధంగా తిరిగి చర్చలు ప్రారంభిస్తే గాంధీ-జిన్నాలకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల్లో జిన్నా నూచించిన నిర్మాణ అభ్యంతరాలన్నీ కూడా పరిష్కారం కాగలవు. భారతదేశ స్వాతంత్ర్యప్రాప్తిసమీపించిందనే ధోరణిలోనే జిన్నా పాకిస్థాన్ సమస్యనుఆలోచించవలసివుంటుంది. పాకిస్థాన్ ఏర్పడుటమూ, దేశస్వాతంత్ర్యం లభించటమూ పరస్పరాశ్రితములు గ్రహించాలి. పాకిస్థాన్ రావటకంటె దేశస్వాతంత్ర్యసిద్ధియే ప్రధానంగా ముఖ్యమైందని గుర్తించాలి

ముస్లింల ధర్మం

ఈ విధంగా గ్రహించి జిన్నా వర్గకు దిగివట్లయితే ముస్లిం లోకము తా చాలా సంతోషిస్తుంది జిన్నాగారికి తనకు తోచినపద్ధతి గాని రెండోపద్ధతి లేదు. కనుక ముస్లింల దరు కలసి ఆయన బుద్ధి వక్రమార్గమునుంచి తప్పించాలి. కాని రాజకీయ రంగంలో ఆయనతోపాటు నమాజు చెయ్యని ముస్లింలు కొందరున్నారు అటువంటివారికి స్వస్వపాలన స్వాతంత్ర్యం నిరోధించుటకు వీలులేదు. తన ప్రతిపాదనకు జిన్నాగారు సమాధానం చెప్పకోవలసివుంది పాకిస్థాన్ ప్రాంతాల్లో గ



ఆపరేషన్

అపాయము, ఇతర జబ్బుల, తర్వాత మీ కేశములు తప్పక రాలిపోవును. తటాలున సంభవించిన ఆదురుదియను, నీరసింపజేయు గర్భవ్యాధులు ప్రసవముకూడ తమవంతు కేశ దీప్తమును కలిగించియే తీరును. ఒక్కొక్కప్పుడు కేశముల పొడవు తగ్గిపోవుట పట్టెడ పడటకూడ తటస్థించును.

ఇప్పుడు మీరు కేశవర్ధినితో కేశములు రాలుట అరికట్టగలిగినప్పుడు మీ తల చర్మమును కేశహీనమై విరూపముగా ఎందుకుంచెదరు ? జుట్టు రాలిపోవుట హానికరమైనది. మీ జబ్బుకోజులలో కురులను కాపాడుకొనుటకు కేశవర్ధిని యుండెగా మీరు పోగొట్టుకొన నవసరములేదు. అమితముగా వెంట్రుకలు రాలినచోటగూడ కేశవర్ధిని నష్టమును తగ్గించును. 3

కేశవర్ధిని

కురులనందముగా పెంచి బలపర్చును నేడే మీకురులకు కేశవర్ధిని వాడుడు

కేశవర్ధిని	అణాలు	0-12-0
కేశవర్ధిని షాంపూ	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	రూ.	1-0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.
వర్తకులందరికిద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్స్.

158, తిరువెంకటస్వామి రోడ్డు, ఆర్. యస్. పురము – కోయంబత్తూరు.

☞ గమనిక :— దీనిని పోలిన యితర యిమిటేషన్ నూనెలను కొని మోసపోవద్దు, మీరు కొనుటకుముందు, దానిమీద, "కేశవర్ధిని" మరియు "సౌత్ యిండియా కెమికల్స్" అను పేర్లనుచూచి తీసికొనుడు.

మనవి

కాగితము వరయిరాలకునూ, కొన్ని వస్తువులకునూ ధరలు విపరీతముగా పెరిగిపోవుటచే మాగ్రంథములకునూ, కొన్ని మందులకునూ 1-8-44 తేదీ నుండియు ధరలను అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry)

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును

స్త్రీయనిధూర్ధు

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

సాహిత్యంలో ఔచిత్యం

శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

అలంకారికుల అష్టవిధ సాహితీవాదాలలో ఔచిత్యవాద మొకటి. దీని ప్రతిపాదకుడే క్షేమేంద్రుడని ప్రాయోవాదము. సూక్ష్మపరిశీలనానంతర మాచార్య ఆనంద వర్ధనుల కాలానికి ఇది గలదని తేలగలదు. సుకవి మీ ఔచిత్యమని నిర్బంధముగా, నవలోచనతో ప్రవచించే నేటి సాహితీ చిత్రలు ఔచిత్య స్వరూపమును గమనించాలి.

క్షేమేంద్రవాద సారాంశం

క్షేమేంద్రుని వాదమును మొదట క్లుప్తపరచి, తర్వాత నిజస్వరూప విచారణ చేయుట యుక్తము. ఔచిత్యము చమత్కారకారి. చమత్కార మంటే హాస్యమని కాదు. లోకోత్తరాహ్లాదకహితమైన జగద్విషయమున నైచిత్ర్యమని చెప్పాలి. ఇట్టి ఔచిత్యమే రసజీవితము. బాహ్యశోభాహేతువులైన అలంకారాలు నగలవంటివి. కావ్యగుణాలు సత్యశీలురులవలె సద్గుణాలవంటివి. వీనిలో ఔచిత్యం లేకపోతే ఇవి నిర్జీవాలు. రసనిబద్ధమైన కావ్యాని కిదే జీవితము. ఉచితస్థాన నివాసం చేతనే అలంకృతి నామసార్థ్యము సందుచున్నది. ఈ సందర్భములో,

"ఉచితం ప్రాహు రాచార్యాః
సదృశం కిల యస్యతత్
ఉచితస్యచ యో భావస్త
దౌచిత్యం ప్రచక్షతే"

అనే నిర్వచనం ప్రశ్నకే యోగిస్తుంది. ఈ ఔచిత్యము పదవాక్యాదిభేదాలవలన అనేకరకాల పరిణామ మందుచున్నది. ఇదే క్షేమేంద్రుని వాదసారాంశము.

కవి-విమర్శకుడు

సాహిత్యంలో ఔచిత్య మనేది ఉన్నదా, లేదా అనే ప్రశ్నను గమనించాలి. ఈ ప్రశ్నలో విమర్శ ప్రమాణము అంతర్భిన్నము. కవితో విమర్శకుడు ఏకంకావాలని, కవియొక్క దృక్పథంలోనే కళను గ్రహించాలని ఒక వాదము. రెండవతరగతివారి అభిప్రాయాల నంగీకరించరు. కవితో ఏకీభవించుటకే కళపై భిన్నాభిప్రాయాలు కలగటానికి వీలులేదు. కవిదృష్టి, భావాలు సమన్వయింపబడుతూ ఉంటే కళకు జీవితానికి గల సంబంధం తగ్గిపోవటమో, హెచ్చుటమో కలుగుతుంది. విమర్శకునికి ప్రమాణము కవి కాదు. కవిగాని, విమర్శకుడుగాని లోకంలో విశిష్టవ్యక్తులు కాదు. సర్వజనానుభూతిని సూక్ష్మంగా ప్రదర్శించగల శక్తిగలవాడు కవి; వారియనుభూతిని వ్యక్తీకరించగలవాడు విమర్శకుడు. వీరిద్దరూ సంఘంలో, సామాన్యమైన కట్టుబాట్లకు లోనై ఉండేవారే. తమ తమ దేశవిజ్ఞానమును కాలపరిస్థితులను కవిగాని, విమర్శకుడుగాని ఉల్లంఘించుటానికి వీలులేదు. కళయొక్క పరమావధి స్వప్న జగత్తు లాలించుటం కాదు; వాస్తవికజగత్తును నిగూఢంగా పరికీలించుటం, శాశ్వత విషయాలను స్మరింప జేయుట కాబట్టి విమర్శకుడు తన పదవిలో దేశసంస్కృతిని, కాలపరిస్థితులను విస్మరించరాదు. కవులలో పామరులేవారు, పరుగెత్తేవారు కలరు. వీరిదృష్టి వర్తమానం మీద పడదు. ఇలాంటికవులను విమర్శించటంలో విమర్శకుడు ఏకీభావం చెందితే మనకు విమర్శరాదు. ఆప్రదేశంలో ఒక స్వప్నదర్శనమాత్రమే మిగులుతుంది.

సాహిత్యంలో ప్రధానంగా కనిపించేవి భావము, రూపము. వీటిని వేరుచేసి వ్యవహరించుట సత్యదూరమైనా విమర్శకులు సులువైనదర్శమిదే. ఔచిత్యమునకూడా వీటి క్రింద విభజించవచ్చును. కళలోని భావము ఉచితమా? కాదా? యని విమర్శించవచ్చునా అనేప్రశ్న విమర్శ ప్రమాణముపై ఆధారపడి ఉంటుంది. పిపీలికాదిబ్రహ్మపర్యంతము కవికి యుక్తమైన భావపరంపర నిచ్చేవిషయాలే. కాని మహాకవి పిపీలికను స్వీకరించడు; బ్రహ్మనే తన కథావస్తువుగా గ్రహిస్తాడు. కావున మహాకవుల విషయ విమర్శనలోకలిగే క్లిష్టత వారనుసరించేపద్ధతినిగూర్చే ఉంటుంది. ఉదాహరణకు కుమారసంభవమందలి ఇతివృత్తమును పరికీలిద్దాము. కాళిదాసకృతమే ప్రస్తుత మవసరము. శివపార్వతుల వివాహమే ఇచ్చట కథావస్తువు. వీరికి మన జగత్తుతో సంబంధమున్నప్పటికీ, ఇందలివ్యక్తులు కారు. అపూర్వము, అద్భుతము ఐన లోకంలో వసించే వీరిచర్యలను చిత్రించటంలో మనుష్యార్థులను గ్రహించక కవిచిత్రితే గంధర్వలోకంలోని ప్రణయగాథలాగా పరిణమిస్తుంది. కాని మహాకవి జగద్వ్యాపారానికి బహిర్భూతమైన వృత్తాన్ని స్వీకరించడు. కాళిదాసు మన కర్పించినది సాక్షాత్ మహాదేవుని ప్రణయగాథ. కాని దానికి మానవత్వమధ్యారోపించినాడు. ఈ మానవత్వం పూర్తిగా పరిచ్ఛిన్నం కాదు. ఆదర్శత్వంకూడా కలదు. అలాంటి సందర్భంలోనే దేశకాలాల సంస్కృతి వ్యక్తీకరింపబడుతుంది. కాబట్టి ఇతివృత్తంలో ఔచిత్యం పోషింపబడుతున్నది. కాని కవి అనుసరించినపద్ధతిని గమనించాలి మొదటి రెండు సర్గలలో పూర్వంగతించిన వృత్తమును స్మరిస్తూ ప్రస్తుతకథను, సన్నివేశాలను వ్యక్తీకరించినాడు. తర్వాత మన్మథ వృత్తాంతము, పార్వతీ తపస్సు, శివపార్వతుల వివాహము కలవు. కాని అష్టమసర్గలో సంభోగశృంగారమువిషయము. ఇంద్రియలోలులునుగా ఆదర్శం కాబోయే వ్యక్తులను చిత్రించట మనితం కాదు. భారతీయ జీవితంలో వ్యక్తులకు సంఘంలో విశిష్టస్థానము నిచ్చి విధులను, హక్కులను నియమించేది వివాహం. వీరు దైవపుత్రుడు జన్మించటను తత్ఫలితాలలో నొకటి. శృంగారాదికము సామాన్య మానవ జీవితంలో ప్రధానాంశ మైనప్పటికీ, దానిని వ్యక్తీకరించుకొనటాని కెవ్వరూ అంగీకరించరు. కావునదే రఘువంశమందలి మొదటి యెనిమిదిసర్గలలోను, శాకుంతలములోని ఈ శృంగారము కేవలము ధ్వనిత మనుచున్నది. కాని కుమారసంభవం అష్టమసర్గలో ఇది వాచ్యమనుచున్నది. శృంగారస్వరూపమును, కళాపరమావధిని చక్కగా నిరూపించిన మహాకవి కాళిదాసీరచన చేయగలదా అనే సందేహమిదీ అనౌచిత్యమువలన నేకలుపనున్నది. [8-వ పేజీ చూడుడు]

చిమ్మలు

అసాధారణ అధికారం

1773 సంలో చేయబడిన రెగ్యులేటింగ్ ఆక్టులో గవర్నరు జనరలుకు తన సుప్రీం కౌన్సిల్‌లోని యితర మెంబర్ల కంటె అధిక మన అధికారములు యేమియు యివ్వబడియుండలేదు. తనకు యిట్టి అధికారము లిచ్చినవగాని తాను యిండియాకు పోనని కారన్‌వాలీసు పట్టుబట్టెను. ఆప్రకారమే 1784 సం॥ ఆగస్టు 13 వ తేదీన పిట్టు ప్రధాన మంత్రి కాలములో పార్లమెంటువారు కొన్ని చట్టములను చేసిరి. దీనివల్ల గవర్నరు జనరలును, తక్కిన రాష్ట్రముల లోని గవర్నరులును కూడ తమకు అత్యవసరమనితోచి నప్పుడు తక్కిన కౌన్సిలు మెంబర్ల సమ్మతి లేకుండగానే వారి అభిప్రాయములకు వ్యతిరేకముగాకూడా ప్రవర్తించుటకు అధికార మివ్వబడినది. భిన్నాభిప్రాయములను మెంబర్లు తమ భిన్నాభిప్రాయములను రికార్డు చేసియుంచ వచ్చునని.

—మేజర్ బి. డి. బాసు.

* * *

భూలోక స్వర్గం

మొగలాయి చక్రవర్తులు జారీ చేయుచుండిన అన్ని ఫర్మానాలలోను పర్‌వానాలలోనుకూడ బెంగాలు ప్రేరు వచ్చిన చోట్ల నెల్ల దాని ముందు "భూలోక స్వర్గము" విశేషణమును చేర్చకుండ యెన్నడును వ్రాసెడివారు కారు. ఈబిరుదు దానికి సర్వవిధముల తగియున్నది. దేశము మిక్కిలి ఫలవంతమైనది. ఇచ్చట పండని వస్తువు లేదు. ఈదేశము తనకు కావలసిన నానారకముల వస్తువులను పంపించుకొనుటయే గాక, సామ్రాజ్యములో ఇతరప్రాంతములకు కావలసిన వస్తువులనుగూడ సప్లయి చేయుచుండెను.

—మాన్‌షియర్-జీన్ లా

* * *

ఒంటి స్తంభం మేడ

హరిహరరాయ [విద్యానగర ప్రభువు] లాంటి-స్తంభపు మేడ కట్టింపఁదలఁచి సభలోఁ గూర్చుండి యెవరైన నొంటి స్తంభపు మేడ యిసిమనకుఁ గట్టినారా యని యడుగ [అప్పుడక్కడ ఉన్న] శ్రీనాథుఁడు లేచి కోమటి సింగారెడ్డి కొండ వీటిలోఁ గట్టించుచుండెనని చెప్పెను. వాస్తవమున కపుడు సింగారెడ్డి కట్టించు చుండలేదు. కావున హరిహరరాయలు పోయిమాచి నచోఁ దన మాట యసత్యము కాకుండ శ్రీనాథుఁడు నిజశక్తిచే నవులూరిలో నున్న బ్రహ్మాండమైన దుమ్మ కెట్టును గొండ వీటికి రప్పించి మేడ నిర్మింపబడునట్లు చేసెను. హరిహరరాయలు దూతను బంపి కనుగొనగా శ్రీనాథుఁడు చెప్పినది నిజమాయెను. అతఁడు మెచ్చి అతనికి జాగీరొసఁగెను.

—అక్కిరాజు ఉమాకాన్తమ్

* * *

ఉమర్ ఖయ్యాం.

శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రి. ప్రతులకు, సుంటూరులోని నవ్యసాహిత్యపరిషత్తుకు వ్రాయాలి. ధర 10 అణాలు.

మనలో "ప్రజాకవి" అనిపించుకుంటూన్నవారు లేరేమో. శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారిని ప్రజాకవి అని గౌరవించవచ్చు. ఆయనపద్యాలు ఎవరు చదివినా బాగుంటవి. ఆయనే చదివితే - సభకుసభా 'జిహ్వాతే మధుమత్తమా' అని గౌరవిస్తుంది. బుచ్చయ్యగారు తెలుగులకు తెమ కవిగా ఎంతగానో పరిచితుడు. ఎంత గౌరవాన్నో చూరగొన్నాడు.

ఉమర్ ఖయ్యాం రుబాయత్‌లను తెలుగులో ఎందరెందరో అనువాదంచేశారు. రామిరెడ్డిగారి 'పానశాల' వాఙ్మయంలోకి ఎక్కింది. ఇంచుమించు ప్రమాణప్రాయం అయింది. శ్రీ మాధవపెద్దివారిది - ఫక్తు స్వేచ్ఛానువాదం. మూలకాగుదు ముఖ్యంగా ప్రకాశించడం, మూలకాగుడు, అనువాదకుడూ భావించడం కాదిక్కడ, మూలకాన్నణ్ణి మింగడం, ఓర్చించుకోడం, తానేమిగలడం ఈకావ్యంలో అడుగు అడుగునా గోచరిస్తుంది.

శాస్త్రిగారి పద్యాలు సంస్కారాలుతీరి పటుత్వంగలవి, పాదపెట్టిన రత్నాలు. ఆ పాతమన్నురాలు.

జ. రు.

చెన్నపట్నం గవర్నరు కథ

కథలు - గాథలు శ్రీ దిగవల్లి వేంకటశివరావు

ప్రతాపసింహుడికి కింత అన్యాయం జరిగి ఎప్పటికీ కర్నాటకనవాబు తిగాదాల సందర్భములో ఇంగ్లీషువారికీ, ఫ్రెంచివారికీ జరిగిన యుద్ధాలలో ప్రతాపసింహుడు పాపము ఇంగ్లీషువారిపక్షాన్నే అవలంబించి నమ్మకంగా నున్నాడు. ఆయుద్ధాలలో ఇంగ్లీషువారు జయించినందుగల్ల వారి నాశ్రయించిన మహమ్మదాలీ కర్నాటకనవాబుగా స్థిరపడి వారి చేతులలో కీలుబొమ్మ అయిపోయినాడు. ఒకమూలనుంచి తన రాజ్యాధికారాలూ, రాజ్యమూ కూడా తన చేతులలోనుంచి జారి ఇంగ్లీషువారి చేతులలోనికి పోతూ వుండగా ఈనవాబు తనకు పచ్చపచ్చగా కనబడుతూవున్న తంజావూరురాజ్యంమీద కన్నువేసి, దానిని ఎలాగైనా కబళించాలని విశ్వప్రయత్నాలు చెయ్యడం ప్రారంభించాడు. అతడు ఏదో సాకు కల్పించి తన సైన్యాలను తంజావూరు మీదికి దండు పంపాడు. అంతట తంజావూరు రాజు ఈ యన్యాయాన్ని గుర్తించి తన నేస్తులైన ఇంగ్లీషు వర్తకసంఘపువారిచేత మొరపెట్టుకొన్నాడు. ఇంగ్లీషుసంఘపువారు వీరద్దరిమధ్య రాజీ కుదర్చవలెనని తనకు కొంత లాభం వున్నదని గ్రహించి అంగీకరించిన ఏర్పాటులను చేశారు. తంజావూరు రాజు ఆర్కాటునవాబుకు సామంతుడుగా నుండి ఆయనకు నాలుగులక్షల వరహాలు కప్పం చెల్లించేటట్లున్నూ, నవాబు తంజావూరురాజ్యాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించకుండా వుండేటట్లున్నూ 1762 లో ఒక రాజీ కుదిర్చారు. ఈ ఏర్పాటుప్రకారం కొంతికాలం జరిగింది. ఇంతలో ప్రతాపసింహమహారాజు చనిపోయాడు. అంతట కర్నాటకనవాబు తన బాకీదారులైన ఇంగ్లీషు అధికారులకుట్రతో మళ్లీ ఎప్పటి ఆటనే సాగించాడు. ప్రతాపసింహుడి కొమారుడైన తులజాజీమహారాజుమీదికి నవాబు 1771 లో తన సైన్యాలను పంపించి రాజ్యాన్ని కొల్లగొట్టించాడు. తులజాజీమహారాజు ఏమీ చెయ్యలేక నవాబుకి చాలా సొమ్ము నిచ్చి అతనితో రాజీపడ్డాడు. ఇంగ్లీషువారు చూస్తూ వూరుకున్నారు.

కర్నాటకనవాబు ఆశకి మితిలేదు. తంజావూరురాజ్యాన్నైనాగునైనా కాజెయ్యాలని సంకల్పించాడు. ఇందులో తనకు సహాయం చేస్తే అమితమైన ధన మిస్తానని ఇంగ్లీషుదొర లందఱికీ ఆశపెట్టాడు. చాలామంది అధికారులను లోబర్చుకొన్నాడు. 1773 లో మళ్లీ తంజావూరుమీదికి దండెత్తి దేశాన్ని కొల్లగొట్టి రాజును చెరబట్టి రాజ్యాన్ని తనవశం చేసుకొన్నాడు. అంతట నవాబుచుట్టూ చేరిన ఇంగ్లీషు దళారీలపంట పండింది. బుణాల తీర్మానం పేరున తంజావూరు రాజ్యభాగాలను నవాబువల్ల తాకట్టు పెట్టించుకొని కస్తులు వసూలుచేసుకొనే హక్కును పొంది అక్కడ రైతుల పొలాలలో నున్న పంటనూ వస్తు జప్తుచేసి నానాబీభత్సమూ చెయ్యడం ప్రారంభించారు. ఇలాగ నవాబు తన బాకీదారులను తంజావూరుమీదికి ఉసికొల్పడం చూస్తే నిజంగా వీరందరికీ బాకీలు తీరనివి, తంజావూరును దోచుకొని ప్రజలను పీల్చి పిప్పిచేసి సొమ్ము పిండి ఉభయులూ కలిసి పంచుకోవడానికి నవాబున్నూ, ఈ దొరలున్నూ కలిసికుట్రచేశారనిన్నీ చాలామందికి తోచింది. బుణదాతలలో చాలామంది కంపెనీ అధికారులుగానే ఉన్నందువల్ల తంజావూరురైతుల మొరలను ఆలకించి, అక్కడ జరుగుతూ వున్న అక్రమాలను విచారించి న్యాయం జరిగించేవారే లేకపోయారు.

గవర్నరు పిగట్టుగారు

తంజావూరురాజుకు జరిగిన అన్యాయం సంగతి మెల్లిమెల్లిగా ఇంగ్లాండులో నున్న కూర్పు ఇండియా వర్తక సంఘంవారి అధికారులకు తెలిసింది. అంతట కంపెనీ డైరెక్టర్లు నవాబుచేసిన అక్రమానికి చెన్నపట్నములో కంపెనీ అధికారులు మద్దతుచేయడం బాగా లేదని వారిని కఠినంగా మందలించి అప్పట్లో చెన్నపట్నం గవర్నరుగా నుండిన విన్చ్ (Wynch) దొరను ఆ పదవిలోనుంచి తొలగించి అతని స్థానానే పూర్వము 1755 నుండి కొంచె 1763 వరకూ చెన్నపట్నం గవర్నరుగా నుండి ఫ్రెంచివారితో జరిగిన యుద్ధాలలో ధైర్యంగా పనిచేసిన 'జార్జి పిగట్టు' అనే ఆయనను మళ్లీ చెన్నపట్నానికి గవర్నరుగా నియమించి తంజావూరురాజ్యాన్ని మళ్లీ పూర్వపు రాజుగారవశం చెయ్యవలసిం దని అతనికి చెప్పి 1775 లో పంపించారు.

ఇది కంపెనీవారికి నవాబుగారికి చాలా కష్టముగా తోచింది. తాను ఇంగ్లీషువారికి నమ్మిన నేస్తితుడ ననిన్నీ తంజావూరు రాజు పట్టి పకిరీమాలినవాడనిన్నీ తంజావూరు తనదీనం తెప్పితే తాను దోచి కొన్నవనిన్నీ బుణాలను తీర్చకేననిన్నీ ఎన్నో విధాలుగా మొరపెట్టుకున్నాడు గాని పిగట్టుగారు వినిపించుకోలేదు. చెన్నపట్నములో నున్న గొప్ప గొప్ప ఉద్యోగుల చేత చెప్పించి చూశాడుగాని లాభం లేకపోయింది. ఆఖరికి తాను మళ్లీ ఇంగ్లాండులో కంపెనీడైరెక్టర్ల సభవారికి చెప్పుకుంటా ననిన్నీ అందాకా తంజావూరువిషయములో చర్య తీసుకోవద్దనిన్నీ పిగట్టుగారిని వేడుకున్నాడుగాని అంగుకుకూడా ఆయన అంగీకరించలేదు. తనకి వ్యవహారములో సహాయం చేస్తే అమితమైన ధనం లంచమిస్తానని కూడా నవాబు కబురంపినా పిగట్టుగారు చలించలేదు. నవాబుకి అమితమైన కోపం వచ్చింది. ఈ పిగట్టుగారిని ఎలాగైనా సాధించాలని ఉపాయాలు ఆలోచించడం ప్రారంభించాడు. ఆయనమనస్సు మార్చాలని జపతపాలు, హోమాలు చేయించాడు. అతనిని తుదముట్టించాలని మారణహోమంకూడా చేయించాడు.

పిగట్టుగారు తనకర్తవ్యాన్ని నెరవేర్చడానికి స్వయంగా తంజావూరికి వెళ్లి అక్కడ ఆర్కాటునవాబుగారి పరిపాలన రద్దు చేయబడి మళ్లీ తంజావూరురాజుగారి పరిపాలన స్థాపించబడిం దని ప్రకటన చేయించాడు. [6-వ పేజీ చూడుడు]

25 పశువైద్యౌషధములు

ఇండియా గవర్నమెంటు ఇంపీరియల్ వెటర్నరీ రిసెర్చి లైబ్రరీ (ఢిల్లీ) మెంబరు, అభినవ సహదేవ డాక్టర్ వీరెల్ల శ్రీరాములుగారి అశ్వబలవర్ధని పౌను రు. 3, పశుబలవర్ధని రు. 2-8-0, వాతారి 2-8-0, టీనోఫన్ 2-8-0 మున్నగు 25 పశువైద్య ఔషధములు శాస్త్రప్రమాణముగా తయారు చేయబడినవి. అనేకమంది ఆర్డర్లు యిచ్చుచున్నారు. ఆంధ్రరాష్ట్రములో పశువుల ఫార్మసీ యిది యొక్కటియే.

సహదేవ పశువైద్య ఫార్మసీ,
కట్టుబాడ్డ – తెనాలి.
మేనేజరు : చెరుకూరి సంగమేశ్వరరావు.

ఉబ్బసము, క్షయ

ఒకరోజులో ప్రాణులను కబళించు వ్యాధులే నుండు "అస్తోడైన" (ఔషధము) ఇది పర్షియా నాగమోగ (దని పోయిన భోపాల్ రాజుగారుచే కనిపెట్టబడినది. బుడ్డి రు. 2-8-0.

W. DYE & CO.
P. O. Wari, Dacca A. P. (Bengal)

స్టాకిస్టు:-రాజా మెడికల్ హాల్, 31, భరంరాజా స్ట్రీటు, బెంగుళూరు కంటోన్మెంటు.



మీకు జ్ఞాపకమున్నదా?

ఈ పెట్టె అందరిమధ్య పెట్టినప్పుడు మీటీతో, ఈ మధురమైన గ్లాక్సో బిస్కట్లను యిష్టంగవచ్చినన్ని తినేవారు. యీ యుద్ధంలో పీక్‌ఫ్రీన్ బిస్కట్లు ఇండియాకు రావడంలేదు. కాబట్టి, యిప్పుడా దృశ్యములు జ్ఞాపకమాత్రం వుంచుకోవాలి. కాని మనఓడలు, విజయపతాకములతో తిరిగా, గృహోన్ముఖములై వచ్చింతరువాత ఆ బిస్కట్లు మళ్లీ మీ కంటపడగలవు-

పీక్‌ఫ్రీన్ గ్లాక్సో బిస్కట్లు

PEEK FREAN Glaxo BISCUITS

No 13

నాగరిక నగరములలో ప్రఖ్యాతి పొందినది పారిస్ నగరమే !

నవీన ఉత్పత్తి ! పాటిలేని కాంతి !

అదరసములను అందమునకు వజ్రములో ప్రాధ్యాన్యమైనవి.

పౌనుమార్కు

పారిస్ వజ్రమే

మేము ధరలు తగ్గించినాము. నేడే మా ధరలు స్థిరపరిచినాము. రుచిచూచి తయారుచేయువారు:

T S తంగవేలుపిళ్లై & G K. సుందరరాజన్
బిగ్‌బజారువీధి : : తిరువిన్నవల్లి.

☞ మా మద్రాసు బ్రాంచి అడ్రెసులో మార్పును గమనింపుడు.

లక్ష్మీ యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు : లాహోర్.

విశ్వాసమును పురిగొల్పు అంకెలు
1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.
(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)
అమలులో నున్న వ్యాపారం 10-1/4 కోట్లు పైగా

మొత్తం ఆస్తులు	,,	2-1/2	,,
జీవిత ఫండ్	,,	2-1/3	,,

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.
మా ఎక్స్‌పాన్షన్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.
సి. ఆర్. శేషన్, ఎం. ఏ., బ్రాంచి మేనేజరు :
లక్ష్మీ యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
4/105, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

లక్షలకొలదిజనులకు ఉపయోగపడుతుంది

ప్రశంసాలేఖ

1. డా॥ క్వేవియర్ కురుపాపరి కెంథలంనకు:— "ఈమందు నా రోగులకు బాగాపనిచేసింది. పురోస్థ్వహీనతకు, అకాలవృద్ధాప్యానికి, బలహీనతకు ఎంత వయస్సుగలవారికి కూడ తప్పక గుణమిస్తుంది."
10 8 43.

2. డా॥బి. సాంబమూర్తి ఎల్. ఎం. పి. (రిటైర్డు) బెజవాడ 14–5–43 :— "ఇంద్రియస్థలనం మొదలైన వ్యాధులు గలవారికి యీ మందు వాడాను దివ్యంగా గుణంయిచ్చింది."

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడ్డనడతలచే రోగులయందు యింద్రియస్కలనమై తుదకు పుంస్త్వము కూడ పోగొట్టుకొనస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను ఆతనికి నా దౌర్భాగ్యతి పూర్తిగా, విస్తారముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, నేపింమటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పెను. నేను ఆప్లేచేసి ఈ ఉపయోగించుటకు మొదలుపెట్టితిని

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొన శక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటన చేస్తాను. పుంస్త్వమును గోల్పోయి, వేలకొలది రూపాయలు భగ్గుచేసి, గుణముపొంద వాంఛించిన తప్పక గుణము గలదును. దీనిపర చాల తక్కువ. విదేశీయ అర్థగులకు అవ్యాప్తి సంపత్తులేదు. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు

ప్రశంసాలేఖ

3. డా॥ ఎ. మణ్యుగం పిల్లె నజరెత్ 4-7-43 :— "ఈమందులు అమోఘంగా పనిచేసినవి"

4. హకీం, వైద్, పండిట్ ఏ. డి. శర్మ, బిలాట్ పరీక్ష: "యాతనా క్లేశంవల్ల ఆరోగ్యం చెడగొట్టుకొన్నవారికిది వరప్రసాదం. దీనితో సమానమైనది ప్రపంచంలో లేదు. దాన్ని యేబురువు లోపైనా వాడవచ్చును."

గ్యారంటీ :

ఈ మందు పనిచేయకపోతే, అవిధంగా ప్రమాణం ఓడ తెలిసినవారికి పూర్తిగా డబ్బువాపసు చేస్తాం. అనేకచేలమంచి డాక్టర్లు చ్రయిది సిఫారసు చేయబడినది.

నోటీసు :

సరాల బలహీనత గలవారికి మాత్రమే ఈ మందు పనిచేస్తుంది. గనేరియా మొదలైన సుఖవ్యాధులకు మంచి గుణమిస్తుంది.

యాంత్రి మిశ్రమ మాత్రలు 21 దినములకు రు. 4/- పైపూతకు ఉపయోగించు లేపము రు. 4/8/-
వివరములకు, Manager
DAR - UL - SHAFA - GOLIAN (REGD.) A. P. M. BATALA,
Dist. GURDASPUR, **PUNJAB.**

గ్రంథపరిచయం

బొబ్బిలి యుద్ధం

కీ. శే. బుర్రా శేషగిరిరావుగారు, ప్రకాశకులు, శ్రీ బుర్రా లక్ష్మణరావు, విజయనగరం. ధర రూపాయి.

సిపాయీల తిరుగుబాటుకు ఒకశతాబ్దముందు జరిగిన బొబ్బిలియుద్ధం ఈనాటికరుకు యితివృత్తం. బొబ్బిలిపాట అనేది మన దేశంలో బహుప్రతిష్ఠనందినది. దిట్టకవి నారాయణకవి రంగారాయచరిత్ర అనే ప్రబంధంగూడా ఈపట్టున స్మరించుకోతగింది. కళాప్రపూర్ణులు నాటకాలుగా గూడా వ్రాశారు. ఈనాటకం కావలసినవైన లక్షణాన్ని కలిగి తన ప్రత్యేకతను చాటుకొనేది. బుర్రా శేషగిరిరావుగారు ఓపిగ్గా చరిత్రనే కథనించి నిష్పక్షపాతంగా ఈకృతిని వ్రాశారు అనేది పుస్తకంలో ముందు భాసించేది. ఆనాటి రాజభావను గావించి ఆనాటిభాషతోనే ఈగ్రంథమును వ్రాయడం రెండవసుగుణం. ఆనాటిచాటువుల్ని గూడా యిందులో చొప్పించడం మూడవసుగుణం. శేషగిరిరావుగారి ప్రయత్నాన్ని అందరూ సహజంగా అభిమానించుకోవలసినదిగా చదివేవారికి తోస్తుంది.

* * *

ఉమర్ ఖయ్యాం.

శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రి. ప్రతులకు, సుంటూరులోని నవ్యసాహిత్యపరిషత్తుకు వ్రాయాలి. ధర 10 అణాలు.

మనలో "ప్రజాకవి" అనిపించుకుంటూన్నవారు లేరేమో. శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారిని ప్రజాకవి అని గౌరవించవచ్చు. ఆయనపద్యాలు ఎవరు చదివినా బాగుంటవి. ఆయనే చదివితే - సభకుసభా 'జిహ్వాతే మధుమత్తమా' అని గౌరవిస్తుంది. బుచ్చయ్యగారు తెలుగులకు తెమ కవిగా ఎంతగానో పరిచితుడు. ఎంత గౌరవాన్నో చూరగొన్నాడు.

ఉమర్ ఖయ్యాం రుబాయత్‌లను తెలుగులో ఎందరెందరో అనువాదంచేశారు. రామిరెడ్డిగారి 'పానశాల' వాఙ్మయంలోకి ఎక్కింది. ఇంచుమించు ప్రమాణప్రాయం అయింది. శ్రీ మాధవపెద్దివారిది - ఫక్తు స్వేచ్ఛానువాదం. మూలకాగుదు ముఖ్యంగా ప్రకాశించడం, మూలకాగుడు, అనువాదకుడూ భావించడం కాదిక్కడ, మూలకాన్నణ్ణి మింగడం, ఓర్చించుకోడం, తానేమిగలడం ఈకావ్యంలో అడుగు అడుగునా గోచరిస్తుంది.

శాస్త్రిగారి పద్యాలు సంస్కారాలుతీరి పటుత్వంగలవి, పాదపెట్టిన రత్నాలు. ఆ పాతమన్నురాలు.

జ. రు.

ఎమెరీ గుడ్డ రీము 1-కి రు. 75
ఎమెరీ పేపరు రీము 1-కి రు. 38
మెరుగు కాగితము రీము 1-కి రు. 28

వివరములకు :—
బాక్సు నెం. 4/45
c/o ఆంధ్రపత్రిక.

కవులు భిక్షాటకులేనా?

శ్రీ చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి, శతావధాని

ఆనప్పింటి విస్సన్నగారి ఖరీదు గిరీ రోజులలో భక్తగారు ప్రారంభించిన విక్రయవ్యాపారాన్ని పూర్తి చేశారనీ చెప్పకోవడం.

ఆ నప్పింటివారు ద్రావిడ బ్రాహ్మణులు. కోనసీమ నివాసులు. ఆ యింటి పేరివారు కోనసీమలో అనాతవరంలో కాబోలును యిప్పటికీ వున్నారని వినడం. యెవరో వొక గేస్తురాలు—

"అనప్పింటి విస్సన్నగారినీ బట్టతలే, మావారినీ బట్టతలే"

అందరిన్నీ బోడిగుండ్లలో చెప్పుకుంటారు. అప్పిష్టవంతులలో యీయన్ని పేర్కొనడం ఆ రోజుల్లో విశేషించి వుండే దని పైలోకోక్తిగల్ల అవగతి మవుతుంది.

"అనప్పింటివిస్సా ..... తుస్సా" అంటూ వొక పెద్ద వందకం భద్రాజెవరో చెప్పినట్లు వినికిడి. క్రియలోనూట రామకవిగారివాక్కు రెండో భీమకవిగారి వాక్కు,

"నాసృషిః కురుతే కావ్యం" అనే అభియుక్తోక్తి రామకవిగారిపట్ల సమన్వయించినట్లు యేనన్నయ తిక్కనాదులకు గాని సమన్వయించదు.

"ఉంటూరిళ్ల రాకాసులుండవచ్చు"

అనే పద్యపాదానికి సంబంధించిన యితిహాసం కూడా 'రామకవి మహాస్థలులలో పరిగణింపతగ్గవాడు గాని కవిమాత్రుడు కాండని చెప్పుతుంది. ఆ యీ రాకాసుల పద్యంలోవున్న శాపానికి యేకొంచెమో అపరాధం ఆలివారి (తల్లాప్రగ్గడవారు) వల్ల కనబడుతుంది. పెద్దాపురం వినయంలో అట్టి అపరాధం లేశమూ వున్నట్టు లేదు. రామకవిగారు హార్షికంపుచ్చుకు వెళ్లి మల్లా వెంటనే (నెలలో రెండు నెలలకో అన్న మాట) రావడానికి చెప్పుకొనే మాటలు తిమర్శించడానికి అర్హంగా వుండవు ఉదారహృదయులకు జొత్తిగా రుచించవు కూడాను. అయినా ప్రధానాంశమైన శాపానికి వాట్లకూ లంకెగా వుండడంవల్ల వుదాహరిస్తాను. రామకవిగారికి వేశ్యాసంపర్కం వున్నట్టు,

(1) భూతలమందు ధాతకు పర్యాయతగలేదు.

(2) చూడగ నల్పుగాని పరికోభితదివ్యకురంగనాభి.

(3) పెండెలవాగి చెక్కలను పెద్దికటి స్థలి గంగిసబ్బ చన్గొండల.

అనే పద్యాలు గ్రువపడుస్తాయి. యీ మూడురుసానులలో నొకదానినివాసం తుని ఆపేరేమో బంధువులు "నీ పేరేమో నేనమ్మాను రంగా రామకవిగారిసాని నని విశ్వవీగుతావు! నీకేమీ పాయకరావుపేట నేలువులు కప్పివున్నారా? (పాయకరావుపేట తునికి పైలు లోపు వుంటుంది. ఆ కాలంలో నేలువులకు ప్రసిద్ధి) లేకపోతే పెద్దాపురం మహారాజావారికి జాగుపికిమీద వుడేరత్నాలు రెచ్చి నీ పరపుకొ పెట్టిరాదు రాజు చేయించారా?."

అని యెత్తిపొడిచేటప్పటికి ఆ ఆత్మజ్ఞురాలు ప్రియుణ్ణి, ఆ రత్నాలు తెస్తావా? చస్తావా? అని పట్టుపట్టి కూర్చుండే టప్పటికి రామకవిగారు తప్పని విధిదేత వాక్కిరం తెచ్చుకున్న అచిరకాలంలోనే, పెద్దాపురం వెళ్లకలసివచ్చిం దని చెప్పుకుంటారు. కైజాగులో వుండే మాణిక్యాలు వుండనీయించి కవిగారికి సమర్పించడం చేతనే మనమడి తరందాకా రాజ్యం ఆగినట్టున్నా చెప్పుకుంటారు. ఆ యీ శాప ప్రవాహానికి హేతువు అంతగాని కొంతగాని సరిగా కనపడదు. దీనికే కాదు, పౌరాణికశాపాలలో కూడా నూటికి తొంభై వంతులు యీలాగే వుంటాయి. యీమాదిరియాచకులను మనం,

'భిక్షాటకులు' గావిశ్వసించడం యేలాగ?, యిస్తే పుచ్చుకోవడమూ యివ్వకపోతే చక్కా పోవడమూ 'భిక్షుకుల' లక్షణం. (అవమానం పురస్కృత్యమానం కృత్వాతు పృష్ఠతః. యా) [సశేషం]

పుష్పగిరిక్షేత్రయాత్ర వృత్తాంతము

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

కడనిన నెల 24 వ తేదీ యాదివారపు ఆంధ్రపత్రికలో ప్రకటితమైన 'పుష్పగిరి' వృత్తాంతము విమర్శనాపేక్షము. శ్రీ కృష్ణరాయలవారినాటిదాక, శివాచార్యుల వశమందుండిన పుష్పగిరిదేవాలయము తానులు తర్వాత అద్వైతులుతమవారి వశమయినది. అట్లనుటకు సద్వైతాచార్యుల ప్రాబల్యము, శ్రీకృష్ణరాయలవారి శైవమతవైరుధ్యము కారణములైయుండును. లోకల్ రికార్డులలోని యాకైఫీయతు, ఇప్పటికి నూ పేండ్లనాడు, పుష్పగిరి గ్రామవృద్ధులనడిగి, వారు చెప్పగా మెకంజీదొరగారి సమస్తాలు వ్రాసినది. నూపేండ్లనాడు, పుష్పగిరిమఠాధిపత్యము వహించుచున్న యద్వైతమఠాధిపతుల నాటవెల్లుబడియే యాకైఫీయతు అట్లుండుటకు కారణము కాబోలును. అందు శివాచార్యులను(తంబళ్లు) గూర్చి కొంత తేలికపలుకు లున్నవి. వాని యప్రామాణికతను నిరూపించుటకే యీ వ్యాసము వ్రాయుచున్నాను.

శివాచార్యులు

ఆంధ్రదేశమున, శివాచార్యులనీ, గురుకులవారనీ, గురుక్కళ్ అనీ, శివలవారనీ, శివద్విజులనీ, ఆదిశైవులనీ, తంబళవారనీ, తమ్మళ్లనీ పేర్కొనబడుచున్న శైవసంఘమువారాదికాలమునుండి మిక్కిలి పూజ్యతగడించిన యుత్తమబ్రాహ్మణులు. 'కాటమరాజుకథ' యనుపేర నేను ప్రకటించిన వ్యాసములలో మూడవవ్యాసమున ప్రస్తుతుడయిన వాడు, ఖడ్గతిక్కన నెదిరించి, ఘోర యుద్ధముచేసి, స్వామిభక్తి ప్రకటించి, ఖడ్గతిక్కనతో వీరస్వర్గమున కరిగిన మహనీయుడు, బ్రహ్మరుద్రయ్య పయి శివద్విజ సంఘములోనివాడే. ఆతనిపేర నాతడు మరణించినచోట లింగప్రతిష్ఠ జరిగినట్లు 'కాటమరాజుకథ'లోనున్నది. అట్లుప్రతిష్ఠ జరిగినపట్టు నే డేదియనునో గుర్తింపవలెను' అట్లు గుర్తింపబడుచో నది యంధ్రదేశపు శివాచార్యుల కొక పూజాస్థాన మగును. బసవపురాణపీఠికలో నీశివాచార్యులగూర్చి యిర్వదియేండ్లకు బూర్వ మిట్లువ్రాసితిని:

"దశమశతాబ్ది కింకను బూర్వకాలమున నుండి గౌడదేశమున గోశకీమఠ మనుపేర నొప్ప శైవాచార్యమఠము ప్రఖ్యాతిగాంచెను. భావశంభు, సోమశంభుప్రభృతులు తన్మఠాధిష్ఠితులు. సోమశంభువు తనపేర నొకపద్ధతిని రచియించెను. శివలింగమంచెన పండితు డీసోమశంభువుమనుమడట! ఈ సరంపరవారు 'కలచురిక్ష్మాపాలదీక్షాగురువు' లని పలుచోట్ల ప్రస్తుతింపబడిరి. కలచురిక్ష్మాపాలు వనగ బిజ్జలునకుగూడ వీరు గురువులయియుందురని నేను నలంచుచున్నాడను. బిజ్జలునికాలమున బశ్చిమచాళుక్యరాజ్యమున నీపరంపరవారు పలువురు శివాచార్యులుండిరి. బసవపురాణము ౨౨౦ వ పుటలో వారిపేళ్లు చూడదగును. ఏతన్మఠపరంపరవారు వేలకొలది మహనీయులు దక్షిణాపథమెల్లవ్యాపించిరి. కేరళమునకుఁగూడ నరిగిరి. మఠముల నెలకొల్పిరి. కృష్ణలీలాశుకునిగురువగు నీశానశివాచార్యుడు కేరళమం దుండినవాడు. ఆయన చోళరాజగు రాజరాజచోళునకును గురువైయుండెను. ఈశాన గురుదేవపద్ధతి యని యాతడు గొప్పతంత్రగ్రంథము రచించెను. కేరళ ద్రవిడదేశముల నుండి విమలశివ, ధర్మశివ, విశ్వేశ్వరశివాదులు తెలుగుదేశమునకు జేరిరి. విశ్వేశ్వరశివాచార్యుడు కాకతీయగణపతి చక్రవర్తికి శివదీక్షాగురుడై, తండ్రియై (దీక్షనొసగుట చేతనా?) యాంధ్రదేశమున గృష్ణాతీరమున మందరగ్రామమున గొప్పమఠము నెలకొల్పెను. తా నందు నెలకొనెను.

శ్రీ చోళేశ్వర మూలవమీపితి రాజన్యచూడామణి యచ్ఛిష్యాకిమఠః పరంగణపతిక్షోణీపతిర్యద్గురుస్తత్సన్యాత్క-స్యముదేస దేశికవరస్సైవాగమాంభోనిధి శ్రీవిశ్వేశ్వరదేశికః కలచురిక్ష్మాపాలదీక్షాగురుః త్వంగత్రిపురగజటాకిరీటచుదయస్మేరారవిందాననం ముక్తాహంబరమందిరాంసశిఖరంహారైర్నఖోహారిణం విద్యామంటపవర్తినం గణపతిక్ష్మాపాలదీక్షాగురుం శ్రీవిశ్వేశ్వరశంభుమీక్షితవతాం తే చక్షుషీ చక్షుషీ

(మల్కాపురశాసనము)

కాశేశ్వరము, పొన్నగ్రామము, మంత్రకూటము, మానేపల్లి, ఓటుపల్లి, చంద్రవల్లి, కంభంపల్లి, ఆనందపురము, కొమ్మూరు, శ్రీశైలము, వెల్గాల, ఉత్తరసోమశిల మొదలగు గ్రామములందు శివాలయములను, మఠములను నీతడు నెలకొల్పెను. వీరి సరంపరవారు తెల్గుదేశమున కృష్ణరాయల తర్వాతి కాలముదాకగూడ బలువురు ప్రఖ్యాతులై యుండిరి. శ్రీనాథునిచే నోడింపబడిన డిండిమం డీసరంపరవారికి సంబంధించిన వాడే. నే డద్వైతమతాచార్యపీఠములుగా నున్న విరూపాక్షు, పుష్పగిరిక్షేత్రము లానాడు వీరు నెలకొల్పిన శైవమఠములే. పెద కళ్లేపల్లిలో శివాలయము నీసంప్రదాయమువాడును, బుష్పగిరిమఠాధిపతిసంతతివాడును నగు సోమశివాచార్యుడే కాకతీయప్రతాపరుద్రునిపాలనమున క్రీ. శ. 1282 నాడు కట్టించెను. ఆయన విగ్రహముగూడ నక్కడ గలదు. పెక్కుగ్రామములందు వారి ధర్మప్రతిష్ఠలు గలవు. కృష్ణరాయలకాలమున నున్నవారును, ముక్కుతిమ్మనాదులకు గురువులను నఘోరశివాచార్యదక్షిణామూర్తి శివాచార్యులు వీరి సంప్రదాయమువారే. సూత్రభాష్యకారుడు, శ్రీకంఠశివాచార్యుడుగూడ నీపరంపరలోనివాడే యను ననుకొందును. ఈశానశివాఘోరశివాదులు రచించిన దీక్షాప్రతిష్ఠాది నిబంధనముల ననుసరించియే నే డాంధ్రదేశశివాలయములలో నుత్సవాదులు నడిపింపబడుచున్నవని నే దలచుచున్నాడను. శైవాగమసమ్మతమయిన వైదికప్రక్రియచేతనే యారాధ్యులాయుత్సవాదుల నేడును నడపుచున్నారు."—(బసవపురాణపీఠిక)

ధర్మశివ, విమలశివ, అఘోరశివ, ఉమాపతి శివేత్యాదివిధములతో 'శివ'పదముతో ముగియుపేళ్లు గలవా రగుటచే వీరు 'శివ' ద్విజులనీ, శివలవారనీ పేర్కొనబడిరి. 'గురుక్కళ్' అని ద్రవిడమున పేర్కొనబడుటచే దెలుగువికారముతో 'గురుకుల'వారనబరగిరి. ద్రవిడదేశమునుండి యంధ్రదేశమునకు వచ్చుటచే వారు 'తంబళ్ల'నీ తమ్మళ్లనీ పేర్వడసిరి. దశవిధశైవములలో నొక [6 వ పేజీ చూడుడు]

సంగీతపోటీ పరీక్షలు

వాగ్గేయకారరత్న శ్రీ హరినాగభూషణం

వల్లవి లోపల్ల జ్ఞంటే లయతాళాలలో కూడా చాకచక్యం కలిగి వుండడమని భావం. ఇకరూపకాలప్తిఅంటే కీర్తనతావవర్ణాది ప్రబంధగానమని చెనుక సూచింపబడ్డది. ఇది ప్రతిగ్రహణిక,! ధంజని అనే పేర్లతో జప్పే ప్రక్రియతో భాసించేదిగానుండాలి. ప్రతిగ్రహణిక అంటే స్వాభిమతమగు కీర్తనాదికమునకు ఉచితమైన రాగాలాపనోపక్రమం. అనగా తాను గానంచేయబోయే గేయ మే రాగంలో నున్నదో దాన్ని కొంచెంసేపు ఆలపించి దాని స్వరూపాన్ని శ్రోతల కెఱుకపర్చడం. తర్వాత భంజన్యాలప్తిచేయాలి. కీర్తనాదులలోని పదాలను అర్థానుకూలంగా విరిచి లయతాళప్రమాణాలు చెడకుండా నానా విచిత్రరీతులతో గాత్రవాదక ప్రతిభానురూపంగా విన్యాసంచేసి నవరసస్ఫూర్తిఅగునట్లు పాడడం. ఈలాపాడడం స్థాయిభంజని అనే సంజ్ఞతో నాప్పేదగును. ఈలాపదములు విరిచి రాగభావతాళ యుక్తంగా విన్యసించిన పిమ్మట గేయమంతా గ్రహించి గమకాదులతో చిత్రవిచిత్రగతులతిరిగి ఆలపించడం రూపకభంజని అనే సంజ్ఞనొందుతుంది. త్యాగయ్యగారు సంగతులనే పేరుతో స్థాయిభంజనీ క్రమం స్వయంగానే తమకీర్తనలలో అనుప్రవిష్టం చేశారు. ఆలాటి కీర్తనాదుల భావమెఱిగి స్వతంత్రప్రజ్ఞతో పల్లవి, అనుపల్లవి, చరణాలనే గేయావయవాలు రసపుష్టికలిగించి గానం చేయడమే రూపకభంజని అని భావము. ఇట్టి వివిధాలప్తి క్రమ మెట్టి లక్షణోపేతం గాపలెనో తక్కిన శ్లోకార్థం నివేదిస్తోంది. ఇందులో ముఖ్యమైంది 'సర్వస్థానోచ్చగమకేష్వనా యాసలసద్గతిః' అనే వాక్యంనియూపిస్తోంది. పది అనికొందరూ, పదిహేను అనికొందరూ నిర్వచించే 'స్వరస్యకంపోగమకః' అనే లక్షణ సమగ్రాలయిన స్ఫురితకంపితాదిగమకాలలో ప్రధానతమా లయిన స్ఫురితకంపితలీ నాందోళితతింపములను వాటిని మంద్రమధ్యమతారస్థాయులు మూటియందూ అనాయాసంగా పల్కించాలి. ఇది యేలాదంటే ఫోమేదా వ్రాతకాని పలుసుగొలుసుకట్టు వ్రాతవంటిది. ఆంగ్లంవ్రాసే వాళ్లల్లో శ్రీ భో. పట్టాభిసీతారామయ్యగారి వంటివారున్నూ, తెలుగు వ్రాయసకాండ్రలో మానుగు వర్యులు శతావధానులు శ్రీ చె. వెంకటశాస్త్రిగారివంటి వారున్నూ ఈలాటి గొలుసుకట్టు వ్రాతలో మొనగాళ్లు. ఈప్రధాన లమగమకాలు అనాయాసంగా వదిగించే విద్వాంసునిగానం, ఆలాటి గొలుసుకట్టువ్రాతను అనుకరిస్తూ అది చూచుటకు ముద్దుగొల్పునట్లు ఇది వినుటకు రుచిపుట్టిస్తూ, అది జలుసు గొలుసుకట్టయినప్పటికి అక్షరములబొందికచేత సులభగ్రాహ్యమైన చందాన, ఇదిన్నీ పలుసు పలుసు మలుపులతో నిండిన్ని భావస్ఫోటకమయి హృదయంగమంగా ప్రసరిస్తుంది. ఈలక్షణంతోపాటు పేర్కొతెగిందే 'అపార్థస్థాయి సంచార' అనే పదసమూహలక్షితమైనది మఱొక్కటి. 'రాగస్యావయవస్థాయః' అనే లక్షణంవల్ల రాగాద్యాలాపనమందలి ప్రధానములయిన కంపితాది గమకాలు ఎట్టి స్వరసంచర్యాలనాశ్రయించి వుంటవో అయ్యవిస్థాయములనే సంజ్ఞనందుతున్నవి. ఈస్థాయములు అపారములు అసంఖ్యేయములుగా నున్నాయి. గాత్రవాదకులు తమతమ ప్రతిభకొలదీ వీనిని వదిగించి గానం చేస్తూవుంటారు. అనగా రాగరూపకాలప్తులు వెనుక వివరించినరీతిని చేయడంలో రాగచ్ఛాయ లనుభావానుకూలంగా వివరించే స్వరకూటములు ఎంతవిస్తృతంగా కల్పించి పాడితే అంత గొప్ప గాయకుడూ, వాద్యకుడూ అవుతాడు. ఆలాటి స్థాయములలో నిర్జవనము, రహము, భజనము అనేవి ఉత్తమాలనీ అవి సుఖ్యంగా దొర్లించి గానం చేసేవాడుత్తమోత్తముడనీ 'న్యూర్జ...ర్ధురః' అనే వాక్యం తేటతెల్లం చేస్తోంది. నిర్జవనమనగా అప్రతిహతవేగంతో గమకాలు వొదిగించిపాడడం; రహమనగా శ్రోతృజన మనోహరంగాపాడడం; భజనమనగా రాగభావానాన్ని ప్రత్యేక్షరానా వ్యక్తీకరిస్తూపాడడం, అనగా యీ మూడు లక్షణాలు అభివ్యక్తమయ్యేలాగు పాడవలెనని భావం. గాత్రవాద్యకులు చేసేగానం అత్యంతంగా రాగభావోపేతమై హృదయగమమై వరదవచ్చినప్పుడు నదీ ప్రవాహంలోని నీటివలె ప్రసరించాలని తాత్పర్యం. అంతేకాని జి. ఐ. పి. ఆర్. మైలువలె అతివేగంగాగాని, యస్. యం. ఆర్ గడ్డు మైనువలె అతి మందంగా కాని నడువకూడదని గ్రహించాలి. ఈ రహస్యమెఱుగక యిప్పటికి గాయకులూ వాద్యకులూ కొందరు అత్యంత వేగంగానూ, లేకపోతే, మిక్కిలి పీకుడుగాను సంగతులు వదిగిస్తూ గానం చేస్తారు. ఇదిసరికాదు. శ్లోకంలోని మిగిలిన వాక్యాలన్నీ శ్రుతిపక్వత, లయపక్వత, అనేలక్షణాలను ముఖ్యంగా పేర్కొంటూ, లక్ష్యలక్షణ సమగ్రమైన శాస్త్రజ్ఞానాన్ని, సాధనాపటిమనూ, విధిస్తూ; ఉత్తమగానం సర్వదోష వివర్జితంగా నుండనని నిరూపిస్తున్నది. వాటిలో శ్రుతిపక్వత అంటే యేమిటో తెలుకోవడం చాలా కష్టం. సాధారణంగా 'స్వరజ్ఞానం' స్వరజ్ఞానమంటూ వుంటారు. తాముపాడే దానికీ, ఇతరులు పాడేదానికీ స్వరంచెప్పడం అని దీని అర్థంగా వాడతారు. ఇది శైశవంలోనే కలిగేవాళ్లుంటారు. అట్టివాళ్లే క్రమశిక్షణముండే భవిష్యత్తులో గొప్ప గాయకులవుతారు. గాయకోత్తములని పేర్గాంచిన వారు ప్రాయశః ఆలాటి ఆజన్మసంస్కారం కలవారే అయివుంటారు. ఇది సాధారణ స్వరజ్ఞానం. దీనికంటె విలక్షణమైంది శ్రుతిజ్ఞానం; ఇంతకంటె ఉత్కృష్టమైంది శ్రుతిపక్వజ్ఞానం. దీన్నే అసాధారణ స్వరజ్ఞానం అనవచ్చు. ఇదిన్నీ దీనితోపాటు లయపక్వత అనేలయపక్వజ్ఞానం రెండూ ఏకత్రసిద్ధించడమే గాత్రవాదకుల పరమలక్ష్యమయిన చరమసిద్ధి, లేక పరమకాష్ఠగా గ్రహింపవచ్చును. [సశేషం]

భూమి అమరకం

పూర్వపు నిజాంరాజ్యం పద్ధతి

శ్రీ శ్రీనివాస శిరోమణి

1759 వ సంవత్సరములో తెలంగాణములో ఉత్తరసర్కారులు నాల్గున్నూ ఇంగ్లీషువారికి పోయినప్పుడు భూమిఅమరకము జమీందారీ సూబేలీ సద్గతులవిూద నడుస్తూ ఉండేది.

ఆ నాల్గుసర్కారులకున్నూ ఒకఅమల్దారు అంటే నిజాంప్రభుత్వమువారి ప్రతినిధి మచిలీపట్నములో ఉండేవాడు. ఆ ఉద్యోగము వంశపారంపర్యా ఉండేది కాదు. నిజాంవారు వారి చిత్తముపచ్చిన వారికి ఉద్యోగపుసనద్ ఇచ్చేవారు. ఆ అమల్దారుకు నాయబ్ అనే దివాను ఒకరు ఉండేవారు. ఈదివాన్ ఉద్యోగము వంశపారంపర్యానుగతమయింది. నాయబ్ బ్రాహ్మణుడు, అమల్దార్ ముసల్మాన్. అమల్దారుకు శిలేబ్దారీ, ఫౌజ్దారీ, షేక్దారీ హోదాలు ఉండేవి. నాల్గుసర్కారులలోనూ, శిలేబ్దారి సివిల్వ్యవహారాలు, ఫౌజ్దారీ అనగా మిలటరీవ్యవహారాలు, షేక్దారీ అనగా అర్థికవ్యవహారాలు, రెవెన్యూవ్యవహారాలను చక్కబెట్టేవాడు.

నలభైగ్రామాలకు తక్కువ లేకుండానూ నూరుగ్రామాలకు ఎక్కువ కాకుండానూ ఉండే ప్రదేశాన్ని పరగణా అనే వారు. ఒక్కొక్క పరగణాకు దేశముఖుగానీ జమీందారుగానీ చౌదరి అనే ఆయనగానీ ఉండేవాడు. వీరే ఈనాటి జమీందారులయినారు. వీరున్నూ నిజాంవారి సన్నదు మీదనే అధికారులయినారు. వీరు భూమిమీద సర్కారుకు రావలసిన శిస్తును వసూలు చేసేవారు. వసూలుచేయడమేకాదు, శిస్తుకు వారివారి పరగణాలకు పూచీపడేవారు. వీరికి దేశపాండ్యాలు అనేమంత్రులు ఉండేవారు.

ఇక ప్రతిగ్రామములోనూ ఒక పటేలున్నూ (గ్రామమునసబ్) కులకరణియున్నూ ఉండేవారు. గ్రామముమీద శిస్తువసూలు చేసే అధికారమున్నూ గ్రామము తాలూకు సివిల్ క్రిమినల్ వ్యవహారాలు పరిష్కారము చేయడానికి పంచాయితీని ఏర్పాటు చేయడమున్నూ పటేలు సాగిస్తూ ఉండేవాడు. భూమిశిస్తు విషయములో సర్కారుకు రావలసిన భాగాన్ని గురించి లెక్కలు తేలుకునేటప్పటికి పటేల్కు సాయము చేయడము కులకరణి (కరణము) పని. ఈ ఉద్యోగాలు సన్నదుమీద సంక్రమించినవి. అయినప్పటికిన్నీ వంశక్రమానుగతమయినవి.

ఈ వంశపారంపర్యా ఉద్యోగస్థులు కాకుండా, అమీనాలు, మజుందారులు, తహశీల్దార్లు అనే తాత్కాలికపు ఉద్యోగస్థులున్నూ ఉండేవారు. ఈ ఉద్యోగస్థులను అమల్దార్ ఏర్పాటు చేసేవారు. ఇందుకు మించి ఉద్యోగస్థులు నిజాంవారిపరిపాలనములో లేరనే రూఢిగా చెప్పవచ్చును. దేశముఖులు అనగా జమీందారులు. భూమిశిస్తులు వారి వారి పరగణాలకు వసూలు చేసినందుకుగానూ వారి ఖర్చుల కోసము అయితే నేమి వారి స్వంత అనుభవము కోసము అయితే నేమి నూటికి అయిదుపంతులు వారి పరగణా మీద వచ్చిన మొత్తము ఆదాయము మీద ఇస్తూ ఉండేవారు.

ఈ సందర్భములో అతిముఖ్యముగా గమనించవలసిన విషయము - ఒకటి ఉంది. ఈ ఉద్యోగస్థు లందరున్నూ స్వంతనేద్యము చేసికోరవలెను. స్వంతనేద్యము లేనివారికి ఉద్యోగార్హత లేదన్న మాట. అంతేకాదు, దేశముఖుల స్వంతకమతాలలో స్వలాభముకోసము పంటపండించుకోడమే కాకుండా వారి పరగణాకు అనుగుణము అయిన కొత్తకొత్తరకాల విత్తనాలను, పయిర్లనూ విచిత్రప్రాంతాలనుంచిన్నీ తెప్పించి సాగుచేయించి వారివారి పరగణాలలో రైతులకు చూపించవలసిన బాధ్యతకూడా ఉండేది. ఇందువల్లనే వారి సొంతకమతాల మీద సర్కారుశిస్తులు ఏమిన్నీ ఉండేవి కావు. ఈపద్ధతిని ప్రోత్సాహము చేయడానికోసమే దేశపాండ్యాలకున్నూ కులకరణీలకున్నూ సర్వదుంబాలా ఇనాములు నిజాంప్రభుత్వమువారు ఇచ్చేవారు.

కులకరణి (కరణము) మునసబ్లు గ్రామములో స్థానరమాగా ఉండే ఉద్యోగస్థులు. [6 వ పేజీ చూడుడు]



సౌగసైన కురులకు అరవిందముల వాసనగల

కొబ్బరి నూనె

వాడినపుడు వాటి లావణ్యము తెలియును

ఈ నూనె జాగ్రత్తగా పరిశుద్ధమైన దినుసులతో తయారుచేయబడినది. కురుళ్లకు బలాన్ని కలుగజేసి, కురులను నిగనిగలాడునట్లు జేయును.

BENGAL CHEMICAL, CALCUTTA - BOMBAY.

ఏజెంట్లు: ఎన్. దేశాయిగౌండర్ అండ్ కో, 41, బందరువీధి, మద్రాసు.

మీ టైరుల్లు దీర్ఘకాలం మనేటట్లు చేయుటానికి—



అణిగిన టైర్లతో కారు నడుపవద్దు

స్టీరింగు పట్టు పట్టుతున్నా

కారు ఒక ప్రక్కకు లాగేస్తున్నా

వెంటనే కారు నిలిపివేసి

టైరును మార్చండి

(టైర్లకు గాలి కొట్టేటప్పుడు అదనపుటైరును మరువవద్దు)

No. 3

MICHELIN

దిగుమతి చేయబడిన మేలురకము టైరు

MICHELIN TYRE (INDIA) LTD.

Distributors for South India :—

Messrs : PARRY & Co, Ltd. MADRAS.

గుండె బాధలను పోగొట్టుకొనుడు

నీకు పడేశము సులభముగా పట్టునా? దగ్గు, ఊపిరితిత్తులను క్రీంపజేయు పురాణవ్యాధిచే బాధపడుచుండిరా? అట్లయిన, క్రిమిసంహారిణియగు పెప్సుబిళ్లలను సేవించి అమోఘముగా గుణమును పొందుడు.

పెప్సు మీనోటిలో కరిగి ఔషధసారమును పుట్టించును. అది మీ ఊపిరితో కలసి ఊపిరితిత్తులలోనికి పోవును. ఈవిధముగా పెప్సు అపాయకరమైన క్రిములను చంపి, మంట, రక్తము కూడుకొనుట మొదలగు వాటిని తగ్గించి, దగ్గును, శైత్యములు, గొంతుబాధలను నయము చేయును. రొమ్ము పడేశము, ఉబ్బసము, ఇన్ఫ్లూయంజాను కూడ తగ్గించును.

పెప్సు గాజు సీసాలలో ప్యాకింగు చేయబడి సీలు చేయబడును. కాయ్య సూచ్నా ఉపయోగించు విధానం కూడా పంపబడును.

ఏజెంట్లు: మెసర్సు నాబా & కో., జి. టి. మదరాసు.

పెప్సును సేవింపుడు

PEPS

విషనివారకమగు ఆఘ్రాణగుళికలు

కడుపునొప్పి

నీవటుల చిక్కువడితివా?

కడుపునొప్పి బాధకుండి విముక్తుడవు గమ్ము. ఎడతెగని అజీర్ణమును సహించి కడుపులో పుండు ఏర్పడువరకు ఆలసింపవలదు. ఇందుకై

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్

నీకు ముఖ్యావసరము

ఈ అమోఘమైన ఔషధము కడుపు సంబంధమైన జబ్బులను కుదుర్చుటలో అద్భుతమైనది. అధిక ఆమ్లమును తగ్గించును. లోపలపుండుచే మంటబెట్టెడు ఉపరిభాగములను సంరక్షించుటకై, మీద ఒకపొరను ఏర్పాటు చేయును. బాధ నుపశమింపచేసి, పిత్తమును పారద్రోలి, జబ్బు నివారణచేయును. తదుపరి సుఖానుభవము కెప్పనలవికాదు. నీవు తీసుకొను ప్రతి ఆహారము సంతోషకరముగ నుండుటయే గాక, నీకు మేలొనర్చును తక్షణమే మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ను సంపాదించుము.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్టు మీద నుండు బ్లేడ్ మార్కయున్నూ, అలెక్స్ సి. మెక్లీన్ యొక్క సంతకమును గమనించుడు.

నటీమణులవలె మీశరీరసౌందర్యమును కాపాడుకొనుడు!



అజూరీ

అజూరీ తన చర్మాన్ని సౌందర్యముగా పుంచుకోటానికి నిత్యము ఒక పద్ధతి అవలంబించుచుంది. అది లక్సు టాయిలెట్ సబ్బు నుపయోగించుటమే—యీ సబ్బుయొక్క చుడుగైన నురుగుతో బాగా రుద్దుకుంటుంది. తరువాత నీటిరోజుద్రంగా కడుగుకుంటుంది. "నా చర్మం సౌందర్యంగా పుంటానికి యీ మాత్రం చేస్తే చాలని" అంటుంది. ఎక్కువమందిహీందూ దేశపు నటీమణులు తమ సౌందర్యము కొరకు యీ విధంగానే చేస్తూపుంటారు.

లక్సు టాయిలెట్ సబ్బు

S.T.S. 122-111-40 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

WANTED

APPLICATIONS ARE INVITED from holders of Drug Control License to distribute RAYMANN PRODUCTS throughout Madras. Apply: General Manager, Raymann Laboratories, Post Box 12210, Calcutta.

అస్మదీయము

పూర్తి చిమ్నీ 54 అం॥ ఎత్తు 3 అం॥ ఏయూమీటరు, బాయిలర్-గ్లాస్‌తో చేయబడి, స్టోవ్, బేస్‌ప్లేట్ వగైరాలు సహా అమ్మబడును. వివరములకు: నేషనల్ ప్రామ్యూస్ సప్లయి కంపెనీ లిమిటెడ్., స్టోర్‌హౌస్ పేట, నెల్లూరు.

ప్రకటన

గుంటూరుజిల్లా నర్సారావుపేట తాలూకాలోని పురుషోత్తపట్నం గ్రామములో గల శ్రీ గోపీనాథస్వామివారి ఆలయమునకు, సదరు గ్రామస్థులగు (1) తోట గోపాలక్రిష్ణమ్మ (2) గోవిందదాసయ్య అను యీ యిద్దరిని మాత్రమే, 5 సంవత్సరముల కాలము వరకు ధర్మకర్తలుగా నియమించుచూ, మద్రాసు కలెక్టరు యొండో మెంటుబోర్డువారు నెం. 3799 dt 5-10-44 న ఆర్డరు ప్యాసుచేసి యీ రోజునుండి యీ ఆలయ, ఆస్థులను గురించిన సర్వవిచారణాధికారములు పై యిద్దరె నిర్వహించవలసి యున్నదని ఉత్తరువుచేసియున్నారు.

అస్మదీయము

బెంగుళూరులో మెయిన్ రోడ్ నందు అనుకూలమైన బిల్డింగులో నున్న ఒక పవర్ లూం వీవింగ్ ఫ్యాక్టరీ. బాగా పనిచేయుచు దిగువ తెలిపిన మగ్గములు యితర సామానులు కలిగియున్నది అమ్మబడును.

పవర్ లూమ్సు		
హెన్రీ లివ్‌సిరీ 56" రీడ్‌స్పేస్	....	14
విలియమ్ అండ్ మిల్సు	.. ....	2
	మొత్తం	16
డోబీస్		
16 షాఫ్టు	....	10
20 షాఫ్టు	....	4
24 షాఫ్టు	....	2
	మొత్తం	16
వైండర్సు		
లోకల్ మేడ్ హాంక్ వైండర్సు 24 స్పిండిల్సు		1
లోకల్ మేడ్ హాంక్ వైండర్సు 6 స్పిండిల్సు		2
నెక్షనల్ విరన్ వార్పు 56" రీడ్‌స్పేస్. హాండ్‌డ్రివెన్		2
డబ్లింగ్ మెషిన్ 40 స్పిండిల్సు		1

మోటార్సు బి. టి. హెచ్. 5 హెచ్. పి. ఒకటి & 3 హెచ్. పి. ఒకటి.

వివరములకు:

పో. బా. నెం. 1206, మద్రాసు.

ఓల్డ్‌మాడల్ ఇనపపెట్టె

$2\frac{1}{2}' \times 2\frac{1}{2}' \times 3'$. తూకం 12 బెంగాల్ మణుగులు. ఖరీదు రు. 800/, ఆప్రాంతంలో.

వివరములకు:—

జనాబ్ మహబూబ్ అలీబేగ్,
వకీలు, బెజవాడ.

కుష్ఠు

బొంబాయి.

ఎం. ఏ. యిరాని,
మల్యాన్, సహానురోడ్, బి.బి & సి.ఐ. రైల్వే
మల్యాన్, 4-1-1944.

మీ మందు మొదలుపెట్టిన మొదటి దఫాకే అది బాగా ఫలితమిచ్చిందని తెలుపుటకు సంతోషిస్తున్నాను. ఎరుపు పాచికలు వాటి మామూలు రంగుకు వస్తున్నవి. నరములన్నీ పుటుమాయమైనవి. మీ చికిత్సతో రోగి వ్యాధి నయము కాగలదని నమ్ముచున్నాను.

ఇట్లు,
(సం.) ఎం. ఏ. ఇరాని.

బొల్లి, సెగ, సవాయిలకు కూడాగ్యారంటీ చికిత్స.

క్యాటలాగు ఉచితము.

REDDY & CO., (Regd.)
GOPALAPURAM,
East Godavary, TANUKU,

జ్వరము నకు
కార్నిస్
ఏగు మిక్చర్
ఉపయోగించండి

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి 1944 సం॥ అక్టోబరు 8 ఆదివారం అ॥ స రా 11-15 మ్ర ఉ 6.43 వర్జ్యం ప 3-41 మొ 5-18 శు.

బ॥ అష్టమి అక్టోబరు 9 సోమవారం సో॥ అష్టమి రా 11-39 ఆర్ద్రా ఉ 7 24 వర్జ్యం రా 7.48 మొ 9 27 శు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు, దానొందలకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మ పథముల కెల్లన్:
(మహాభారతము)

1944-వసం॥ అక్టోబరునెల 8-వతేది ఆదివారము

ముందు కార్యక్రమము

"గాంధిజీ ఇకముందు ఏమి చేయదలచినాడు?" అన్న ప్రశ్న నేడు ప్రతిజాతీయవాది అడుగుతున్నాడు. దీనికి సమాధానం గాంధిజీ తప్ప మరొకరు ఇవ్వజాలరు. గాంధిజీ తాను ముందు చేయదలచిన రాజకీయ కార్యక్రమ మిది, అని విడమర్చి చెప్పకపోయినప్పటికీ సూచనగా ఇది వరకే తెలియజెప్పెను. తిరిగి త్వరలో తాను, జిన్నాగారు సమావేశమవునట్లు ప్రజలు, పత్రికలు ప్రయత్నించవలెనని, సంప్రతింపులు సమాప్తిఅయిన పిమ్మట న్యూస్‌క్రానికల్ పత్రికా ప్రతినిధి కిచ్చిన స్టేటుమెంటులో తెలిపియుండెను. అంతేకాక తాను చేసిన సూచనలు ఉపసంహరింపబడలేదని కూడ ప్రకటించియుండెను. మొన్న రాజగోపాలాచారిగారు కూడ, వార్ధాలోని మా ప్రత్యేక విలేఖరితో "హిందూముస్లిము సామరస్య సాధనకు ఇంతటితో మా ప్రయత్నములు ముగిసినవని నేనుగాని, గాంధిజీగాని అనుకొనడములేద"ని చెప్పెను. కాబట్టి ఈ ఇద్దరు నాయకులు తమ సూచనల ప్రచారమునకు పనిచేసెదరనియు, ప్రజలు కూడ దానికి కృషి చేయవలెనని వీరి భావన అనియు వేరేచెప్పనవసరములేదు. ఈ పర్యాయము సంప్రతింపులు జిన్నాగారితో జరుపవలసియున్నదో, మరితర ముస్లిము నాయకులతో జరుపవలసియున్నదో అనునది దేశములో అన్నిసంఘములందు సృష్టించగలిగిన జాతీయ ప్రబోధముమీద ఆధారపడి యుండును.

బొంబాయి సంభాషణలు ఏమి సాధించగలిగినను, సాధించలేకపోయినను, జిన్నాగారి విపరీత వైఖరిని వెల్లడిచేసి, గత మూడు ఏండ్లుగా భిన్నమార్గములనుత్రొక్కుచున్న రాజగోపాలాచారిగారిని, గాంధిజీని, ఏకమార్గీయులుగ జేసినది. సంప్రతింపులు భగ్నమవుట రాజగోపాలాచారిగారికి ఓటమి అయినప్పటికీ కాకపోయినప్పటికీ, అయన తిరిగి కాంగ్రెసుతోను, గాంధిజీతోనూ చేరవలసివచ్చినది. అందువల్ల కాంగ్రెసులో, ముఖ్యముగా, దక్షిణదేశములో కాంగ్రెసు నాయకత్వమునందేర్పడిన చీలికలు సమసిపోయినవి. గాంధి- రాజగోపాలాచారిగారి సూచనల గురించి గాని, మరితర సిద్ధాంతముల ననుసరించి గాని ప్రస్తుతము దేశమునందు, ముఖ్యముగా మహమ్మదీయ ప్రజాసామాన్యమునందు ప్రబోధము చేయవలసి యున్నది. గాంధిజీ చెప్పినట్లు, లీగుకు విశేష మహమ్మదీయ ప్రాతినిధ్యమున్నప్పటికీ కూడ దేశములో ప్రతిష్ఠగల ఇతర మహమ్మదీయ సంస్థలు నాయకులు, ఉన్నారు. వారి సహకారముతో మహమ్మదీయ ప్రజాసామాన్యమును కాంగ్రెసు వైపునకు త్రిప్పుకొనవలెను. జిన్నాగారు, లీగు ప్రముఖులు దీనిని గర్హించి ఎన్ని అడ్డంకులు కలిపించినప్పటికి, వానిని లెక్కచేయక, ప్రారంభములో ఎన్ని ప్రమాదములు వచ్చినను, కార్యక్రమమును సాగింపవలసియున్నది. 1937 సం॥లో ముస్లిము ప్రజాసామాన్యమును ఆకర్షించవలెనని కాంగ్రెసు ప్రయత్నించి అకస్మాత్తుగా విరమించినది. ఆ కార్యక్రమమును విరమించుటవల్ల జిన్నాగారి వైఖరిలో సరసత్వము హెచ్చుటకు బదులు విరసత్వము హెచ్చినది. కాంగ్రెసు తటస్థ వైఖరి అవలంబించుటవల్లనే అదివరకు లేని ప్రత్యేకజాతి సిద్ధాంతమును, లీగు 1940 సం॥లో జిన్నాగారి అధ్వర్యము క్రింద ప్రప్రథమముగా ప్రపంచమునకు వెల్లడిచేసినది. గాంధిజీ చెప్పినట్లు జిన్నాగారికి భారతస్వాతంత్ర్యము కన్నపాకిస్థాను, ప్రియముప్రాధాన్యమైనది. గాంధిజీకి హిందూ, ముస్లిము సమస్యా పరిష్కారము స్వాతంత్ర్య పోరాట మార్గమునకు అడ్డముగా నున్నదానిని తొలగించుట. కాబట్టి ముసిలిమ్‌లీగు అడిగినదానిని అంతయు అంగీకరింపవలెను. లేదా లీగును తప్పించి ఇతర మహమ్మదీయ సంస్థలతో చేతులుకలిపి పనిచేయవలసియున్నది. ఈ రెండవ మార్గమే గత్యంతరము, అనుసరణీయము.

దీనికి తోడుగా ఆర్థిక కార్యక్రమమును కూడ ఒక దానిని ప్రజాదృష్టికి తీసికొని రావలసియున్నది. రాజకీయములు సాధించనిది ఆర్థిక కార్యక్రమము సాధించగలదు. ఇది సాంఘిక సమస్యాపరిష్కారమునేగాక, భారత బ్రిటిషు సమస్యనుకూడ పరిష్కరించగలదు. బ్రిటనుకు భారతదేశముపై నున్న ఆప్యాయత ఆర్థిక ప్రయోజనబద్ధమైనదని జగద్విదితము. గాంధిజీ ఆదినుంచి చెప్పుచున్నట్లు ఆర్థిక లబ్ధి ఏక్షణమైతే బ్రిటనుకు తగ్గునో, ఆక్షణము బ్రిటను తనకు తానై పరిపాలనాధికారము వదలుకొనగలదు. తన పారిశ్రామిక వస్తువిక్రయమునకు బజారుకాని భారతదేశము సామ్రాజ్యములో ఉన్నందువల్ల బ్రిటనుకు ప్రయోజన మేమిటి? యుద్ధకాలములో భారత పారిశ్రామికాభివృద్ధి ఎడలు ప్రభుత్వము చూపిన అశ్రద్ధ, వ్యవసాయము ఎడల చూపిన అభిమానము, ప్రజాసామాన్య దృష్టిని రాజకీయ సమస్యనుండి మరపించి, భారతదేశమును యథారీతిగా, తమ పారిశ్రామిక నరకులను కొను దేశముగా అట్టిపెట్ట బ్రిటిషు ఉద్దేశమైనట్లు ధృవపడగలదు. ముందు ముందు అమెరికను, బ్రిటిషు వ్యాపారములకు, తీవ్రమైన పోటీ రాగల దని అపుడే సూచనలు పొడగట్టుచున్నవి. ఈ రెండు దేశముల ఆర్థిక ప్రాబల్యమునకు దేశమునందు స్థానము లేకుండచేయ ప్రయత్నించిన దాబాపు స్వరాజ్యము సాధించినట్లే. ఇపుడు దేశమునందలి ఆయాపారిశ్రామిక ప్రముఖులుసిద్ధపరచిన ప్రణాళికలలో ఏ ఒక్కటి అమలులోనికి వచ్చినప్పటికీ మన ఆర్థిక సమస్యయే గాక, రాజకీయ సమస్యకూడ శీఘ్రముగా పరిష్కారము కాగలదు. కాబట్టి స్వదేశీవ్రతము తీవ్రమై స్వయం సమృద్ధమై పునరుద్ధరణ కావలసియున్నది.

లెక్‌నదిని బ్రిటిష్‌సేన దాటింది

నిజ్మెగెనుకు వాయవ్యంగా మిత్రసేన తిరోగమనం

లండను, అక్టోబరు 6: రైను నది యొక్క ఉత్తర శాఖయగు లెక్ అనే నదిని బ్రిటిషుసేన ఒకచోట దాటగల్గినదని నేడు జర్మను వార్తాసంఘం ప్రకటించింది. లెక్ నది ఆర్నహిం పట్టణం మీదుగా సముద్రంలోనికి ప్రవహిస్తోంది. ఈ నదిని ఎక్కడ బ్రిటిషుసేన దాటినదో అక్కడకు జర్మను సేన దండెత్తివచ్చి ప్రతిఘటిస్తోంది ఈ జర్మను ప్రతిఘటన గట్టిగంటకూ హెచ్చుతోంది.

కెనడాసేన బ్రెడాకు, టిల్బర్గుకు పోయే రస్తాల మీద కొంతవరకు పోగల్గినది. లియోపాల్డు కాల్వను దాటినది. బ్రూజెస్ కు నూనె యీ క్లూకు నూనె మధ్యగా యిప్పుడు కెనడాసేన ఉన్నది. మెట్టునదీముఖద్వారంవద్ద లియోపాల్డు కాల్వను కెనడాసేన ఎక్కడదాటిందో అక్కడనే జర్మనుల ప్రతిఘటన చాలా తీవ్రంగా ఉంది.

నిజ్మెగెనువద్ద మిత్ర తిరోగమనం

నిజ్మెగెనుకు వాయవ్యంగా 12 మైళ్ల దూరంలో ఉన్న ఓపెనూడెనువద్ద పడమటివైపునుంచి జర్మనులు తీవ్రంగా ఎదురుదాడి సాగించుటవల్ల మిత్రసేనలు కొంచెం దూరం వెనుకకు పోవలసిన వచ్చెను. బ్రిటిష్‌సైన్యం తిరిగి ఎదురుదాడి సాగించి వదలుకొన్న ప్రాంతాన్ని తిరిగి ఆక్రమించుకోగల్గెను.

నిజ్మెగనుకు తూర్పువైపుగా మూకీవద్ద జర్మనులు దండెత్తిరాగా వెనుకకు తరిమివేయబడిరి.

టిల్బర్గుకు 3 మైళ్లలో మిత్రసేన

హాలెండులో టిల్బర్గు నగరం అనేక రహదారులకు కూడలిస్థానంగా వుంది. మిత్రసేనలు టిల్బర్గును ఆక్రమించాలని ముందుకు పోతున్నాయి. టిల్బర్గుకు 3 మైళ్లదూరంలో మిత్రసేన లిప్పుడున్నవని వార్తలు వచ్చాయి.

ఆంటువర్పుకు ఉత్తరంగా, మిత్రసేనలు హాలండు సరిహద్దులను ఒకచోట దాటెను.

షెల్టునదీద్వారంవద్ద జర్మనుసేనల దుస్థితి

షెల్టునదీముఖద్వారంవద్ద షెల్టుకు దక్షిణంగా ఒక లంకలో జర్మనుసేన చిక్కుపడి యున్నది. ఆ జర్మను సైన్యరక్షణ శ్రేణిని నేదుదయం కెనడాసేన భేదించగల్గినది.

కెనడాసేన బార్లీనాసావునుంచి 8 మైళ్లు ముందుకుపోయి ఆల్పెనుకు చేరింది. ఇది టిల్బర్గుకు 5 మైళ్ల దూరంలోఉంది.

జర్మను వార్తాసంఘం యీ క్రింది రీతిగా ప్రకటించింది:—

ఆంటువర్పుకు టర్నుహవుటుకు ఉత్తరంగా జర్మనుసేనలు పెక్కుమైళ్లు వెనుకకు మరలిపోయినవి.

హాలెండు పశ్చిమభాగంలోనుంచి జర్మనులు తమ సేనలను తొలగించుచున్నట్లుగా సూచనలు కన్పిస్తున్నాయని మాకు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

షెల్డునదీ ద్వారంవద్ద కొన్ని వేల జర్మనులు చాలా ఘోరంగలను బారుచేసి శాల్పుచున్నారు. ఆసనీద్వారంవద్ద వాల్చెరెన్ దీవిలోని జర్మను ఘోరంగలు బారుచేయుటకు వీలులేకుండా ధూమావరోధములు కల్పించబడెను. షెల్టువద్దనే చాలా తీవ్రంగా యుద్ధం సాగుతోంది.

ఆంటువర్పువద్ద ఫుట్టీ అనే గ్రామంవద్ద మిత్రసేనలుపోలెండు సరిహద్దులనుదాటెను.

టిల్బర్గువద్ద మిత్రసేనలు కొంచెం వెనుకకు తరిమివేయబడినవని జర్మనుప్రభుత్వం ప్రకటించింది.

బెర్లిను పై దాడి

లండను, అక్టోబర్ 6: 1250గాలిరోట విమానాలు (స్టయింగ్ ఫార్ట్రెసెస్)1000 పోరాట విమానాల రక్షణతో బెర్లినుపై దాడిచేసినట్లు అధికార ప్రకటన గావింపబడెను. ఈ దాడిలో మూడు విమానాలు నష్టమైనవి.

జెన్నార్కు రాకుమారుని మరణము

బెర్లిన్, అక్టోబరు 6: డెన్మార్కు రాకుమారుడు గస్టావ్ గతరాత్రి హృద్రోగముతో అకస్మాత్తుగా మరణించాడని నేడు జర్మను విశేషవార్తాసంఘము ప్రకటించింది.

వీరు క్రిష్టియన్ రాజుగారి కడగొట్టుసహోదరుడని, ఏబది ఏడు సంవత్సరాలయిందువా డని రాయిటరు బిలేఖరు తెల్పుచున్నాడు.

జర్మనీపై కొత్త ముట్టడులు

తూర్పు పడమరదిశలనుండి మిత్రసేనలు జరుపగలవు

మాస్కో, అక్టోబరు 6: పశ్చిమమున మిత్రసేనలును, తూర్పున సోవియటుసేనలును అనతికాలంలో జర్మనీపై భారీప్రమాణంగా కొత్తముట్టడులు జరుపగలవని ప్రఖ్యాత సైనిక విమర్శకుడు కలనల్ టోల్చెనోవుగారు నేడు సూచించిరి. జర్మనీతో ఫలితం తేల్చుకోగల పెద్దవిజృంభణకు పశ్చిమరంగంలో యిపుడు జరుగుచున్న పోరాటం మిత్రబలాలను ఆయత్తపరుచుకొనే నిమిత్తమే ఎంచవచ్చునని టోల్చెనోవుగారు చెప్పిరి.

త్వరలో బెల్జ్రేడు పతనం

మాస్కో, అక్టోబరు 6: బెల్‌గ్రేడుపై తుది ముట్టడికై యుగోస్లావుసేనలు రష్యన్ సేనలు ఆ పట్టణం సమీపాన డాన్యూబు నదీతీరాన ఆయత్త మగుచుండుటవల్ల బెల్‌గ్రేడు పట్టణము శత్రు బారినుండి విముక్తి పొందుటకు ఎక్కువ రోజులు పట్టదు. ఆ పట్టణాన్ని మొదట ప్రవేశించే గౌరవము రష్యనులు యుగోస్లావు సేనలకు వదలెదరని ఎంచబడుచున్నది.

జర్మన్ ప్రకటన

బెల్‌గ్రేడు ఆక్రమణకై పోరాటం అతి ఉగ్రతతో సాగుచున్నది. జర్మన్ రక్షణలను ధ్వంసం చేయుటకు రష్యనులు యావచ్ఛక్తితో విజృంభిస్తున్నారు. బెల్‌గ్రేడ్ చుట్టు వద్దకూడా పోరాటం కడుతీవ్రంగా సాగుచున్నది. బాల్కనులలో బల్గేరియా సేనలు జర్మనులతో పోరుచున్నవని జర్మన్ సైనిక విలేఖరి తెలిపెను.

రుమేనియా హంగరీ సరిహద్దును సోవియట్లు దాటారు

రుమేనియా హంగరీసరిహద్దు దాటబడినట్లు శుక్రవారం రాత్రి వెలువడిన సోవియటుప్రకటన తెలిపెను.

అరాడ్‌కు ఉత్తర వాయవ్యదిశలలో రష్యన్ సేనలు జర్మన్ హంగేరియనుసేనల ప్రతిఘటనను జయించి రుమేనియా హంగరీ సరిహద్దు దాటి పంచట్టణాలను ఆక్రమించుకొనెను.

తూర్పుప్రష్యాపై | అడకత్తెరదాడి

తూర్పుప్రష్యాపై రష్యన్ బలాలు ఉత్తర దక్షిణదిశలనుండి ఒక అడకత్తెర దాడి సాగించుటకు సన్నద్ధమగుచున్నట్లు బర్లిన్ వార్తలు తెలుపుచున్నవి. ఈ అడకత్తెర ఉత్తరహస్తం యిదివరకే గురువారం వేకువజామున లిథువేనియా రైలుపట్టణమగు పిల్లినుండి భారీప్రమాణముగా విజృంభించుటకు ప్రారంభించినది. దక్షిణ హస్తం వార్సా ఉత్తరంగా నారూనదినుండి విస్తరింపనున్నది. (రాయిటరు)

ఆకెనుదాటి 20మైళ్లు మిత్రపురోగమనం

మెట్జువద్ద తిరుగుదాడులు

లండను, అక్టోబరు 6: ఆకెనుకు ఆగ్నేయంగా ఆకెనుదాటి 20 మైళ్లు ముందుకు అమెరికనుసేన పురోగమించినది. డ్యూరెనుకు 6 మైళ్లలో ఉంది. అనగా, కలోను నగరం చేరుటకు సగందూరం ముందుకు పోయినది. ఆకెన ప్రాంతంలో సీజ్‌ఫ్రీడు దుర్గశ్రేణిని భేదించుటకు మిత్రసేనలు గత 5 దినములనుండియు పోరాటం సాగించుచున్నవి. మెట్జువద్దను సార్నీ వద్దకు పోరాటం సాగించుచున్న అమెరికనుసేనకు సహాయభూతంగా గత రాత్రి బ్రిటిషు విమానదళం దెబ్బతీయుచున్నది. ఆ రంగంలోని జర్మనుసేనలకు పప్పులు రాకుండా బాంబులు వేస్తోంది. జర్మనులకిక్కడ తీవ్రపరీక్షా సమయంగా ఉంది. జర్మనులు పీరాపేశంతో మెదురుదాడి సాగిస్తున్నారు.

యూబాక్‌కు ఆగ్నేయంగా జర్మనులు దండెత్తివస్తున్నారు. జర్మనులు అనేక మందుగుసులను త్రోవలో మాటుపెట్టియున్నారు. అనేక ఘోరంగలను చాటుగా ఉంచి కాలుస్తున్నారు. కాని మిత్రవిమానాలు బాంబులవర్షం కురిసించి క్రిందనున్న జర్మనులఘోరంగలను ధ్వంసంచేస్తున్నాయి. యూబాక్‌కు ఉత్తరంగాను రింబెర్గునకు దక్షిణంగాను నేడు అమెరికనుసేన సుమారు 1000 గజాలు ముందుకు పోయి యుండగలదు. యూబాక్‌కు $1\frac{1}{2}$ మైళ్లు ముందుకు మిత్రసేన పురోగమించెను. హర్జెగు అడవిలో (ఆకెనుకు తూర్పుగా) మిత్రసేన ఒక మైలు ముందుకు పోగల్గెను. గతరాత్రి మెట్జువద్ద డ్రియాంటు కోటవద్ద జర్మను తిరుగుదాడి జరిగెను. కాని, జర్మనులు వెనుకకు తరిమివేయబడిరి. డ్రియాంటు కోటలో ఆక్రమించిన భాగములను మిత్రసేనలు విడువకుండా రక్షించుకొనుచున్నవి.

మిత్రసేనలు బెర్గెనుడ్రాఫీకి చేరినవి. బెర్గెనుడ్రాఫీకి తూర్పుగా అరమైలు దూరంలో ఉన్నాయి.

శిక్ష తగ్గింపు

బందరులో ఆంధ్ర పైంటిఫికు కంపెనీ పనివారిని పికెటింగు చేసినందుకు 12 నెలలు శిక్షింపబడిన వి. జి. కృష్ణగారి శిక్ష అపీలులో జిల్లాజడ్జి 9 నెలలకు తగ్గించెను. (యు. ప్రె.)

అఖండ భారతానికి వినాశకరము

గాంధీ-సి. ఆర్. ప్రణాళికపై హిందూమహాసభ ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 6: రాజాజీ-గాంధీ ప్రణాళికలు, భారతాఖండతను అనర్థకారణాలుగాను, యావత్తు దేశానికి ముఖ్యంగా హిందువుల వినాశాన్ని తెచ్చేవిగాను నిరసిస్తు హిందుమహాసభ కార్యనిర్వాహక సంఘంవారు ఇవాళ ఇక్కడ సమావేశమై తీర్మానించారు. హిందూమహాసభను సంప్రదించనిదే చేసుకున్న ఏపరిష్కారానికిగాని హిందువులు బద్ధులుగారనిగూడా హెచ్చరించారు. యుద్ధముగింపు దశలోకి వచ్చింది కాబట్టి రూజ్‌వెల్టు ప్రమాణంచేసిన చతుఃస్వాతంత్ర్యాలూ, అట్లాంటిక్ ప్రణాళిక సూత్రాలూ అమలుజరుపవలసిన సమయం ఆసన్నమౌతున్నందువల్లా దూరప్రాచ్య యుద్ధంలో భారతదేశం ప్రధానపాత్ర వహించవలసి యుంటుంది. వేనకువేలు భారతీయులు వివిధ యుద్ధరంగాల్లో రక్తాన్ని ధారపోయబట్టి, అతురాజ్య ఓటమిపై భారతదేశం యావత్తు సంపదనూ ధారపోయబట్టి భారతదేశం ఏకఖండమని మిత్రరాజ్యాలు గుర్తించి ఆదిధంగా వారు ప్రకటించవలెనని మహాసభవారు అభిప్రాయపడుకున్నారనే తీర్మానం ఆమోదించబడింది.

బ్రిటను మత్కులు, యితర సాకులచెప్పి భారతీయుల న్యాయమైన వాంఛను తిరస్కరించి భారతదాస్యశృంఖలాలను విడగొట్టక పోయినట్లయితే ఇతర మిత్రరాజ్యాలు సక్రమంగా వర్తించేట్లు బ్రిటనుపై వత్తిడి తెవాలి. లేకపోతే మిత్రరాజ్యాల బండారం బట్టబయలై ఇది సామ్రాజ్యం నిల్పుకోవటంకోసం సామ్రాజ్యవాదులు చేసే యుద్ధమనేవాదం అక్షరాలా నిజమైపోగలదు. ప్రజలెంతమాత్రం సంబంధంలేని ప్రస్తుత ప్రజాస్వామ్య విరుద్ధ ప్రభుత్వం ఇంకా ఇల్లా గడ్డ ఇప్పటివలె సాగనిచ్చినట్లయితే ఇండియా బ్రిటనులవైరం ఇంకా పెరగగలదనీ, ప్రపంచశాంతికిది క్షేమప్రదం కాదని హెచ్చరిస్తున్నారు. ఈ తీర్మానాల ప్రతులను రూజ్‌వెల్టు, చర్చిలు, స్టాలిన్, చాంగ్-కై-షేక్‌లకు పంపుటకు నిర్ణయింపబడినది.

బెజవాడరాజకీయ ఖైదీలవిడుదల

బెజవాడ, అక్టోబరు 6: ఈ సంవత్సరం ఏప్రియల్ నెలలో ఆంధ్రరాష్ట్ర పొలిటికల్ కాన్ఫరెన్సు బెజవాడలో జరిపినందులకుగాను శిక్షింపబడినవారు ఆలీపురు జైలునుంచి విడుదల కాబడి గతరాత్రి బెజవాడవచ్చిరి.

మద్దాలి వెంకటగోపాలకృష్ణయ్య, కాలి నాగేశ్వరరావు, కొల్లి పూర్ణచంద్రరావు, తాతినేని వెంకటసుబ్బయ్య, మల్లికార్జున గుప్త, గరిమెళ్ల శ్రీరాములు, నూతక్కి సాంబశివరావు, గోరుగంతల బ్రహ్మానందరావు, గొట్టిముక్కల సూర్యనారాయణరాజు, మంతెన సత్యనారాయణరాజు, కనుమూరి కృష్ణంరాజు, ఈ వెంకటరాజు, ఈ రాజురాజు, ఈ సుబ్బరాజు, నుద్దాలి రాజేశ్వరమ్మ, శీతంరాజు శీతారామమ్మ, గోపరాజు సరస్వతమ్మ, ఈ మనోరమ, రాచర్ల సావిత్రమ్మగార్లు మొత్తం 19 మంది విడుదల అయిరి. (స్వ. వి.)

శ్రీ పరానేని తమ్మేశ్వరరావుగారు శిక్ష తగ్గింపు

రాజమహేంద్రవరము, అక్టోబరు 5: అమలాపురము తాలూకాకాంగ్రెసుప్రచారకులు శ్రీ పరానేని తమ్మేశ్వరరావుగారికి యిదివరకు అమలాపురం సబ్ డివిజనలు మేజస్ట్రేటుగారు, ఇండియారక్షణ రూల్సుక్రింద, ఒకసంవత్సరము కఠిన శిక్షను విధించిరి. సెషన్సు కోర్టులో అప్పీలు చేయగా శిక్షను సంవత్సరమునుండి ఆరు మాసములకు తగ్గించిరి.

శ్రీ తమ్మేశ్వరరావుగారిని నిన్నరాత్రి బళ్ళారి అల్లిపురపు క్యాంపు జయిలుకు తీసికొనివెళ్లిరి.

శ్రీ తమ్మేశ్వరరావుగారు శ్రీ చెలుకువాడ నరసింహంగారి అల్లుడు. (స్వ. వి.)

నర్సారావుపేట. కుమారరాణీ మరణము

నూజివీడు, అక్టోబరు 5: నర్సారావుపేట కుమారరాణీవారమ్మ శ్రీ ఉయ్యూరు రాజావారి క్ష్యేమపుత్రికయున్నూ అగు శ్రీ రమాదేవిబహద్దరువారు నేటి ఉదయము మదనపల్లి ఆరోగ్యపురమున పరమపదించిరని తెలుపుటకు మిక్కిలి విచారించుచున్నాము. స్వ. వి.

నీగ్రోలు రూజువెల్టుకు వోట్లు యివ్వరట

అమెరికా ప్రెసిడెంటు ఎన్నికల ప్రచారం

న్యూయార్కు, అక్టోబరు 6: అమెరికా ప్రెసిడెంటుపదవికి జరుగబోయే ఎన్నికలలో రూజువెల్టుగారు కూడా ఒక అభ్యర్థిగా నున్నాడు. కాని, అమెరికాలోని నీగ్రోలు రూజ్‌వెల్టుకు తమవోట్లను యివ్వదలచుకోలేదని తెలియచున్నది నీగ్రోల వోట్లు రూజ్‌వెల్టుకు లభింపక పోవుటకిదియే మొదటి పర్యాయం. ఇది జరిగితే, 130 లక్షలమంది నీగ్రోల వోట్లు రూజువెల్టుకు లేకుండాపోతాయి. అందువల్ల అమెరికాలోని జాతులరంగుభేదమును గూర్చి డెమోక్రాటిక్కు పార్టీవారు ఎక్కువగా వైమనస్యం పెరుగనివ్వకుండా ఆ విషయంలో కొంచెం మృదువుగా వ్రాస్తున్నారు.

కాని, ఎదిరి పక్షమువారు అనగా రిపబ్లికను పార్టీవారు నీగ్రోలకు కూడా సమాన పౌరస్వాతంత్ర్యం ఉండవలెనని వారి పక్షం వహించి గట్టిగా వాదిస్తున్నారు.

కస్తూరి బాస్మారకనిధి

రూ.115 లక్షలు దాటినది

బొంబాయి, అక్టోబరు 6: కస్తూరి బాజాతీయ స్మారకనిధి కార్యదర్శి శ్రీ ఏ. వి. ఠక్కర్ (బొంబాయి) యిట్లు ప్రకటించారు: యీ నెల ఆరవ తేదీ సాయంత్రం వరకు బొంబాయి ప్రధానకార్యస్థానమునకు చేసిన మొత్తము రూ. 100 లక్షలకు మించినది. యిప్పటికి చందా వేయబడిన మొత్తము రూ 115 లక్షలకు పైబడినది. యీ మొత్తము దినదినము పెరిగిపోవుచున్నది. రాష్ట్రవారీపట్టీ త్వరలో ప్రకటింపబడును.

వసూళ్లు ఆపుటకు నిర్ణయం

ఇంతటితో నేధేవసూళ్లను ఆపవలయుననియు, వాగ్దానము చేయబడి ఇంకను వసూలుకాని మొత్తములను ఆయా ప్రాంతీయ శాఖలు త్వరలో వసూలు చేయవలయుననియు తీర్మానింపబడెను.

ఆ నిధిసహాయంతో ఆయా ప్రాంతాలలో స్థాపింపబడు సంస్థలకు ఇంకను ఎక్కువధనం కావలసియున్న ప్రత్యేకంగ విరాళములను వసూళ్లు చేసికొనవచ్చునని తీర్మానింపబడెను.

కొత్త ట్రస్టీలు

సేవాగ్రాంలో గాంధిమహాత్ముని అధ్యక్షతను జరిగిన కస్తూరిబాయి స్మారకనిధి ధర్మకర్తల సమావేశంలో కొత్త ధర్మకర్తలబోర్డు నియామకం జరిగినది. ఈ కొత్త బోర్డునకు గాంధిమహాత్ముడు అధ్యక్షులగను, సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు ఉపాధ్యక్షులగను, ఎ. వి. ఠక్కరుగారు కార్యదర్శులగను నియమింపబడిరి. మొత్తం బోర్డుసభ్యులు 13 మంది. వీరిలో నిధితాలూకు సెక్యూరిటీలను భద్రపరచుటకు 500 మంది ప్రత్యేకముగ పేర్కొనబడిరి.

క్రీ॥ శే॥ డా॥ వి. వి. కృష్ణరావుగారు

మదరాసు, అక్టోబరు 7: డా॥ పాలకోడేటి వెంకటకృష్ణరావుగారు, దేశీయ వైద్య పాఠశాల ప్రిన్సిపాలు నేదుదయం రాయపురం ఆస్పత్రిలో రక్తపుపోటువలన చనిపోయిరని తెలుపుట కెంతయు విచారమగుచున్నది. వీరు అస్వస్థతగానుండి వారంరోజులనుండి రాయపురం ఆస్పత్రిలో చికిత్సనొందు చుండిరి. సుమారు 56 సం॥ లు ఆర్గురు కుమార్లు నల్గురు కుమార్తెలు ద్వితీయ కళత్రం గలరు. కెప్టను శ్రీనివాసమూర్తిగారు, పాఠశాల ప్రస్తుత విద్యార్థులు పలువురు స్వయంగా నచ్చోటికిబోయి సానుభూతి తెలిపిరి.

అల్లూరు సత్యనారాయణగారి జైలు మార్పు

గూడూరు, అక్టోబరు 5: నిన్నరాత్రి శ్రీ అల్లూరు సత్యనారాయణగారు రాయవెల్లూరు జైలునుండి రాజమండ్రి జైలునకు మార్చబడిరి. వీరు అమరావతి జైలునుండి ఈ నడుమనే రాయవేలూరునకు తీసికొనిరాబడిరి.

ప్రెస్‌కు ధరావత్తుకు నోటీసు

బొంబాయి, అక్టోబరు 7: ఫ్రీప్రెస్ పత్రికా ప్రచురణకర్త అయిన శ్రీ సదానంద్‌కు అక్టోబరు 5 వ తేదీ, బొంబాయి ప్రభుత్వము నోటీసులుసర్వచేసి 1931 ఇండియన్ ప్రెస్ (ఎమర్జన్సీ అధికారాలు) చట్టము ప్రకారము, అక్టోబరు 17 వ తేదీలోపు గా రూ. 5,000 ల ధరావతు చెల్లించవలసినదని ఉత్తర్వుచేసిరి. యీమధ్యను యీ పత్రిక సంపాదకీయాలు కొ

పాలస్తీనా సమస్య

బ్రిటను అమెరికాలకు 'డాన్' హెచ్చరిక

అరబ్ రాజ్యాలు సన్నిహితంగా చేరాలంటూ పాలస్టయిన్ సమస్య విషయమై అరబ్ కాంగ్రెసువారి నిర్ణయాన్ని సరకు పెయ్యకపోతే బ్రిటను అమెరికాల మర్యాద దక్కదని లీగ్‌లోని మస్లిం లీగ్ పత్రిక డాన్ సంపాదకీయం వ్రాస్తోంది.

డాన్ ఈ విధంగా వ్రాసింది.

బ్రిటను మాండేటరీ రాజ్యంగా ఇచ్చిన ప్రమాణం ప్రకారం వచ్చే మార్పితో పాలస్టయిన్‌లోకి యూదుల దిగుమతి ఆపవలసివుండికూడా బ్రిటను ఆమాట ఎత్తకుండా మౌనం వహించింది. ఇక అమెరికా అధ్యక్షుని దగ్గరనుంచీ దేశమంతా గూడా యూదీయమతానికి మద్దతు నివ్వదలచుకుంది. అందువల్ల మధ్యప్రాచ్యంలో తమ హక్కులను గౌరవాన్ని నిలబెట్టుకోవటానికి అరబ్ రాజ్యాలు తమ స్వయం సహాయంపైనే ఆధారపడాలి. ఆర్థిక విషయాల్లో అంతా కలసి నడవాలి. లెబనాన్ ఈజిప్టుకేసి ఆహారానికి చూడటానికి బదులు బ్రెజిల్‌కేసి చూస్తోంది. ఇక నూనెమార్గాల సందర్భంలో బ్రిటిషు కంపెనీలకు, అమెరికను కంపెనీలకు పడింది. ఇది అరబ్ రాజ్యాల కొంతమాత్రం క్షేమప్రదంగాదని యెవుడో తెలుసుకున్నాం. ఈజిప్టు సంపూర్ణ స్వాతంత్ర్యం యిచ్చితీరాలి. పాలస్టయిన్ సమస్యపట్ల అరబ్ రాజ్యాల కిచ్చిన ప్రమాణాన్ని బ్రిటను నెల్లిండితీరాలి. సిరియా, లెబనాన్ విషయం ఫ్రెంచివారి బాధ్యత విషయమై మిత్రమండలి విషయమై జవాబ్దారీ వహించారు. కాని ఈజిప్టు, పాలస్టయిన్ విషయాల్లో బ్రిటిషువారు, తమకు వీలైనంత కాలహరణం ఏ విధంగా చేస్తున్నారో మనం చూస్తూనేవున్నాం.

గాంధీజీని గురించి న్యూనంగా మాట్లాడడం

జిన్నాకు మర్యాద కాదు

అబ్దుల్ మజీద్ ఖాన్ ప్రకటన

లాహోరు, అక్టోబరు 5: మొన్నటి రోజున ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, జిన్నాగారు గాంధిజీని గురించి నిందాగర్భంగా మాట్లాడిన మాటలను నిరసిస్తూ ప్రొఫెసర్ అబ్దుల్ మజీద్ ఖాన్‌గారు ఈ క్రింది ప్రకటన చేశారు:

"ఆహా హా! ఒక అహింసామూర్తి వచ్చి, కత్తులతో కొట్లాటలు జరుగుతాయని మమ్ములను బెదరించడమా' అంటూ జిన్నాగారు గాంధీజీని నిందాగర్భంగా ఎకసక్కెమాడడం జిన్నాగారికి మర్యాద కాదు. దేవతామూర్తి, నిస్సంగుడు, అయిన గాంధీమహాత్ముడు ఇటువంటి దూషణ భూషణలను లెక్కపెట్టేవాడు కాడని నాకు బాగా తెలుసు. కాని ఇది జిన్నాగారికే అప్రతిష్ఠాకరం.

జిన్నాగారు ఇదివరలో ఎన్నిసార్లో ఫాసిస్టు ధోరణిలో హుంకరిస్తూ, భారతదేశం తాలూకు ప్రాంతీయ అఖండత్వాన్ని కాంక్షించే వారిపై దాడామాడా విరుచుకుపడి ఇష్టంవచ్చినట్టుగా బెదరింపులు బెదిరించిన సంగతి అప్పుడే మరచిపోయారు కాబోలు. తన నలుపు తాను గమనించకుండా, పోయి పోయి గాంధీజీమీద అనవసరంగా విరుచుకపడుతున్నాడు."

ముస్లిములు ప్రత్యేకజాతి రానేరారు

'మెజారిటీ' శబ్దవిషయంలో నిఘంటువులను ప్రమాణంగా తీసుకొన్న జిన్నాగారు 'జాతి' శబ్ద విషయంలో వాటినే ఎందుకు ప్రమాణంగా తీసుకోరో అర్థం కావడం లేదు. 'జాతి' శబ్దానికి నిఘంటువులిచ్చిన నిర్వచనాన్ని బట్టి ఒకేభాష, ఒకే చరిత్ర, ఒకే రాజకీయసంస్థలూ కల ఒక ప్రజాకర్దమే జాతి నాబడును. ఆ ప్రకారం చూస్తే భారతదేశంలోని ముసల్మానులు భారతీయ జాతిలోని అంశానికి చెందినవారేకాని ప్రత్యేకజాతికి చేరరు. పుట్టు పూర్వోత్తరాలను బట్టి చూస్తే భారతీయ ముస్లిములలో నూటికి 95 వంతుల మంది హిందువులతెగకే చెందుతారు. హిందూస్తానీ (అంటే సులభమైన ఉర్దూ, సులభమైన హిందీకలిసింది) దేశంలో యావన్మందికీ హిందువులకూ ముస్లిములకూడా సులభంగా అర్థమవుతున్నది. క్రీ. శ. 1000 మొదలుకొని హిందువులూ, ముస్లిములకూడా సరిసమానంగానే చరిత్రకూ, సంస్కృతికీ తోడ్పడ్డారు. వారి రాజకీయ సంస్థలుకూడా ఈమధ్య సుమారు నూరేండ్ల కిటీవల కావలిసినే యూరపియన్ ఖర్చులో భిన్న విభిన్నంగా వుటూ వస్తున్నాయి కాని, అంతకు ముందు శతాబ్దాలతరబడిగా ఒకే కేంద్ర ప్రభుత్వాక్రిందవుటూ వచ్చినవి.

కాంగ్రెస్ ఎంత కల్పనాబుద్ధి ఉపయోగించినా, ఎంత వాదకౌశలం చూపినా భారతదేశంలోని ముస్లిములను ప్రత్యేక జాతిగా పరిగణించడానికి లేనే లేదు."

బలుసాకు ఆహారం

విశాఖజిల్లా ప్రజల దుర్భరస్థితి

పంటలో పటుత్వంలేనందున జాడ్యాలు వ్యాపిస్తున్నవి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిట్లు వ్రాయుచున్నారు:—

బెజవాడ, సెప్టెంబరు 29: ఉత్తర విశాఖ జిల్లా కరువును గురించి పత్రికలలో వింటూనే ఉన్నారు. ప్రజల కడగండ్లు రోజుకు రోజుకు ముదురుచున్నవి. నరసన్నపేట నుండి తెలుస్తున్న వార్తలు గమనించండి. గారెలవలస, జీడివలసలలో హూలీ లభించడంలేదు. ధాన్యం కొనుక్కునే శక్తి లేదు. ధాన్యం లభించడం కష్టంగానే ఉన్నది. చెరుకుల్లవలసలో 30 మంది, పోలాకిలో 50 మంది, పల్లెపేటలో 70 మంది, దండు లక్ష్మీపురం ఏరియాలో 400 మంది పైగా బర్మా కొండిశీకు లున్నారు. వీరికి 2 సం॥లలోను 2, 3 నెలలకన్నా అలవెన్సులు ముట్టలేదు. చెరుకుల్లవలస, పోలాకిలో మాగాణి అయినందున కాస్తపని లభిస్తున్నది. కొండిశీకులు అక్కడికి వెళ్లుతున్నారు. మిగతవారికి పనికూడా లభించడంలేదు. జూన్ నెలలో దరఖాస్తుచేస్తే సెప్టెంబరులో 170 మందికి అలవెన్సు వచ్చింది. మిగతవారు లేబరు ఆఫీసరు నడిగితే మీ దరఖాస్తులు సంగతి నాకు తెలియదన్నారు. యీ ఏరియాలో జబ్బువల్ల 436 మందిన్నీ, పల్లిపేటలో 40 మందిన్నీ చనిపోయినారు. డాక్టరు యెవుడున్నూ వచ్చి మలేరియా మాత్రలు మాత్రం యిచ్చిపోతున్నారు. మరే మందులు లేవు. ప్రస్తుతం మలేరియా, కలరా నిలిచి ఉన్నాయి. పూలీలకు తిండి గడవడంలేదు. ధాన్యం కొనుక్కునే శక్తిలేదు. అందులో వంటిలో సత్తాలేదు.

పంటలో పటుత్వం లేనందున రోగాలు

అంటువ్యాధులు మరొకరూపం దాల్చినవి. వంటిలో పటుత్వం లేనందున చీడలుగా బయలుదేరినవి. రక్తం కెడిపోవుతున్నది. పుండ్లు పెచ్చరిల్లినవి. పుండు రెండు అంగుళముంటుంది. మోకాలు దిగువ భాగంలో ప్రబలుతున్నది. పుండు చాలా బాధ కలిగిస్తున్నది. నీరు కారుతుంది. యర్రగా జీరుగానుండి చూచుటకు భయంగా ఉంటుంది. అతిదురద. రసికారుతుంది. మాగాణిలో పనిచేసేవారికి నంజువ్యాధి వచ్చినమాదిరి కాళ్లు వుబ్బుతున్నవి. మలేరియా పడినవారు చలివస్తే మందుపెండలో యిసుకలో దొర్లాడుతున్నారు. బర్మా కొండిశీకులకు అలవెన్సులు లభించడం లేదు. ఆలికి ఆగలేక ప్రొత్తరేవులో ప్రజలు బతుకు ఆశున్నూ, చేదరాశి (యిసుక దిబ్బలపై పెరుగుతుంది- అతిచేదు) ఆశున్నూ తింటున్నారు. చేదు ఆశు ఎందుకు తింటున్నారంటే గతిలేక- పైగా జబ్బు నయం అవుతుంది అని అంటున్నారు. వైద్యసౌకర్యాలేక మందులు లేక ఎంత బాధపడుతున్నారో చూడండి! ఈ బాధలు పడలేక దండు లక్ష్మీపురం ఏరియాలో 926 మంది వలసపోయినారు. 1937 మంది నిలవ ఉన్నారు.

ప్రభుత్వం అక్కడక్కడ కరువుక్యాంపులు, ఉచిత భోజనశాలలు యేర్పాటు చేసింది. వైద్యశాలలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. అని ప్రజలకు ప్రయోజనపడడంలేదు. వాటికి జనంరావడం అచ్చంగా బర్మా కొండిశీకులకే నంటున్నారు. ఈ ప్రయోజనాలన్నీ ప్రజలు పొందవలెనంటే వారికి సౌకర్యాలు చేకూర్చడానికి- ఉన్నవి పొందడానికి వాలంటీరులుండి పని చేయాలె. ఇటూగే వేలకొలదిజనం తిండిలేక, వ్యాధులకు మందులేక కడగండ్లు గుడుస్తున్నారు. ఈస్థితిగనే ఇచ్ఛాపురం, టెక్కలి, సోంపేట, టీపురువల్లి, శ్రీకాకుళం (శాంతిభాగం) తాలూకాలలో పరిస్థితు లున్నవి. వీటి విషయం ఆంధ్రులు పట్టించుకోవాలె.

ఈ విషయమై ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం కొందరు వాలంటీరులను పంపి సేవ చేస్తున్నది. విశాఖజిల్లాలలో వెంటనే అందరు ఉదారులు, సంస్థలు, రాజకీయ కక్షలు కలిసి ఐక్యనివారణ కమిటీని యేర్పరచి పనిచేయవలసిఉన్నది. ఆంధ్రమహాసభ, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాలు ఇంకా ఇతరసంస్థలు నిరంతరం కృషిచేసి సహాయసంఘాన్ని లివ్వాలె. వెంటనే విశాఖజిల్లాలో ఐక్యక్షేమసంఘాన్ని స్థాపించుతారని అందుకై అందరు ముందుకువస్తారని తోడి ప్రజలు ఆన్నాతురులై అంటువ్యాధులకు లోనై రాలిపోకుండా చేస్తారని ఆశిస్తాము. తోడిప్రజలను రక్షించుకొనుట మన కర్తవ్యం.

అక్రమలాభం కేసులో శిక్ష

కాకినాడ, అక్టోబరు 3: దీక్షిత్ అండ్ కో (సైకిల్ స్టోర్సు) యజమాని శ్రీ ఎస్. విశ్వనాథం గారికి అక్రమలాభాల, అక్రమ నిల్వల నిషేధ ఆర్డినెన్సు క్రింద ఒక సైకిలు నేపిల్ ఎక్కువ ఖరీదుకు అమ్మినందుకు గాను రు 500/-ల జరిమానా విధించుచు నిన్నటిరోజున ఆడిమనులు జిల్లామేజస్ట్రేటు ఖాన్‌సాహెబు అబ్దుల్ సత్తార్‌గారు తీర్పు చెప్పిరి.

నాగార్జునకొండ స్తూపాలు

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ తీర్మానం

గుంటూరు, అక్టోబరు 2: గుంటూరు మండల ఆంధ్రమహాసభ కార్యనిర్వాహక వర్గ సమావేశం నిన్నటిరోజు మధ్యాహ్నము శ్రీ పిన్నమనేని సూరయ్యగారి యధ్యక్షతన సత్తెనపల్లెలో జరిగింది.

5 వ గుంటూరుమండల ఆంధ్రమహాసభ సత్తెనపల్లెలో నవంబరు నెలలో జరుపుటకున్నూ, తాలూకా ఆంధ్రమహాసభ కార్యవర్గమే తాత్కాలిక ఆహ్వాన సంఘముగ సంఘ సభపనిచేయుటకు తీర్మానించబడెను.

నాగార్జునకొండ స్తూపాలు

గుంటూరుమండలములోని నాగార్జునకొండయందలి ప్రాచీన వస్తు సంచయమును, అక్కడనుంచి తొలగించుటకు పూనుకొనిన ఆర్కియాలాజికల్ శాఖవారి చర్యయెడ పూర్తి ఆసమ్మతి తెలుపుచూ యిదివరలోనే అమరావతి, ధరణికోట మొదలగు ప్రదేశములలోని ప్రాచీన స్తూపములను లండన్ మ్యూజియమునకు తీసుకవెళ్లి, ఆంధ్రుల ప్రాచీనకళకు, వైజ్ఞానికసంపత్తికి అపకారమొనర్చిరనియు, ప్రకృతము నాగార్జునకొండ విషయములో అమలుజరుప నుద్దేశించిన కార్యక్రమములో మరింత అన్యాయము జరుగుననియు, ఆర్కియాలాజికల్ శాఖవారు పూనుకొనిన యీ కార్యక్రమమును వెంటనే నిలుపుదల చేయవలెననియు, కారణాంతరములవలన ఆర్కియాలాజికల్ శాఖవారు నాగార్జునకొండయందలి మ్యూజియమును తామే స్వయముగ నడిపించుటకు వీలులేనియెడల, పై మ్యూజియమునుపరిపాలన, మండలములోని యే ప్రజాసంస్థకునైనను వప్పజేయుట యుచితమని యీసభవారు తీర్మానించుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర దీక్షాదినము

ఆంధ్రమహాసభవారు, ప్రభుత్వమునకు పంపిన మెమోరాండమున్ను, అందుకు మద్రాసు ప్రభుత్వమువారొసంగిన సమాధానమున్ను, తిరుపతి తీర్మానమున్ను తెలుగులో తర్జుమాచేసి పత్రికలలోను, కరపత్రముల ద్వారాయన్ను ప్రచురించినగాని 23 వ తేదీనాడు జరుపవలసిన సభలలో నివేదించుటకు తగిన ఆధారముండదని అభిప్రాయపడుచు, సదరు కార్యక్రమమునకు వెంటనే పూనుకోవలెనని ఆంధ్రమహాసభవారిని కోరుచు ఒక తీర్మానం గావింపబడెను.

సెకండరీ స్కూళ్లలో హిందీబోధన

కాకినాడ, అక్టోబరు 8: 28-9-44 తేదీన కాకినాడలో జరిగిన బహిరంగసభలో కాకినాడలో సెకండరీ స్కూళ్లలో 1, 2, 3 ఫారములలో హిందీ, హిందూస్తానీ భాషను తప్పక బోధచేయవలెనని అధికారులను కోరుచూ, ఆంధ్రరాష్ట్రములోని కొన్ని జిల్లాబోర్డులవారు హిందీ బోధనను తమ హైస్కూళ్లలోనుండి తొలగించినందుకు నిరసించుచూ, మరల సదరు స్కూళ్లలో హిందీ నేర్పించవలెనని కోరుచూ తీర్మానములు గావించిరి.

నెల్లూరుజిల్లా ఈనాంరైతులసభ

పైసభ ఈనెల 21 వ తేదిని నెల్లూరు టవునుహాలులో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతను జరుగును.

కైకలూరుతాలూకా ఒలింపిక్కు పందెములు

కైకలూరుతాలూకా మూడవ యూత్ ఒలింపిక్కు పందెములు, వైజ్ఞానిక మహాసభ ఈనెలాఖరులో జరుగుననియు, స్థలము సరియగు తేదీ త్వరలో ప్రకటింపబడుననియు తాలూకా యువజనసంఘ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

ఒంగోలులో కట్టెలకు కరవు

ఒంగోలు, అక్టోబరు 5: ఒంగోలు టవునులో కట్టెలకు చాలాకరువుగానున్నది. అప్పుడప్పుడు వచ్చినా జనసామాన్యానికి అందుటలేదు చాలా యిబ్బందిపడుచున్నాము. కో ఆపరేటివు స్టోర్సు యితర అడ్డీలలో కట్టెలు లేవు ఖాళీగా యున్నవి.

శ్రీ కస్తూరి వెంకటేశ్వర్లుగారికి శిక్ష తగ్గింపు

రాజమహేంద్రవరము, అక్టోబరు 5: రాజోలు తాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శియగు శ్రీ కస్తూరి వెంకటేశ్వర్లుగారికి యిదివరలో అమలాపురము సబ్ డివిజనలు మేజస్ట్రేటుగారు 18 మాసముల కఠినశిక్షను ఇండియా రక్షణ రూల్సుక్రింద విధించిరి. సెషన్సు కోర్టులో అప్పీలు చేయగా తూర్పు గోదావరి జిల్లా సెషన్సు జడ్జీగారు శిక్షను 18 మాసములనుండి 9 మాసములకు అక్టోబరు 3 వ తేదీ, తగ్గించిరి.

శ్రీ వెంకటేశ్వర్లుగారు ప్రస్తుతము బళ్లారి ఆల్లిపురం క్యాంపు జయిలులో శిక్షను అనుభవించుచున్నారు. (స్వ. వి)

రాష్ట్రవార్తలు

(మావిలేఖరుల వద్దనుండి)

అనకాపల్లి, అక్టోబరు 2: శ్రీ ఉయ్యూరు కుమారరావుగారి అధ్యక్షతను నిన్నటి దినం శ్రీ శారదా గ్రంథాలయ సప్తమవార్షికోత్సవము జయప్రదముగా జరిగెను. కార్యదర్శి శ్రీ గ్రంథి కన్నయ్యపంతులు నివేదికను చదివిరి.

నిడదవోలు, అక్టోబరు 1: నిడదవోలు పట్టణ యువజనసంఘ ఆధ్వర్యమున విజయదశమికి ఆటల పోటీలు 24 వ తేదీ మొదలు 27 వ తేదీవరకు జరిగెను. నిన్నరాత్రి శ్రీ కొంపెల్ల కామేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఆటలలో గెలుపొందిన వారికి బహుమతు లివ్వబడెను.

హోసపేట, అక్టోబరు 2: ఇచ్చటి విద్యుచ్ఛక్తియంత్రము ద్రద్దలైపోయియుండుటచే, గత రెండుమాసములుగా పట్టణమున దీపములు లేవు. ఇకమీదట అచ్చటచ్చట పెట్రోమాక్సు దీపములు వెలిగించుటకును, రేడియోను బ్యాటరీద్వారా నడుపుటకును, మునిసిపాలిటీవారు తీర్మానించియున్నారు.

ఐలవరం, సెప్టెంబరు 30: ఐలవరం గ్రామ యువజనసంఘ సమావేశము శ్రీ ఆకురాతి సుబ్బారావుగారి అధ్యక్షతక్రింద జరిగింది. శ్రీ కొండా వెంకటరెడ్డియ్యగారు ప్రసిడెంటుగాను, శ్రీ కవుతరపు చంద్రయ్యగారు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ మాచర్ల కోటీశ్వరరావుగారు కార్యదర్శిగాను, శ్రీ ఆకురాతి కోటిస్వామిగారు సహాయ సెక్రటరీగాను, యెన్నుకోబడిరి.

నెల్లూరు, అక్టోబరు 1: శ్రీబిచ్చు కోటి లింగంశెట్టిగారు, (చంద్రా అండ్ కో కొమందు) ఒక గొడుగును అధిక లాభం సంపాదించుటకై యెక్కువ ధరకు అమ్మినందున స్పెషల్ సబ్ డివిజనల్ మేజిస్ట్రీటు నిన్నవారికి 4 నెలలు శిక్షయు, 200 రూ॥ జుల్మానా కట్టనిచో 1 నెల శిక్ష విధించిరి. తక్షణమే వీరు నెల్లూరు సబ్ జెయిలుకు తీసుకొనిపోబడిరి.

బందరు, అక్టోబరు 2: బందరు సబ్ డివిజనల్ మేజిస్ట్రీటు శ్రీ కె. వి. నరసింహారావుగారు స్థానిక పోస్టులవర్తకుడు శ్రీ పల్లపోతు సత్యనారాయణమూర్తి జిల్లా కలెక్టరుగారు విధించినరేట్లకన్న హెచ్చు రేట్లకు పోస్టులబస్తాలు అమ్మి డేఫన్సుచట్టముక్రింద నేరము చేసెనని రెండు నెలలు విడిఖైదు రూ 200/- జుల్మానా విధించిరి. జుల్మానా కట్టనిచోట ఒక నెల అదనపు ఖైదు అనుభవించవలెను.

ప్యాపలి, అక్టోబరు 2: ఈనెల 1 వ తేదీన ప్యాపలిగ్రామములో గ్రామాభివృద్ధి ఉత్సవ సందర్భమున పాతేగార్ బి తిరుమల నాయుడుగారిచే పశువులయము తెరువబడినది. యీ పశువులయమునకు మా॥ శ్రీ ప్యాపలి డిప్యూటి తహశీల్దారుగారు అను ప్రకాశరావుగారు ప్రసిడెంటుగాను, ప్యాపలి సబ్‌రిజిస్ట్రారుగారు అను అబ్దుల్ రహీమ్ సాయబ్‌గారు సెక్రటరీగాను ఎన్నుకొనబడిరి. అల్పాహారవిందుతో సభ ముగియబడినది.

నర్సాపురం, అక్టోబర్ 2: నిన్నమధ్యాహ్నం నర్సాపురం-డివిజనల్ ప్రింటర్సు అసోసియేషను ప్రథమసమావేశము మాట్టేలో శ్రీ పోతరాజు వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను జరిగెను. కార్యవర్గానికి శ్రీ పాలా వెంకన్నగారు (అధ్యక్షులు) శ్రీ పైడిమర్రి సూర్యప్రకాశరావు, బాలకృష్ణమూర్తిగారు (కార్యదర్శులు) పోతరాజు వెంకటసుబ్బారావు, వెంగల పీర్రెడ్డి, కోనా వనమరాజుగార్లు (కార్యనిర్వాహకవర్గ సభ్యులు) గాను ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

నరసాపాపేట, అక్టోబరు 1: ఈపట్టణ మునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టరైన శ్రీ తురిమెళ్ల నరసింహారావుగారిని చికాకోలుకును, అచ్చట హెడ్‌మాస్టరుగారను శ్రీ నాయని సుబ్బారావుగారని యిచ్చటకు హెడ్‌మాస్టరుగాను బదిలీ జేయదలచితిమిగాన మీ అభిప్రాయమును తెలుపవలసినదని స్థానిక మునిసిపల్ కౌన్సిలువారినిగవర్నమెంటువారుఅడుగగా సదరు కౌన్సిలువారు యిటీవల సమావేశమై గవర్నమెంటువారి ప్రతిపాదనను అంగీకరించుచూ తీర్మానించి.

మదనపల్లి, అక్టోబరు 3: థియసాఫికల్ హైస్కూలునందు అసిస్టెంటు తెలుగు పండితుడగు శ్రీ విద్వాన్ జి. నరసింహశర్మగారిని సేలం జిల్లా హొసూరు బోర్డు హైస్కూలు సీనియర్ తెలుగు పండితులుగ నియమింపబడిన సందర్భములో నేడు ప్రార్థనసమయమున పాఠశాలలో సమావేశమైన విద్యార్థినీ విద్యార్థులయు ఉపాధ్యాయులయు సభయందు వీడ్కోలుసంగబడెను.

ప్రొ. హెచ్. సుందరరావుగారు మదనపల్లి కళాశాల అధ్యాపకవర్గమునుండి మద్రాసు విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ సభ్యత్వానికి ప్రొ. యస్. శ్రీనివాసన్‌గారి స్థానానే పోటీలేకుండా ఎన్నుకోబడిరి.

గదవవరం, అక్టోబరు 4: యిచ్చటి వర్తక ప్రముఖులను కీర్తిశేషులయిన శ్రీ జూలూరాడి శేషగిరిరావుగారి మెమోరియల్ ఆల్ యిండియా బాడ్మింటన్ టోర్నమెంటు ఈనెల 24 వ తేదీనుంచి అతి వైభవముగా జరుపబడును.

వాసి అవరంజి

అక్టోబరు 14 తేదినుండి

దిగువ కేంద్రములలో

బెజవాడ— మారుతి సినిమా

మచిలీపట్టణము— మినర్వా టాకీస్

గుంటూరు— న్యూ బాంబే టాకీస్

జెమిని తయారుచేసినది.

డైరెక్షన్ B.N. రావు..

సి. ఆర్. ప్రకటన

1 వ పేజి తరువాయి

వాదన ఒక్కటే జిన్నాగారు చూపలేక పోయారు. పోనీ, సరిహద్దుల నిర్ణయం ఎల్లాఇల్లా జరగాలి అంటూ విస్పష్టమైన ఒక పద్ధతన్నా చూపారా అంటే అదీ లేదు. ముస్లిం జనాభా అంతగా లేని ప్రాంతాలనుకూడా ముస్లింప్రాంతాల్లోకి కలుపుకోవలెనో వద్దో మొదలైన ముఖ్యసమస్యలను ముందుగా ఆమోదించి తేల్చుకోకుండా, తర్వాత చూచుకొందాము లెమ్మని వాటిని వాయిదా వేయడమూ, వాటిని పట్టి ఒడంబడికలతో, దేశాలతో పోరుకింప ప్రయత్నించడమూ కూడా పొరత్వాన్నీ, పొరస్వత్వాలనూ కేవలమూ రాజకీయ సంస్థల తాలూకు ఆస్తిపాస్తుల కింద పరిగణించడమే అవుతుంది.

జాతీయప్రభుత్వమంటే బెదురు

ఒక్కటిమాత్రం స్పష్టంగా తెలుస్తున్నది. ఒక్కగా నొక్కరోజుకన్నా పరే, తాత్కాలిక ప్రభుత్వానికి ఆయన సమ్మతించడం లేదు. అది ఆయనపాలిటికి సింహస్వప్నమయిపోయింది. అది మరెందుకూ కాదు. సదరు ప్రభుత్వం, విభజనజరిగే పూర్వం, విధిగా ఏకైకప్రభుత్వంగా వుంటుందికదూ! అంతే. అది వివిధపక్షాల వారూ పరస్పరంగా ఒడంబడి స్థాపనచేసిన సామదాయిక మిశ్రప్రభుత్వమయినాసరే, లేక అది ఈ ఉభయపక్షాలూ పరిష్కరించుకొన్న మరతులకు అనుగుణంగానూ, వాటిని ఆచరణలో పెట్టగూడినదిగానూ స్థాపన చేయబడినదైనా సరే, ఏమైనా సరే కాని, ఈకాస్త సంధికాలంలో జాతీయ ప్రభుత్వముంచుదామన్నా ఆయన బలే బెదిరిపోతున్నాడు. ఇంత అతిశయితమూ, ఇంత అకారణమూ అయిన భయానికి ఆయన సంశయాత్మే, ఆయన ఆత్మసంకోచమే కారణం. దాన్ని ఖండించక తప్పదు. ఇది త్వరలోనే అంతరించాలని నా ఆశ. ఏదో ఒక పరిష్కారానికి వచ్చి, అందలి మరతుల ప్రకారం, ఆమరతులను అమలులో పెట్టే నర్యాలకు దిగడంకోసమే ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపనచేసే టంతవరకూ హిందువుల కోరికలేకాదు, ముస్లిముల కోరికలేకాదు, లేక తదితరుల కోరికలే కాదు ఎవరి కోరికలు తీర్చడానికీ మనము ముందంజ వేయలేము.

ప్రత్యామ్నాయ మున్నదా?

పోనీ, వేరే ప్రత్యామ్నాయమన్నా ఏముందో చెప్పండి. మనము సమష్టిగా పరిష్కరించుకొన్న వ్యవహారాలను ప్రస్తుత రాజప్రతినిధి కార్యనిర్వాహక సంఘం అమలుపరచగలదని ఆశించడానికేమన్నా వీలుందా? ప్రతిష్టంభనా పరిస్థారానికి మేము శ్రమిస్తూవున్న ఇన్నాళ్లబట్టీ సదరు సంఘంలోని సభ్యులు చెప్పతూవస్తూవున్న మాటలనూ, వ్రాస్తూ వస్తూవున్న వ్రాతలనూ గనుక సావధానంగా చూస్తే ఆ సంగతి బాగా తేలిపోతుంది. అటువంటివారిచేత మన మేమి బాగుకోగలం? పోనీ, 'విభజన జరగనివ్వండి. రెండు స్వతంత్ర ప్రభుత్వాలూ ఏర్పడనివ్వండి. ఆ ప్రభుత్వాలు కూడా వెంటనే స్థాపన కానివ్వండి' అనుకొందామంటేనా? రెండు స్వతంత్ర రాజ్యాంగ చట్టాలతో, పరస్పర సంబంధ బాంధవ్యాలనూ, పరస్పర స్నేహాన్నీ స్థిరీకృతం చేసుకొన్న సంధిసమాధానాలతో చివరకు రెండు స్వతంత్రరాజ్యాలు ఏర్పడడం ఎప్పుడు సాధ్యమవుతుందంటే, ముందుగా మనలో మనకు ఒక పరిష్కారం కుదిరి, సదరు పరిష్కారంలో ఆదరం చూపగలిగినట్టే, సదరు పరిష్కారానుసారంగా ఏర్పడినట్టే ఒక ప్రభుత్వాన్ని ఆ కాస్త మధ్య కాలానికి స్థాపన చేయగలిగినప్పుడే సాధ్యమవుతుంది."

చిట్ట చివరకు రాజాజీ ఇలా ముగించారు: "మా వాదం న్యాయమైనది. హేతువాద బద్ధమైనది. ఇప్పుడెన్ని అనుమానాలు బయలు దేరినా, ఎన్ని భయాలు పొడసూపినా, పక్షపాత మనస్సులు ఎంత చెలరేగినా ఏ నాటికైనా మా వాదం గెలిచి తీరుతుందనే నా ఆశ."

ఆంధ్రరాష్ట్ర సంపాదకుల స్థాయి సంఘ సభ

రాజమహేంద్రవరము, అక్టోబరు 5: ఆంధ్రరాష్ట్ర సంపాదకుల స్థాయిసంఘ సభ అక్టోబరు 2 వ తేది బెజవాడలో శ్రీ కె. వేమనరెడ్డిగారి (కృషిసంపాదకులు) అధ్యక్షతక్రింద జరిగెను. ముగ్గురు పత్రికా సంపాదకులను శ్రీ బండి బుచ్చయ్యగారిని హైదరాబాదు తెలింగాణా సంపాదకులను శ్రీ బుక్కపట్నం రామానుజాచార్యులుగారిని స్థాయిసంఘ సభ్యులుగా కో ఆప్టుచేసికొనిరి. న్యూసు ప్రింటు యివ్వని పేపర్లకు వెంటనే న్యూసు ప్రింటు యిప్పించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుచు తీర్మానించిరి. నాగార్జునకొండతాలుకు శిల్ప చిత్రములను అక్కడ నుండి తీసికొనిపోవుట నిరుద్ధ మనియు, ఆ ప్రతిపాదికను దొరతనమువారు మానుకొనవలె ననియు కోరుచు సభవారు తీర్మానించిరి.

ఆంధ్రమహాసభవారి ఆజ్ఞానుసారము ఆంధ్రాడేను అక్టోబరు 28 వ తేదిని జరుపుటకు సభవారు తీర్మానించిరి. స్వ. వి.

పరిశ్రమయందు శాస్త్రము

యుద్ధానంతర పారిశ్రామిక ప్రపంచమున ఇండియా ముఖ్యపాత్ర వహింపక తప్పదు

ప్రొ॥ విస్సా అప్పారావుగారి యుపన్యాసము

మచిలీపట్నము, అక్టోబరు 7

ఆంధ్ర విశ్వవిద్యాలయము ఆర్ట్సు, సైన్సు కళాశాలల మాజీప్రిన్సిపాలను ప్రొఫెసరు విస్సా అప్పారావుగారు గత నెల 24-వ తేదీ సాయంత్రము ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఏడవ వార్షిక సర్వసభ్య సమావేశానంతరము కంపెనీ షేరుహోల్డరులకును, ఉద్యోగులకును 'పరిశ్రమయందు శాస్త్రము' (సైన్సు ఇన్ ఇండస్ట్రీ) అనుశీర్షిక క్రింద విషయవంతమగు ఉపన్యాసము నిచ్చిరి. రా॥ బి॥ సిడింబి హనుమంతరావు పంతులుగారు అధ్యక్షతవహించిరి.

శ్రీ అప్పారావుగారు "తప్పు లేకుండ, కచ్చితముగ నాలోచించుట, పనిచేయుటయే శాస్త్రము" మని నిర్వచించిరి. మరియు పూర్వము ప్రతిశాస్త్రపరికరమును విదేశములనుంచి దిగుమతి యయ్యెడివనియు ఇటీవల పరిశ్రమ లభివృద్ధిజెందవలె నను ఉద్యమ ఫలితముగ భారతదేశమునసే అతి సున్నితమైనవీ, నాణ్యమైనవీఅగు అనేకపరికరములు తయారగుచున్నవనియు స్పెక్ట్రోమీటరు, వెర్నియరు మైక్రాస్కోపులు, ఎనలిటికల్ బాలెన్సులు మొదలగు అనేక పరికరములు అతి నాణ్యమైనవి ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ తయారుచేయుచున్నదనియు తెల్పిరి ఇంకను, ఉత్పత్తి విభాగములను, ఉత్పత్తియగువాటి నాణ్యతను పెంపొందించుటకు పరిశోధనలు జరుగుచున్న వనియు, ఈపుడు పల్లియి చేయు ఆంధ్రులలో ప్రపంచమునకెల్ల అగ్రస్థానము వహించుచున్న తాతా కంపెనీయును ఇకను పెద్దపెద్ద ఇతర పారిశ్రామిక సంస్థలను పరిశోధన లేబరేటరీలు స్థాపించుచుండు నవియు, పరిశోధనపేర ఎంతధనము వెచ్చించినను వ్యర్థముకాదనియు, యుద్ధానంతర పారిశ్రామికప్రపంచమున, ఇండియా ముఖ్యపాత్ర వహింపక తప్పదనియు తెల్పిరి.

అధ్యక్షుని ప్రశంసావాక్యములతోను ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ మానేజింగు డైరెక్టరు ఏ రామమూర్తిగారి అభివందనములతోను సభ ముగిసెను.

కాకినాడ, అక్టోబర్ 3: శ్రీ ఎం. వి. వి. కె. రంగారావుగారి యధ్యక్షతక్రింద కాకినాడ పేపరు వర్కర్సు వారి కోర్కెనం జరిగిన సదరు కార్మికవ్యవహార్థమునకు జె. కె. యస్. రామచంద్రరావుగారు అధ్యక్షులుగాను, కర్ని అప్పలస్వామిగారు సెక్రటరీగాను ఎన్నుకోబడిరి.

— అ ను భ వ —

హోమోపతి పశువైద్యచింతామణి

ఆంధ్రప్రభ పత్రిక (మదరాసు) యిట్లు వ్రాయుచున్నది:-గ్రామాలలోని రైతులకు, ఇప్పుడు వారనుసరించే మోటువైద్యము గాక, మరియొక లేక, చవుకవైద్య మవసరమై యున్నది. ఎల్లోపతిలోనూ, ఆయుర్వేదమందు కూడా కాల్పుట మొదలైన విధానములు తప్పని సరియైనవి. హోమోపతి పశువులకు కూడ పనిచేయగలదని, నిరూపించుటచే, ఈ దారుణ పశుహింస తప్పును. నారాయణరావు గారు 10 సం॥రముల అనుభవము మీద ఈ గ్రంథమును రచించుటచే, దీని ఉపయోగమును గూర్చి శంకింప పనిలేదు. ఈ గ్రంథము వెల రు 4-0-0 లు.

హోమోపతి మెడికల్ హాల్,
కింతాడకోటపాడు పోస్టు, చోడవరం S. O. విశాఖపట్నంజిల్లా.

ఇండియన్ బ్యాంక్ లి.

(స్థాపితము: 1907)

దక్షిణయిండియాలో ప్రసిద్ధమైన బ్యాంకు



జారీచేసి, చందావేయబడిన

మూలధనము	రు.	60,00,000
చెల్లించిన మూలధనము	రు.	33,32,951
రిజర్వుఫండు	రు.	32,00,000
డిపాజిట్లు	రు.	9,48,49,465

ఎం. గోపాలఅయ్యర్, కార్యదర్శి.

హెడ్ఆఫీసు: మదరాసు.

బొంబాయిలోను, మద్రాస్ ప్రెసిడెన్సీ అంతటను బ్రాంచీలు కలవు.

NPB 102 Tm.

ఆంధ్రా ఆయిల్ ఎక్సుపెల్లర్లు

END DRIVE EXPELLER



బలిష్టమైన భాగములు నూనె చాలా హెచ్చుగా యిచ్చును. సులభమైనపనితనం. దీనుబడికి గ్యారంటీ ఇవ్వబడును. ఇంతవరకు యే ఎక్సుపెల్లర్సులోను పుపుయోగించినటు వంటి స్పెషల్ వరం డ్రైవు అమర్చబడినందున చలకనగా నడవడమే కాకుండా పవరు చాలా తక్కువగా తీసుకొని హెచ్చు పని యిచ్చును. బిబిల్ పీల్సు అవసరములేదు.

ఎక్సుపెల్లర్సు బెజవాడ స్టాకునంచి వెంటనే డెలివరీ యివ్వబడును.

మాన్యుఫ్యాక్చరర్సు: జైమండు మెషినరీమాన్యుఫ్యాక్చరింగువర్క్సు, బెజవాడ.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు: ఆంధ్రా యింజనీరింగు కంపెనీ, బెజవాడ.

ప్రొపయిటరు:—సి. వి. రెడ్డి, బి. ఏ.

నేషనల్ ఇండియన్

లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు:—మర్కంటైల్ బిల్డింగ్స్, నెం. 9 లాల్ బజారు, కలకత్తా.
బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.
నవ్ ఆఫీసు:-బిసెంట్ రోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్కన్).

ఈషేర్లు జారీచేయుటకు ఇండియా గవర్నమెంటువారి అనుమతి పొందబడినది. ఇండియా గవర్నమెంటువారి అనుమతి పొందుటలో యీషేర్లు జారీచేయు సందర్భమున వెల్లడింపబడు అభిప్రాయములకు గాని, వాఙ్మూలములకుగాని, అనుసరింపబడు ప్రణాళికల ఆర్థిక నిర్దుష్టతకు గాని బాధ్యత వహించరని తెలిసికొనవలెను.

హిందూస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

మచిలీపట్టణము.

అనుమతిపొందిన మూలధనము	...	రు. 5,00,000
అల్లాటుచేయబడినది	...	,, 2,10,325
చెల్లింపబడినది	...	,, 1,94,172

దరఖాస్తుచేయుట కందరికీ కేటాయించిన షేర్లు (ఒక్కొక్కరికి రు 100 లు) 400 మాత్రమే మిగిలియున్నవి.

త్వరపడి నేడే దరఖాస్తుఫారము, ఇతర వివరములకు వ్రాయుడు.

బందరు, 3-10-1944. } తాడేపల్లి శ్రీరాములు, మేనేజింగు డైరెక్టరు.

లోకప్రసిద్ధి పొందిన
పి. వి. రాజన్ అండ్ కంపెనివారి
శ్రేష్ఠమైన మదరాసు నస్యం
R. S. సుగంధ ముక్కుపొడి.
అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుడు.
తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెని,
అర్కోణం Arkonam, N. A. Dt

జపాన్నుపై యుద్ధం

ఒక సంవత్సరంలోగా ముగుస్తుందా?

గ్రీసులోనూ, ఆల్బేనియాలోనూ మిత్రమండలిసేనలు దిగినట్లు వచ్చిన వార్త యీవారపు యుద్ధవార్తలలో ముఖ్యమైనది. ఏడ్రియాటిక్ రంగమునుండి మిత్రపదాతిదళములు కొన్ని గ్రీసు ద్వీపములను చేరినటున్నూ, గ్రీసులోనూ ఆల్బేనియాలోనూకూడ శత్రుసేనలను తాకుచున్నట్లు తెలియుచున్నది. పేరాచూటులనుండి, సరఫరా విమానములనుండి, నావలనుండి యీ సేనలు దిగినవి.

ఈ దాడి ఫలితంగా, ఏథెన్సు నుండి జర్మనులు తొలగిపోవుచున్నట్లు అంకారా రేడియోవార్త. ఈగియన్ సముద్రములో నావికాదళమువారు చుట్టుపక్కల స్థావరములను బజాయిస్తున్నారు. ఈ దండయాత్ర ప్రాన్సుపై మిత్రదండయాత్రవలెనే వేగముతోనూ నిరంతరాయముగాను, సాగిపోతూంది.

పశ్చిమరంగములో ఆర్నహామ్, ఆంట్వెర్ప్, యచాక్ యుద్ధరంగవిభాగములలో అతి భీషణసంగ్రామములు జరుగుచున్నవి. ఈమూడుస్థలాలున్నూ ఆయువుపట్టుల్లాంటివి. ఈప్రాంతములో కూడా మిత్రమండలివారిచేయి పైగావేవున్నది. హాలెండురంగం పొడుగునా జర్మనుసేనలు, మొదటిలో తీవ్రప్రతిఘటన చేసినా, యిప్పుడు వెనకకు తగ్గినవి. బ్రిటిష్ సేనలు వున్నస్థలాలకు పశ్చిమంగా లక్షపరకూ జర్మనుదళాలు కత్తెరబోనులో పడిపోతారని జర్మను యుద్ధనాయకులు భయపడుతూన్నట్లు తోస్తూంది. వారు ప్రస్తుతం, కేవలం రక్షణ ప్రయత్నములోనే వుంటున్నారు. ఆంట్‌వెర్పు సమీపంలో, ఇంచుమించు 50 వేల జర్మను సైనికులతో కనేడియన్ దళములు యుద్ధంచేస్తున్నాయి. ఆ పట్టణ పరిసరంలో మిత్రమండలివారు కొన్నిగ్రామాలను స్వాధీనపఱచుకున్నారు. అక్షరంగంలోకీజ్ స్ప్రీడ్ శ్రేణి రక్షణ స్థలాలుగుండా అమెరికనులు మెల్లమెల్లగా ముందుకు తోసుకుపోతున్నారు. జర్మనుల యొక్క ఎదురు దాడులను తట్టుకుంటున్నారు. నాన్సీని తిరిగి ఆక్రమించుకుందుకు తోసుకువచ్చే జర్మను పాంజరు దళాలను అమెరికనులు అటకాయించి శత్రువులకు విశేష నష్టం కలుగజేశారు. పాశ్చాత్య రంగములో ఎర్రసేనలు యుగోస్లావియాలోకి దిగ్విజయంగా చొచ్చుకుపోతున్నవి. యుగోస్లావియా ముఖ్యపట్టణమైన బెల్‌గ్రేడును సమీపిస్తున్నవి. ఈ సేనలు మార్షలుటిటో సైన్యాలను కలుసుకున్నవి?

ఈరంగములో శత్రువులు గట్టిగా యెదిరిస్తూన్నట్లు కనుపించదు.

పాపం చివరకు వార్సా పడిపోయినది పోలిషు దేశభక్తుల సేనకు నాయకుడైన కొమరోస్కీ జర్మనులకు దొరికిపోయాడు వార్సా పతనం చాలా విచారకరమైనది. దేశభక్తుల ప్రయత్నం విశేష ధైర్యవంతమైనది. ఇటలీరంగములో బోలోనాకు కొద్ది మైళ్లలోపుగా అమెరికను అగ్రదళాలు చేరుకున్నాయి. ఏడ్రియాటిక్ తీరం మీద పోరాడే కెనెడియన్ సేనలను తప్పుకుపోయేటందుకు వుండేదారిలో ఒక ముఖ్యపట్టణాన్ని పట్టుకొని అరస్తాకు 2 వైపులా మిత్రమండలివారు కాచియున్నారు. ఏడ్రియాటిక్ రంగంలో ఇండియన్ సేనలు శాన్‌డోనాటో గ్రామమును శత్రువునిశ్శేషం చేశాయి.

ఈ వారంలో ఉత్తర ఫ్రాన్సులోని రేవులు మిత్రమండలికి వశమైనవి. లెక్కల బొంబుల స్థానములు, భారీ ఫిరంగి స్థానములు పూర్తిగా జర్మను స్వాధీనము తప్పినవి. ఈ రేవులు వారి చేతులలో నున్నప్పుడు ఇంగ్లీషు ఛానలుకు రక్షక స్థానమయిన డోవరు, జర్మను భారీ ఫిరంగులకు గురి అగుచుండేది ఇప్పుడు ఆ స్థానము మిత్రవశమందు వుండుటచే డోవరుకు అగ్నివర్ష భయము తప్పినది.

జర్మనీలో ప్రజలు గోరిల్లా యుద్ధానికి సిద్ధంకావలెనని గోబెల్సు చేసిన ఉద్బోధన జర్మని దుర్గతిని తెల్పుతుంది. మొన్న చర్చిలు యుద్ధసమితులలో చెప్పినట్లు పెద్ద పెద్ద యుద్ధములు ముగించినతర్వాత అరణ్యములలోనూ పర్వతములలోనూ జర్మనులు పోరాడగలరని దీనివల్ల స్ఫురిస్తుంది. జర్మనునాయకుల ప్రయత్నాలు తీవ్రగుణ్యంగా జరుగుతున్నాయి. గోరిల్లా శిక్షణమిచ్చుటకు తూర్పు ప్రష్యాలో క్రోనింగ్స్‌బర్గులో ఒకటి, కొస్ట్రిన్ నోడర్ దగ్గర మరొకటిన్నీ శిక్షణాలయాలను ఏర్పరచారట. మేజర్ లగ్నర్ వీటికి అధిపతి. మితమైన తేలిక ఆయుధాలను వుపయోగించ నేర్పుతారు. ఇంచుమించు 30 లక్షల మంది గోరిల్లా సైనికులను తయారు చేయవలెనని జర్మనువారి నిశ్చయం.

ఈ రంగములో గణించవలసిన యుద్ధవార్తలు ఈ వారము తక్కువ. జపానీయుల సరఫరా నౌకలు పది ముంచబడినట్లు మాత్రం తెలిసింది బర్మారంగములో టిడ్డింగోబ్డు మీదకు రాబోయిన జపాను దళములను ఇండియన్ సైనికులు తరిమివేశారు. ఆరకాను, చిండ్విన్ లోయలలో పదాతిదళపు ప్రయత్నాలకు మనమూ అంతర్జాతీయ విలేఖరి

విమానదళాలు సాయపడుతున్నాయి. అమెరికనులు పైనాకు చేస్తూవున్న సహాయం విషయమై చర్చిలు గతవారంచెప్పిన మాటలపై చుకింగులో కొంత విమర్శ జరిగినది. చీనావారు తమకు సరఫరా అయే సామగ్రులు చాలా తక్కువ అని చెప్పుచున్నారు. వచ్చే వస్తువులలో చాలాభాగము చీనాలో వున్న అమెరికను దళములకే ఉపయోగపడుతున్నదని వారి వాదము. చీనాలోనిపరిస్థితులు విశేషంగా విషమంగా ఉన్నట్లు స్పష్టము. ఇప్పట్లో, చీనాకు విస్తారంగాను నిరాఘాటంగాను, మిత్రమండలివారు సరఫరా చేసితీరాలి. పాసిఫిక్ రంగములో యుద్ధము విజృంభించే టప్పటికి చీనా చాలా సహాయము చేసేటట్టు బలపడవలెను.

అమెరికా ప్రభుత్వము యుద్ధవిషయ ప్రచురణ కార్యాలయంవారు, పసిఫిక్ యుద్ధము విషయముల సమీక్షచేస్తూ, మిత్రమండలికి అనుకూల ప్రతికూల విషయము లన్నీ విపులంగా చర్చించారు దీనిని బట్టి జపానుపై యుద్ధము సుళువుగా గాని, త్వరలోగాని అయిపోయేటట్టు తోచదు. డైలీహెరాల్డులో మిలిటరీ వ్యాఖ్యాత చేసిన సూచనలను బట్టి జపానుపై యుద్ధము ఒక సంవత్సరములో ముగియుననే ఆశకు ఆధారములేదు. జపాను నడిగడ్డపై దండయాత్రచేసి జపాను ప్రభుత్వాన్ని నిర్మూలించినప్పటికి కూడా దూరప్రాచ్య యుద్ధం అంతం కాదనిన్నీ, ఆక్రమిత దేశములలో వుండే జపానుసేనలు చాలాకాలం ప్రతిఘటిస్తాయనిన్నీ యీ విలేఖరి సూచించాడు.

అంతిమ విజయసాధనానికి చేయవలసిన ప్రయత్నములు అమెరికాప్రభుత్వ సమీక్షలో సూచింపబడినవి. ఫిలిప్పైన్, పలావువంటి దీవులను ఆక్రమించి జపాను అంతిమ రక్షణస్థానాలను నిర్మూలించియో, వశముచేసుకొనియో జపాను దీవులకు యుద్ధతీవ్రత తెలిసేలాగ చెయ్యడం ప్రథమ యత్నం. అతీరంలో జపాను నౌకాదళమంతా నిర్మూలించి సముద్రమంతా పూర్తిగా మిత్రమండలివారి ఆధిపత్యంలో వుంచుకోవడం రెండవ ప్రయత్నం. జనరలు మెకార్థరు ఈమధ్య జపాను వారి యుద్ధబలంగురించి మాట్లాడుతూ, జపాను యుద్ధభటుడు ఓపికతో పోరాడినా, సేనలోని అధికారులు మాత్రం అంత తెలివైనవారు కారన్నాడు. వారు కేవలం జన్మమాత్రంగా అధికారంలోకి వచ్చిన వారని, సామర్థ్యంవలన హోదాకువచ్చిన వీరులుకారని చెప్పినాడు అందుచేత ఆలోచన కావలసినప్పుడు జపానుసేనలు, కేర్గజాలవని సూచించెను. నౌకా యుద్ధంలో మిత్రమండలివారి ఆధిక్యం తెలుసుగానే వుంది ఇంక విమానయుద్ధంలో సగటున అమెరికా వారికి ఒక విమానం పోతే జపానువారికి 5 విమానాలు నష్టమవుతున్నాయి అయినాకాని, జపాను యుద్ధము త్వరలో ముగియదనియే అంటున్నారు తెలిసినవారు. (7-10-44)

పుష్పగిరి క్షేత్రయాత్ర

[3 వ పేజీ తరువాయి]

టను నాదిశైవశాఖకు ప్రవర్తకు లనుటచే వీ 'రాదిశైవు' లనబడిరి. ఆచార్యపదస్థులనుటచే వీరు జియ్యలనబడిరి. పుష్పగిరిమఠ మీ శివాచార్యుల యధీనమయియున్న కాలమునసే పుష్పగిరిమఠసాంతానికులయిన సోమశివాచార్యులవారు పెదకళ్లేపల్లిలోని నాగేశ్వరాలయము నుద్ధరించిరి. ఆదేవాలయమున వారివిగ్రహము నేడును పూజితమగుచున్నది. ఆగ్రామమున వారి విగ్రహముక్రింద నున్న శాసన మీక్రిందిది—

స్వస్తిశ్రీమన్మహామండలేశ్వర కాకతీయ్యకుమారరుద్రదేవమహారాజులు ప్రతిపీఠరాజ్యము సేయంగాను శ్రీమత్పుష్పగిరిమఠసాంతానికులైన శ్రీమతు సోమశివాచార్యులు జనమేజయసర్పయాగధ్వనమునందు అనంతవాసుకి తక్షక కర్కోటక మహానాగకుమారులచేత సుప్రతిష్ఠిత దివ్యలింగమైన కడలుపరి నాగేశ్వర శ్రీమహాదేవరకు శకవర్షంబు 1214 నేంటి నందన సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి గురువారమునాందు ఈగుడి గట్టించినారు.

(సోమశివాచార్యుని బొమ్మయున్నది).

వీరు శ్రీనాగేశ్వర శ్రీమహాదేవరకు ఈగుడి గట్టించి ఈస్థానము వీలిన సోమ శివాచార్యులు—అని క్రింద పేరున్నది.

రాజేంద్రచోడదేవుని కాలమునగాబోలును వీ రాంధ్రదేశమునకు ద్రవిడదేశమునందుండి శివాలయపూజాది విధుల నిర్విర్తించుట కరుగుదెంచిరి. విష్ణ్వాలయార్చనాది విధుల నిర్వర్తించు వైష్ణవసంప్రదాయాత్రుల వలె వీరును మహనీయులు పూజనీయులునయి శిష్టాచారసంపదతో వెలయుచున్న బ్రాహ్మణోత్తములే యయినను, తొలుత వీరు గౌడదేశమునందుండి వచ్చిన పంచగౌడులలో నివా రగుటచేతను వీరు గ్రామమున కొక కుటుంబముగా జెల్లాచెదరుగా నుండుట చేతను నాయాగ్రామములలో బ్రబలులైయున్న యితర బ్రాహ్మణులు వీరిని కేటాయించి చిన్నపుచ్చుట జరగినట్లున్నది. శ్రీ కృష్ణరాయలవారు శివమతేతరం దంతేగా నాదరములేనివారుగాన వారికాలమున పుష్పగిరిమఠ మీశివాచార్యుల వశమునుతప్పి యద్వైత మతాచార్యుల పరమయి యుండబోలును! దక్షిణదేశమున ధారాసురమను గ్రామమున శివాలయములో నీశివాచార్యులవిగ్రహములనేకములు వారి నామాంకనములతో చెక్కబడియున్నవి. బసవేశ్వరుని కాలమునకు కళ్యాణ కటకమునన్నున్న శివాచార్యుల పేళ్లివి బసవపురాణమునన్నవి.

దేవలకులు మంత్ర దీక్షాన్వితులును-శైవ పాశుపతాది శాసనధరులు, వారివారికి లింగపంతులై చూచి - వారివారిక లింగపంతులై కూడి, వీరమాహేశ్వరానారనికూడి- భూరి ప్రసాదోపభోగులైనవ బోయలందఱు గూడి భూమిశుద్ధకడకు-బోయి యుత్పాతములు పుట్టనీపురిని, శ్రీకంఠశివులు గౌరీనాథశివులు-లోకేశశివులు త్రిలోచనశివులు,నీశానశివులు మహేశ్వరశివులు- పాశమోచనశివులు పరమాత్మశివులు, శాశ్వతశివులు గణేశ్వరశివులు-విశ్వేశశివులును విమలాత్మశివులు, త్రిపురాంతకశివులు త్రినయనశివులు - ద్విపదైత్యహరశివుర్దేవేశశివులు, నరులింగ శివులును నగ్రాక్షశివులు-హరశివులును బరమానందిశివులు, ధర్మశివులును విద్యాధరశివులు-నిర్మలశివులును నిష్కలశివులు, మొదలుగాగల శైవముఖ్యులందఱును - నిదియేమి మతములో యెఱుగంగరాదు, బసవయ్యతో యంపు భక్తులజాచి-వసుధ దారును లింగవంతులమనుచు,దొడగి ప్రసాదంబు గుడుచుచున్నారు-నడరగ మాకింకనను నివరు, స్పష్టమయిన పయిచరిత్రాంశమునుబట్టి పరిశీలింపగా 'పుష్పగిరిక్షేత్రయాత్రి' యను కైఫీయతులోని వాక్యములు ప్రామాణికములు కావని గ్రహింపవలెను.

నైజాంరాజ్యం పద్ధతి

(3-వ పేజీ తరువాయి)

ఆయా గ్రామాలతాలూకు రికార్డులను వారి గ్రామాలలో వారి పూచీమీద వారివద్దనే ఉంచుకొనేవారు. తక్కిన ఉద్యోగస్థులందరున్నూ అమల్‌దారువరకున్నూ అందరూ కాని కొందరుకాని అవసరమయినప్పుడు గ్రామాలవెంట కమానుపోయి గ్రామోద్యోగుల సాయముతో పనులు నిర్వహించేవారు.

నిజాంరాజ్యము వచ్చేవరకున్నూ తెలంగాణములో హిందూరాజులు పండిన పంటలో ఆరోవంతుమాత్రమే రాజభాగముగా పుచ్చుకొనేవారు. యుద్ధసమయాలలో పండినపంటలో నాల్గోవంతు రాజభాగముగా వసూలుచేసేవారు. హిందూరాజులు ఎన్నడూ రొక్కరూపముగా రాజభాగమును పుచ్చుకొని ఎరగరు.

ముసల్మానుల రాజ్యము ఆరంభమై అయినతరువాత రాజభాగము కొంత హెచ్చించినారు. ఆరోవంతు కాకుండా ఫలసాయములో నాల్గోవంతు రాజభాగముగా తీసుకోడము మొదలుపెట్టినారు. పయిగా నీటితో సాగుచేసి పండించే వరిధాన్యములో సగభాగము రాజభాగముగా వసూలుచేసేవారు. ఇటా హెచ్చించడానికి కారణము లేకపోలేదు. ముసల్మానులు అధికవరకటి హిందూరాజులకు మల్లే కాకుండా సాలీనా ఏఏపయిర్లు వేయవలసిందిన్నీ, ఏఏపయిర్లు వేస్తే బాగా లాభము వచ్చేదిన్నీ జిరాయితీదారుకు ముందుగా తెలియజేసేవారు. అంతే కాదు. కొత్తకొత్త పయిర్లు వేయవలసి వచ్చి జిరాయితీదారుకు అవసరము అయితే తకావీలు ఇచ్చేవారు. తకావీఅంటే పయిరుచేయడానికి సర్కారువారు జిరాయితీదారుకు ఇచ్చే అప్పు. ఈఅప్పులు ఇవ్వడమే కాకుండా నీటివనరు ఉన్న చోటను అల్లా సాగుకు లాయఖు అయ్యేట్లు చెరువులు వేయించేవారు. ఈ విధముగా బొక్కసములోనుంచి జిరాయితీదారులకోసము ఖర్చు పెట్టినందువల్ల హిందూరాజులకన్నా భూమిశిస్తును ఎక్కువ వసూలు చేసినారు.

ప్రతిసంవత్సరమున్నూ అమల్‌దార్ జమాబందీ చేసేవాడు. జమాబందీ అంటే ఈనాటి జమాబందీ కాదు. ఆ సంవత్సరానికి సర్కారుకు చెందవలసిన భూమిశిస్తును ఉద్యోగస్థులు, జిరాయితీదార్లు అందరి సమ్మతితోనూ పరిష్కారము చేసేవాడు. సాలాఖరున మళ్లీ అమల్‌దారు పాల్సారి చేసేవాడు. అంటే ఆసాలున సర్కారుకు రావలసిన ఆదాయము ఎంతవసూలు అయినదీ ఎంత బకాయిపడ్డదీ లెఖ్ఖతేల్చడమన్నమాట.

నిజాంవారి రాజ్యనిర్వహణములో ఇంకొక ముఖ్యవిషయమున్నూ ఉంది. ఏ స్వల్ప విషయములోనయినా గ్రామస్థులు, కానీ, జిరాయితీదార్లుకానీ, ఏవిషయాన్ని అయినా ప్రభుత్వమువారికి తెలియజేయవలెనుకొంటే వారు గ్రామమువదలిపెట్టి పోనక్కరలేదు. ప్రభుత్వాధికారులు తిరుచూ గ్రామాలవెంట వచ్చేవారు. వారు గ్రామములోకి రాగానే గ్రామస్థులు చెప్పకొనే విషయములు వినడానికి కాలము నిర్ణయము చేసేవారు. ఆ సమయములో గ్రామస్థుల విషయాలను సుఖతేలిని పరిష్కారముచేసేవారు.

నిజాంవారి హయాములో ఏగ్రామములోనుంచి అయినా జరాయితీదార్లు ప్రభుత్వంవారి అనుమతిలేకుండా లేచిపోవడానికి వీలులేదు. కొత్తవారు సర్కారువారిఅనుజ్ఞలేకుండా గ్రామములో ప్రవేశించడానికిన్నీ వీలులేదు.

కథలుగాథలు

2 వ పేజీ తరువాయి

ఆసమయంలో ఒకచిత్రం జరిగింది. 1764 వ సంవత్సరంనుంచి చెన్నపట్నంలో కంపెనీవారి ఇంజనీరింగు కట్టడముల శాఖలో ఒకచిన్న వుద్యోగిగా నుంటూ చెన్నపట్నం కోట గోడల నిర్మాణం వగైరా పనులు చేయించిన 'పాల్ బెన్‌ఫీల్డు' అనే దొర ఒకడు గవర్నరుగారిదగ్గిరికి వచ్చి ఆర్కాటు నవాబుగారు తనకు 2,30000 వరహములు బాకీ వున్నాడనిన్నీ అందుకింద తంజావూరు రాజ్యంలో కొన్ని భాగాలను తనకు తాకట్టుపెట్టినా డనిన్నీ తంజావూరురాజ్యంలో శిస్తులు వసూలుచేసుకునే హక్కు తనకు వున్నదనిన్నీ తంజావూరులో కొందరు ఆసామీలుకూడా తనకు బాకీవుండి భూములమీద పైరును తనకు హామీ వుంచినారనిన్నీ తన బాకీ తీరకుండా తంజావూరును రాజుగారికివ్వడానికి వీలులేదనిన్నీ అభ్యంతరం చెప్పాడు. గవర్నరుగారు ఆతనిమాట విని పించుకోకుండా తంజావూరును రాజుగారికి స్వాధీనపరిచారు. అంతట బెన్‌ఫీల్డు చెన్నపట్నంలో గవర్నరుగారి కార్యాలోచన సభవారికి పైసంగతులతో అర్జీ యిచ్చినాడు. బెన్‌ఫీల్డుమాటలు చాలా ఆశ్చర్యకరంగానూ అనమానాస్పదంగానూ కనబడినవి. ఇతరులకు అంత అప్పులిచ్చేతాహతు అతనికి లేదు అతడు స్వతహాగా ధనవంతుడు కాడు. ఇంగ్లాండునుంచి వచ్చినప్పుడు అతను తెచ్చిన సొమ్ము ఏమీ లేదు. పోనీ, ఉద్యోగంలో ఎక్కువగా సొమ్ము ఆర్జించినాడేమో ననుకుందామంటే అతడు చాలా దుబారా మనిషి. సొమ్ము నిలవచేసే స్వభావం కలవాడు కాడు. నవాబుగారు గాని ఇతరులు గాని నీకు బాకీవున్నట్లు నీదగ్గర దాఖలా లేమైనా వుంటే చూపించవలసిం దని గవర్నరుగారు అడిగితే అతడేమీ చూపలేకపోయాడు. గవర్నరుగారి కార్యాలోచన సభ్యులలో బహుసంఖ్యాకులు కూడా మొదట బెన్‌ఫీల్డు చెప్పిన మాటలను నమ్మలేదు. తరువాత మళ్లీ అతడేమి మాయోపాయాలు చేశాడో గాని త్వరలోనే కార్యాలోచన సభ్యుల మనస్సులు మారి బహు సంఖ్యాకులు మళ్లీ తమ అభిప్రాయాన్ని మార్చుకొని యీ వ్యవహారాన్ని తిరగదోడి తంజావూరు కర్ణాటక నవాబు స్వాధీనంలో వుండగా ఆరాజ్యంలో భూములమీద పండిన పంట యావత్తూ బెన్‌ఫీల్డుకే పుచ్చుకల ఆస్తి అని తీర్మానించారు! పైగా బెన్‌ఫీల్డుబాకీ లనేవి తంజావూరురాజ్యాదాయంపైన బద్ధత చేయబడవలసిన పబ్లికుఋణం మనే అభిప్రాయాన్ని కూడా వెలిబుచ్చి ఆ రాజ్యములోని భూములమీద నున్న పంటను అతనివశం చెయ్యడానికి చెన్నపట్నం ప్రభుత్వంవారు తన సహాయం చెయ్యాలని కూడా నిశ్చయించారు.

గవర్నరుగారికీ కార్యాలోచన సభ్యులకూ తగాదా

గవర్నరుగారి కిది చాలా అన్యాయ మనితోచింది. అంతట పిగట్టుగారు తన కార్యాలోచనసభ్యుల యభిప్రాయాన్ని ప్రతిఘటించారు. గవర్నరుగారికీ కార్యాలోచన సభ్యులకూ ఘర్షణ జరిగింది. అంతట గవర్నరుగారి కార్యాలోచనసభలో బెన్‌ఫీల్డు పక్షం వహించినసభ్యులు గవర్నరుమీద నీర్ష్య వహించి ఇతరవిషయాలలో అతని అధికారాన్ని తృణీకరించడం ప్రారంభించారు.

ఇంతలో తంజావూరురాజు దర్బారులో ఒక ఇంగ్లీషు ప్రతినిధిని నియమించవలసి వచ్చింది. ఆ సందర్భంలో కూడా గవర్నరుగారికీ కార్యాలోచన సభలోని అధిక సంఖ్యాక సభ్యులకూ అభిప్రాయభేదం వచ్చింది. గవర్నరుగా రీపదవికి రసెల్ అనే అతణ్ణి నియమించాలని అంటే సభ్యులు బెన్‌ఫీల్డుకి అనుకూలంగా వుండేట్టూనార్టు అనే అతనిని నియమించాలని అన్నారు. దీనిని గురించి కార్యాలోచనసభలోయొక్క సమావేశాలలో అతిక్రమైన చర్చలు జరిగినవి. చివరకు అధికసంఖ్యాక సభ్యులు గవర్నరుగారి అభిప్రాయాన్ని త్రోసిపుచ్చారు. అంతట వారు పేర్కొన్న అభ్యర్థిని ఆ పదవికి నియమించినట్లు జారీ చేయవలసిన అధికారపత్రముమీద గవర్నరు సంతకం చెయ్యడానికి నిరాకరించారు. ఈ తగాదా చాలా తీవ్రరూపం దాల్చింది. గవర్నరును సభలో ప్రతిఘటిస్తూ వున్న సభ్యులలో బ్రూసు, స్ట్రాటను అనే ఇద్దరు సభ్యులు చాలా దురుసుగా ప్రవర్తించినందువల్ల గవర్నరు వారిపైని కోపించి, వారు ప్రభుత్వద్రోహము తలపెట్టినవారనే నేరమును మోపినాడు. అలాంటి నేరము మోపబడిన సభ్యులు సభలో పాల్గొనడానికి వీలు లేదని శాస్త్రనిధి యున్నందువల్ల వారిని సభలోకి రానీకుండా చేసి తక్కిన సభ్యుల సహాయంతో వెళ్లి పర్యవ్యయం బర్తరఫు చేసినట్లు గవర్నరు తీర్మానింపజేశాడు. అంతట కార్యాలోచనసభలో పూర్వం అధిక సంఖ్యాకులుగా నుండిన సభ్యులందరూ ఏకమయి గవర్నరుకు వ్యతిరేక పక్షంగా ఏర్పడి అతనిని గురించి పై యధికారులకు ఒక పితూరీ వ్రాసి గవర్నరుకు కార్యాలోచనసభలో పలుకుబడి లేనందువల్ల అధిక సంఖ్యాకులైన తాము ప్రభుత్వాధికారాలను చలాయించుటకు అర్హులమని ప్రకటించారు. అప్పుడు గవర్నరున్నూ ఆతని స్నేహితులున్నూ పితూరీదారులైన కార్యాలోచనసభ్యు లందరినీ సభ్యత్వంలోనుంచి తొలగించినట్లు ప్రకటించి వారిని కట్టుకుని అరెస్టు చేసి సైనిక శాసనం క్రింద శిక్షించవలసినదని చెన్నపట్నంలో సర్వసేనానిగా వున్న సర్ రాబర్టు ఫెదర్‌గారిని కోరారు. అయితే ఈ సర్వసేనాని కూడా గవర్నరుకు వ్యతిరేక పక్షంలో చేరి వున్నందువల్ల అతడలాగ చేయక ఉపేక్షించాడు.

(సశేషం)

ఎల్లప్పుడు
ఆర్. సి. మిస్కీ యింగువ
వాడుడు. అది యింగువలలో శ్రేష్ఠమైనది.
జీర్ణకోశమును చక్కచేసి రక్తమును వృద్ధిచేయును.

THE PEOPLES INS. CO., Ltd.,
Madras Branch:—30. Moore St., G. T., Madras.
మద్రాసు బ్రాంచి: 30, మూర్ స్ట్రీట్, జి. టి., మదరాసు.
మా తాలూకు రోజుకు ఒకఅణా పాలిసీలను అమ్మి మీరు సులభంగా డబ్బు సంపాదింపవచ్చును. ఇంతవరకు 30,000 పాలిసీలను పైగా అమ్ముడుపోయినవి. బాగా పనిచేయుఁడానికి జీతం, కమీషన్ రెండూ యివ్వబడును. వివరములకు నేడే మేనేజరుపేర వ్రాసి తెలిసికొనుడు.

ROVER FOUNTAIN PEN FREE

A SUN RISE (SURYA KIRN) a wonderful Tonic second to none in the world. If you are weak and rundown, try to-day. It will make you a man of true spirit, healthy, strong and full of driving force. SUN RISE is the very best treatment. Price Rs. 4/- per bottle, postage free. Simply to popularise the medicine a "Rover" fountain pen with 14-ct. gold nib (England made) will be given free to the first few purchasers of every town through distribution which we send with medicine. Note:-See the remark of "First purchaser" on the V. P. Parcel so that you may be entitled to get the pen free as above. Send order to-day for the medicine as to-morrow may be too late. Such chance comes rare in life. Write in English to:—
THE EUROPEN SCIENCE INSTITUTE & LABORATORIES,
Mohini Bhavan, Ferozepur City (N, I)
5 (2-59)

లెప్పర్ క్యూర్ (రిజిష్టర్డు)
సవాయిహస్తము, కుష్టు, బొల్లి, సుఖరోగాలకు గ్యారంటీ చికిత్స
లక్ష్మీ అండ్ కో., (రిజిష్టర్డు)
H. O. వాల్తేరు, ఆర్. యస్.
బ్రాంచీలు:—గాంధీనగరం, బెజవాడ, పో. బా. 137, మద్రాసు.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, నిస్సారత, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బీ రు. 2/- వి. పి. 10/- అ. శ్యాంపులాసు ఉచితము.
పి. శి. ఏ. అండ్ కంపెని,
శ్రీయుర్వేదసమాజం, పెరికేపి, (నెల్లూరు జిల్లా)
మదరాసు బ్రాంచి:—7,



ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు రిజిస్టర్డు

నెం. 61228 నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారు చేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్ రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,

225, హారిసన్ రోడ్, కలకత్తా.

సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.

మద్రాసు బ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,

నెం. 8, గోడవున్ వీధి, జి. టి., మదరాసు.

225 Harrison Rd. Calcutta.

Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.



వేంకటేశ్వరఆయుర్వేదనిలయం
చింతలూరు. ఆలమూరుపోస్టు. గోదావరి
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములులభించును

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 34 బ్రాంచీలు గలవు.

సులేఖరోదనం

కథ

వనఫూల్

['శ్రీ చక్రపాణి' అనువాదం]

సులేఖ నిడుస్తున్నది.

అర్ధరాత్రి—బయట వెన్నెల పండి ఆరబోసినట్టుగా ఉంది. విప్పిన మల్లెపూలనించి కమ్మనివాసన వస్తోంది. ఇలాంటి స్వాప్నిక పరిసరాల మధ్య పాలమరుగులాంటి శయ్యమీద బోర్లగా పండుకుని పదహారు సంవత్సరాల తన్వి సులేఖ భోరున ఏడుస్తున్నది ఒంటరిగా!—ఇంట్లో ఎవ్వరూలేరు. వెన్నెల మాత్రం దొంగతనంగా కిటికీలోంచి ప్రవేశిస్తోంది. ప్రవేశించి ఈ బాధ పడుతున్న అశ్రుముఖిని, రూపసిని చూసి దిగ్భ్రమ చెంది ఆగినట్టుగా ఉంది. ఎందుకు ఈ రోదనం?

ప్రేమా? అయినా కావచ్చు! ఈ జ్యోత్స్నాపులకితనిశిలో సుందరపోడశి నయన పల్లవాలనించి అశ్రువులు కారడానికి కారణం ప్రేమ అయినా కావచ్చు. సులేఖ జీవితంలో ప్రేమ ఒకమాటు దొంగతనంగా ప్రవేశించాలని తొంగిచూసిందికూడా! అప్పటికి ఇంకా ఆమెకు వివాహం కాలేదు. అరుణ్ అనే యువకునిమీద ఆమెకు చాలా శ్రద్ధ ఉండేది—అదీ మనసులో. బహుశా ఈ శ్రద్ధే స్వాభావిక నియమంవల్ల ప్రేమగా పరిణమించి ఉండేది—కాని సామాజిక నియమాలు దానికి అడ్డువచ్చినవి. ఈ సామాజిక నియమానుసారమే ఆమె అరుణదా మెదలో కాకుండా, విపినుడనే ఒక ఎరగని వ్యక్తి మెదలో వరమాల వేసింది.

అయితే ఈఅర్ధరాత్రిపూట జ్యోత్స్నావేళలో అరుణదాయే మాటిమాటికీ తలపుకు వస్తూఉండవచ్చు. ఈ నిర్జనశయ్యాలో అతన్ని తలుచుకునే కామాలు ఈఅశ్రువులు నిడవడం! అయితే ఆమెది చాలా పిరికి హృదయం—ఈ రహస్యం ఆమె అరుణదాకు అసలు చెప్పనేలేదు. చెప్పాలని ఆమె మనస్సులో కలిగిన అలజడీ, ఆందోళనా నెమ్మదిగా వివాహం అయినాక చల్లారిపోయింది కూడా.

విపినుడు అరుణదా కాదు— కాని విపినుడు విపినుడే. పక్కా అడవిమనిషి! కాని చిత్రమైనప్పటికీ సత్యమేమంటే విపినుని విపినత్వాన్ని సులేఖ ప్రేమించింది. ప్రేమించి సుఖపడిందికూడా! హఠాత్తుగా ఈ అర్ధరాత్రిపూటను ఎప్పుడో మరిచిపోయిన అరుణదా జ్ఞాపకం వచ్చి ఈమె కంటివెంట నీరు కార్చి ఉంటుందా? గతించినదాని మీదికి సులేఖమనసు ఇంతగా పోయి ఉంటుందా?

ఒకవేళ పోయినా పోయిఉండవచ్చు. స్త్రీలమనస్సు అసలు చిత్రమైంది. వాళ్ల మనస్సు ఇంకా విచిత్రమైంది. వాళ్ల విషయంలో చప్పున ఏనిర్ణయానికీ రావటం మంచిది కాదని నాఉద్దేశం. వస్తుతః స్త్రీజాతివిషయమై ఒక నిర్ణీతాభిప్రాయం కలిగిఉండడం దుస్సాహసమైనదని. ఒకస్త్రీని చూసి పందొమ్మిదీ, ఇరవైసంవత్సరాలు ఉంటాయని అనుకున్నాను—తీరా విచారించి చూస్తే ముప్పయిఅయిదుఏళ్లు అని తేలింది. ఈ లెఖ్ఖప్రకారం ఒక అమ్మాయికి 25 ఏళ్లు ఉంటాయని అనుకున్నాను—కాని ఆమెకు 15 ఏళ్ల కంటే ఒక్కనిమిషంకూడా ఎక్కువ లేదని తేలింది!

కాబట్టి స్త్రీకి సంబంధించిన ఏవిషయంలోనూ ముందు తెలివితక్కువగా మన అభిప్రాయం బయట పెట్టటం మంచిదికాదు. ఎప్పుడూ మర్యాదగా, అతి తెలివిగా తప్పకపోతూ ఉండటం మంచిది. ఇదే నేను అనుభవంమీద గ్రహించింది— అంచేతనే సులేఖరోదనవిషయమై చప్పున నే నేమీ చెప్పను. ఎందుకంటే నా కేమీ తెలియదు కాబట్టి...అందుకనే ఈయేడుపుకు ఎన్ని రకాలకారణాలు ఉండవచ్చో అవి చెప్పతాను.

అర్ధరాత్రివేళ ఒకయువతి ఒంటరిగా గదిలో పడుకుని ఎడతెగకుండా ఏడుస్తూ ఉన్నది—ఇది డిటెక్టివ్ నవలలో మొదటి పరిచ్ఛేదానికి కథావస్తువు కూడా కావచ్చు. కాని నాకు నమ్మకంగా తెలుసు, అలాంటి దేమీ కాదని. ఈవిషయంలో పాఠకపాఠకులు నిశ్చింతగా ఉండవచ్చు. నాకు తెలిసినంతవరకు విపినుడూ, సులేఖా డిటెక్టివ్ నవలకు నాయకనాయికలుగా ఉంటానికి ఎంతమాత్రమూ పనికిరారు. అంచేత ఇది వదిలిపెడదాము.

అరుణదానుకూడా వదిలిపెడితే సులేఖ ఏడుపుకు ఇంకోకారణం ఉండవచ్చని నాకు తోస్తున్నది. కొన్నాళ్లకు పూర్వం సులేఖకు సంతానం కలిగింది. కాని రెండు నెల్లకు ముందు డిస్ట్రిగూ వచ్చి ఆపిల్లవాడు కాస్తే పోయాడు. బహుశా ఆపిల్లవాడు తలపుకువచ్చి సులేఖ మాతృహృదయం క్షుభపడుతూ ఉండవచ్చును— ఇందులో ఆశ్చర్య మేమీ లేదు! పిల్లవాడు చనిపోయిన రెండు రోజులవరకూ సులేఖకు మూర్ఛలు వస్తూఉన్నవని కూడా నేను నమ్మకంగా జాడతీసి కనుక్కున్నాను. చిరకాలము పోగట్టుకున్నదాన్ని క్షణకాలమైనా పొందాలనే వ్యాకులత కఠోరమైన మగవాళ్ల మనస్సుల్లో కూడా అప్పుడప్పుడూ కలుగుతూ ఉంటుంది. అతికోమలమైన మనస్సుగల స్త్రీలహృదయంలో ఇలాంటి కోరిక కలగడం విచిత్ర మేమీ కాదు— అస్వాభావికం అంతకన్నా కాదు. ఈ ఏడుపుకు కారణం పుత్రశోకం కావచ్చు! తప్పకుండా కావచ్చు!

కాని ఇంకో కారణంకూడా కావటానికి వీలున్నది. పుత్రశోకం సంగతి చెప్పిన తర్వాతి ఈ సంగతి చెప్పవలసిన్నందుకు చింతిస్తున్నాను. సులేఖ ఏడవటానికి ఈ తుచ్ఛకారణంకూడా ఒకకారణం కావచ్చు! కొద్దిరోజులనించి ఆపేట సినిమాహాల్లో ఒక చిత్రం చూపిస్తున్నారు. ఆ పేటలోవాళ్లంతా, మగవాళ్లూ ఆడవాళ్లూపోయి ఆ చిత్రం చూసి వచ్చారు— అంతా బాగా ఉన్నదని పొగడుతున్నారుకూడా. కాని విపిను డెంతో అరసికుడంటే-సులేఖ ఎంత బ్రతిమాలినా, బలవంతపెట్టినా ఆమెను ఆ చిత్రంమాడటానికి తీసుకుపోలేదు. శుద్ధమైనభావాలో వల్లకాదని చెప్పాడు. సులేఖకు బాగా వున్న ప్రతిదీ విపినుడికి కోపంతెప్పిస్తూ ఉంటుంది. ఈ విపినుడు చిత్రమైనవాడు!

కాసేపటిక్రితమే సినిమా 'లాస్ట్ షో' అయిపోయింది. సులేఖ పడకగది క్రిందినించే సినిమాకి పోయేదోవ. ప్రేక్షకులు కాసేపటిక్రితమే అల్లరిచేస్తూ మహాఉల్లాసంగా ఆ దోవనుపోయారు. బహుశా అది చూసినమీదటే సులేఖకు సినిమాదుఃఖం కలిగినా కలిగిఉండవచ్చు. కాని ఆమె ఒంటరిగా ఎందుకు ఉంది? విపినుడు ఏమయాడు!... అతను ఇక గత్యంతరం లేక రేపటి"షో" "స్టిల్" బుక్ చెయ్యను పోలేదుకదా?

పోయినా పోయి ఉండవచ్చు! తరుణి భార్యను శాంతపరచటానికి పురుషుడు ఏమి చేసినా చెయ్యవచ్చును. విపినుడూ ఆఖరికి మనిషే కదా! అదీకాక విపినుడు సులేఖను మనసారా ప్రేమించాడు... ఈ సంగతి నేను నన్ను క్షమించండి. సులేఖ ఏడవటానికి ఈ తుచ్ఛకారణంకూడా ఒకకారణం కావచ్చు! కొద్దిరోజులనించి ఆపేట సినిమాహాల్లో ఒక చిత్రం చూపిస్తున్నారు. ఆ పేటలోవాళ్లంతా, మగవాళ్లూ ఆడవాళ్లూపోయి ఆ చిత్రం చూసి వచ్చారు— అంతా బాగా ఉన్నదని పొగడుతున్నారుకూడా. కాని విపిను డెంతో అరసికుడంటే-సులేఖ ఎంత బ్రతిమాలినా, బలవంతపెట్టినా ఆమెను ఆ చిత్రంమాడటానికి తీసుకుపోలేదు. శుద్ధమైనభావాలో వల్లకాదని చెప్పాడు. సులేఖకు బాగా వున్న ప్రతిదీ విపినుడికి కోపంతెప్పిస్తూ ఉంటుంది. ఈ విపినుడు చిత్రమైనవాడు!

కాసేపటిక్రితమే సినిమా 'లాస్ట్ షో' అయిపోయింది. సులేఖ పడకగది క్రిందినించే సినిమాకి పోయేదోవ. ప్రేక్షకులు కాసేపటిక్రితమే అల్లరిచేస్తూ మహాఉల్లాసంగా ఆ దోవనుపోయారు. బహుశా అది చూసినమీదటే సులేఖకు సినిమాదుఃఖం కలిగినా కలిగిఉండవచ్చు. కాని ఆమె ఒంటరిగా ఎందుకు ఉంది? విపినుడు ఏమయాడు!... అతను ఇక గత్యంతరం లేక రేపటి"షో" "స్టిల్" బుక్ చెయ్యను పోలేదుకదా?

పోయినా పోయి ఉండవచ్చు! తరుణి భార్యను శాంతపరచటానికి పురుషుడు ఏమి చేసినా చెయ్యవచ్చును. విపినుడూ ఆఖరికి మనిషే కదా! అదీకాక విపినుడు సులేఖను మనసారా ప్రేమించాడు... ఈ సంగతి నేను నమ్మకంగా చెప్పగలను. ఎందుకంటే మేము- అంటే రచయితలము- ఎన్నో విషయాలు నమ్మకంగా తెలుసుకొని ఉంటాము. కాబట్టి ఈ ఏడుపు సినిమాకు సంబంధించింది అయినప్పటికీ ఆశ్చర్య మేమీ లేదు.

కాబట్టి అన్నీ సంభవమే! నిజంగా ఆలోచించినకొద్దికీ సులేఖరోదనానికి అన్నీ కారణాలే కావచ్చు నని నాకుతోస్తున్నది. ఇవ్వాళ్ల సాయంత్రమటుకు సాయంత్రం ఒక చీరె అంచుదగ్గర సులేఖకూ విపినుడికీ చాలా ఘర్షణ జరిగింది. పరుషంగా మాట్లాడే పురుషులు మామూలుగా ఏమిచేస్తారో విపినుడుకూడా అదే చేశాడు. నోరు పెట్టుకుని-అంటేఅరిచి-గెలిచాడు. మృదుభాషిణులైన స్త్రీలు మామూలుగా ఏ ఉపాయంతో గెలుస్తారో బహుశా సులేఖ అదేశా అవలంబిస్తున్న దనుకుంటూ—అంటే ఏడుస్తున్నది!

కారణం ఏదైనా కానీయండి- ఈ దృశ్యంమాత్రం నిస్సందేహంగా కరుణాకరమైనది! గంభీరమైన రాత్రి- ఆపైన మనోహారమైన వెన్నెల. ఈ కరుణరసానికి మరీ తోడ్పడుతున్నది. సహృదయులైన ఏ పాఠకుడుకానీ, పాఠికకానీ అది కరుణతమమైన దృశ్యే మన్నప్పటికీ నేను కాదనను. ఎందుకంటే సులేఖ యువతి. రాత్రి ఎంత గభీరమైనప్పటికీ, వెన్నెల ఎంత బాగా కాస్తున్నప్పటికీ-ఈ వేళకాని వేళను, ఒక పిల్లవాడు కానీ, ముసలమ్మ గానీ ఏడుస్తూ ఉంటే మనము ఏమాత్రమూ ద్రవించమని నమ్మకంగా చెప్పవచ్చును. పైగా విసుక్కుంటాము.

కాని సులేఖ యువతి. అంచేతనే నా మనస్సు ద్రవిస్తున్నది. పైగా సులేఖ ఏడుపుకు కారణం కనుక్కునేంతవరకూ నాకు స్వస్థత చిక్కడం లేదని కూడా నేను ఒప్పుకుంటున్నాను. అసలు అరుణదాను కలిసి చొకపొరుకావ్యంకూడా ఒకటి రాసి పారవేద్దా మనుకున్నాను. "ఎందుకు రాయకూడదూ? ఇలాంటి వెన్నెల రాత్రిలో, కిశోరావస్థలో ఎప్పుడో అరవిచ్చిన ప్రేమప్రసూనము, పూర్తిగా విచ్చకూడదా? అరుగో దూరాన పాలపిట్ట గొంతు చించుకుంటూ అరుస్తున్నది! ఎదురుగా ఉన్నతోటలో రేరాణి విచ్చింది.—ఎటు చూసినా వెన్నెల! ఇలాంటి దుర్లభమైన ఘడియలో అరుణదా తలపుకు రావడం అసంభవమా?- లేక అపరాధమా?" అని మనసులో అనుకున్నాను.

నా మనసులోని ఉపన్యాసాన్ని కట్టిపెట్టిస్తూ హఠాత్తుగా విపినుడు తలుపుతెరుచుకు వచ్చాడు. ముఖాన నిరాశా చిహ్నాలు. సినిమాటిక్కెట్లు దొరకకపోవచ్చు బహుశా! కాని, ఇదేమిటి?

"పంటినొప్పి తగ్గిందా?" అని అడిగాడు విపినుడు.

"ఊహుం! ఇంకా బివ్వుమని పీకుతున్నది."

"ఐతే ఈ పొట్లం తిను. డాక్టరుగారు రేపు పొద్దున వస్తానని చెప్పారు... ఏడ్చి ఏం లాభం! ఇది తింటే అదే తగ్గిపోతుంది. నామాట విని, తిను!"

వెన్నెలతరగ మందహాసం చేస్తున్నది.

చూశారా?—నేను చెప్పలా-అన్నీ సంభవమేనని.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

అక్టోబరు 8 మొదలు 14 వరకు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

గ్రహస్థితి

రవి, బుధులు (కన్య), కుజ, శుక్రులు (తుల), గురువు (సింహం), శని (మిథునం), చంద్రుడు (మిథున, కటక, సింహాల్లో),.

పట్టు, వస్త్రి జారిల్లా, నూలు, వస్త్రాలు

జారిల్లా స్పెక్యులేషన్ ప్రోత్సాహకరము కాదు. నూలూ, వస్త్రాలూ క్రయవిక్రయముకూడా మందంగానే యుంటవి.

వెండి – బంగారాలు

బంగారు స్వల్ప వారతో చలామణీ నిలిచియుంటుంది. వెండి 9 కొనడం లాభకరం. క్రమేణా చలామణీ హెచ్చుకుంది.

వాటాలు

చలామణీ 9-10 లో ప్రోత్సాహంపొంది 11 నుండి క్రమేణా చలామణీ తగ్గుతుంది.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్టుధాన్యములు నిలిచియుంటవి. పప్పులు కొని దాచుకోవడం ఉత్తమం. క్రమేణా కసాలా హెచ్చుతుంది. వేరుశనగలూ, ఆవిసె, ఆముదమూ (కూనెదినుసులు) క్రమేణా ధర తగ్గే సూచనలే యున్నవి. మసాలావస్తువులు నిలిచియుంటవి.

ముహూర్తములు

9 సోమ. పునర్వసు క్రొత్త వస్త్రములు ధరించుటకూ, వ్యవసాయ ప్రారంభానికీ, ఔషధసేవకూ అనుకూలం.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో కార్యక్రమం 9 తర్వాత అనుకున్నట్లు సాగదు. కుటుంబ, ఆర్థికపరిస్థితులకూడా వెనుకబడుతవి. ప్రయాణం 10, 11 ల్లో శ్రమతో కాని సాగదు. ఉద్యోగ నౌకరీలు యథాతథంగా ఉంటవి. కాని పై అధికారులకు మీ పలుకూ నచ్చడం చేత అభిమానం సంపాదిస్తారు. వ్యాపార స్పెక్యులేషన్‌లలో జాగ్రత్త అవసరం, సారస్వతయత్నం, ముఖ్యమైన వ్రాతలూ ఆపడం మంచిది.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 2 పాదాలు)

ఈ వారంలో శ్రమకోర్చియైనా ముఖ్య కార్యక్రమాన్ని 11 సాయంత్రానికి ముగించడం మంచిది. ప్రయాణం వారాంతంలో లాభకరం. నూతనయత్నం, పరిష్కారాలూ, కోర్టు వ్యవహార రాజీలూ 10, 11 ల్లో మంచిఫలితం ఇవ్వగలవు. వ్యాపారంలో అత్యంతం జాగ్రత్తఅవసరం అని కుజపీడనం సూచిస్తుంది. కుటుంబంలో భార్యాబిడ్డల ఆరోగ్యం ప్రోత్సాహకరం కాదు 11 శుభవార్త. 13 శ్రమ, యత్న భంగం.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 10-11 లలో తప్ప మీ ముఖ్యకార్యక్రమం నిర్విఘ్నంగా నెరవేరుతుంది. కుటుంబంలో అనారోగ్యపరిస్థితులు చక్కబడుతవి. ప్రయాణపరిష్కారాలూ, ముఖ్యమైనవ్రాతలూ, సారస్వతయత్నం ప్రస్తుతం ఆపండి. ఆర్థికవత్తిడి కొంతతగులుతుంది కాని సర్దుకోలుపడతారు. వారాంతంలో శుభవార్త, ప్రయత్నలాభం.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో 10-11 లలో తప్ప వృత్తి ఉద్యమాలు అంత అనుకూలంగా నడిచే సూచనలు లేవు. చతుర్థపంచమాధిపతుల స్థితి సుఖభంగానికి కారణం కావచ్చు. ప్రయాణ పరిష్కారాలు, సారస్వతప్రయత్నం, వ్రాతలూ 11 లోపుగా ముగించండి. 13-14 ఆరోగ్యభంగం. 10 శుభవార్త.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో 11 వరకూ మీవృత్తివ్యాపార ఉద్యమాల్లో అడుగడుక్కూ ఆటంకాలూ, కాలయాపనా కలుగుతుంది. వారాంతంలో నూతనయత్నం, వ్రాతలూ, పరిష్కారాలూ అనుకూలం అవుతవి. ఇరుగుపొరుగులవల్ల మనోజుగుప్సకు కారణాలు కలుగవచ్చు. క్రొత్తపెట్టుబడులతో వ్యాపారాలు ఆపడం మంచిది.

కన్య (ఉత్తర. 2, 3, 4 పాదాలు. హస్త. చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలోకూడా మీగ్రహస్థితి అంతే ప్రోత్సాహకరం కాదు. వ్యయం లోగురువూ, ద్వితీయంలో కుజుడూ ప్రయత్నభంగం కలిగిస్తారు. ప్రయాణం, వ్రాతలూ, నూతన యత్నం, 11 వరకు మంచిఫలితం ఇవ్వగలవు. బిడ్డలకు ఆరోగ్యం తగ్గడానికీ, మనస్సులో ఆలోచనలవల్ల భారం హెచ్చడానికీ వీలుంది.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి. విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 8-9 ల్లో మనస్తాపంవల్లా, కుటుంబ సమాజకార్యాలకు తీరికలేకా కార్యక్రమం కొంతవెనుకపడినా వారాంతంలోపుగా ముగించగలుగుతారు. ద్వితీయాలగ్నాధిపతుల లగ్నసితివల్ల గగన పౌధాలు నిర్మించడం, అపూర్వ స్వప్నదర్శనం కలిగిస్తుంది. ప్రయాణం, సారస్వతయత్నం 12, 13, 14 ల్లో లాభకరం. మిత్రులవల్ల ఆనందం కలుగుతుంది.

వృశ్చికం (విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో లగ్నాధిపతి వ్యయాధిపతితో చేరి వ్యయంలోఉన్నా ఆరోగ్య, కుటుంబ, ఆర్థికపరిస్థితుల్లో స్వల్ప అనుకూల మార్పులు కలుగుతవి. 11 వరకూ వృత్తిఉద్యమాల్లో శ్రద్ధగుండడం. శ్రమలోకాని కార్యక్రమం నడువదు. 12, 13, 14 ల్లో శ్రమకలిగినా ఫలితం అందుతుంది. ప్రయాణపరిష్కారాలూ, వ్రాతలూ లాభకరం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో గ్రహబలం అనుకూలంగా ఉన్నా మీ ఊహలను కార్యక్రమంలో ఉంచడానికి సాహసించలేరు. ఆర్థికంగా కొంతవత్తిడితగలడం, ప్రయాణంవల్ల శ్రమా, స్పెక్యులేషనులో పొరపాట్లూ కలుగవచ్చు. నమ్మిన మిత్రులవల్ల కొంత గౌరవభంగం కలుగవచ్చు. విలాసవిహారాలకు వృథాఖర్చులు చేస్తారు.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2, పాదాలు.)

ఈవారంలో వృత్తి, ఉద్యోగ, ఉద్యమాలు అంత ప్రోత్సాహకరంగా నడిచే సూచనలు లేవు. శ్రమపడియైనా కార్యక్రమం 12 లోపలనే ముగించడం అవసరం. ప్రయాణం, వ్రాతలూ, రాజీవ్యవహారాలూ 10, 11 ల్లో మంచిఫలితం ఇవ్వగలవు. 8, 9 స్పెక్యులేషన్‌లోలికి పోవద్దు. 10 శుభవార్త, 13 ఆరోగ్యభంగం.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు.)

ఈవారంలో 8, 9 లలోతప్ప మీ ముఖ్య కార్యక్రమం నిర్విఘ్నంగా సాగిపోతుంది. ఆరోగ్య, ఆర్థికపరిస్థితులు క్రమేణా ప్రోత్సాహకరంగా ఉంటవి. ప్రయాణపరిష్కారాలూ, కోర్టువ్యవహారరాజీలూ 10 నుండి మంచిఫలితం ఇవ్వగలవు. గొప్పవారి సందర్శనం కలుగవచ్చు. వారాంతంలో శుభవార్త.

మీనం (పూర్వాభాద్ర, 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో 11 వరకూ శ్రమా, పట్టుదలా చూపంజే కార్యక్రమం అనుకున్నట్లు సాగదు. శని దశమదృష్టి మీమనోధైర్యాన్నే పరీక్షించేలోజు లివి వ్యాపారాదుల్లో స్పెక్యులేషనులో ప్రవేశించడం మంచిదికాదు. నమ్మినమిత్రులు చాటుగా మీ అభివృద్ధి ప్రయత్నాలకు భంగం కలిగిస్తారు. ప్రయాణం ఆపండి. పరిష్కారాలూ, నూతన యత్నం 12, 13, 14 ల్లో లాభకరం.

అన్నిదగ్గులు ఉబ్బసమునకు ఆయాసమునకు
కాశీర్
దివ్యమైనది
గిరిజా కంపెనీ, రాజమండ్రి.

లక్ష్మీ బ్రాండు (అత్తరు)
భ్రమ అయ్యిలా అన్ని నొప్పులను శీఘ్రముగ పోగొట్టును
అమర్ చంద్ శోబాచంద, P. T. Madras

బహిష్టు నిలిచి పోయిన డా॥ ఖాన్ గారి "త్రి నాట్" మాత్రలతో తప్పక బహిష్టు సక్రమముగా అగును. నిరపాయకరమైనది. సీసా ఖరీదు రు 5-8-0
వైద్యసలహాకు వ్రాయుడు
B. C. SERVICE 42 (A. P.) Church gate Street, Fort, Bombay (T, No, 21343)

నరములపటుత్వమునకు మెహతాకంపెనీవారి
భాస్వర తైలము
(పైపూతకు)
కరీరములో ఏభాగమునందున్న నొప్పులనైనను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును.
K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
250 China Bazar, MADRAS

హెచ్చరిక! హెచ్చరిక!!

ఇందువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిచోట్లయందును మా ఏజంట్లవల్ల అమ్మబడుచున్నవి. ఈప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కోర్వలేక, కొందరు యితరమందులను, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు. అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకేటిపైనను, బుడ్లపైనను పైన కనుబరచిన "ధన్వంతరి"మార్కు" ముద్రను, యుండుట చూచిన ఎంతమాత్రము మోసముండదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిచోట్లయందును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్క్స్

మద్రాసు ఏజంట్లు: దామోదర్ & కంపెని, 113, సైయప్పనాయకన్ వీధి, పి.టి

వీరరత్న (నెం. 2) తైలము

దీనిని జననేంద్రియమునైన రుద్దినయెడల, దాల్యమునందలి, అనేక దురభ్యాసముల వలనను జననేంద్రియము దార్ఢ్యము తప్పి బలహీనమైపోవుట, దీనివలన వీర్యము నరముల దౌర్బల్యము, నపుంసకత్వము, మొదలయినవాటిని శీఘ్రముగా నివారించి, నరములకు బలమును కలిగించి సంసారమున ఉత్సాహ మొసగును, వేయి మందులవలన లాభమే మి ఉపయోగమే నిజమయిన దృష్టాంతము, దీనివలన గాయములు, పుండ్లు ఏర్పడవు.

వెల సీసా 1-3 రూ, 1-8-0. పోస్టేజి వేరు.

వీరరత్న ఫార్మసీ, 20, గైనీబజారు, న్యూమార్కెట్, బెంగుళూరు సిటీ.

TONSO - CURE (Regd.)
(ఆపరేషన్ అవసరములేదు.)

కళ్లగ్రంథులు అనువ్యాధి యీకాలములో తరుచుగా పుట్టుచున్నది. దీనికి అనవసరముగా ఆపరేషన్ చేయించి దేహారోగ్యమును పాడుచేసుకొనుచున్నారు. టాన్సిల్సు అనునవి మనశరీరములోనుండు రక్తమునందుగల అపరిశుద్ధ పదార్థమును శుభ్రపరచుటకున్నూ, బయటనుండి పాడుపదార్థములు లోనికి చొరకుండ ఛేయుటకును ఏర్పడిన అత్యావశ్యకమైన గ్రంథులు. ఆగ్రంథులు మనశరీరములోనుండు అనారోగ్యములవలన వృద్ధిచెందును. వానిని కోసివేయక ఎట్టికారణములచే నవి వృద్ధిచెందినవో అట్టివ్యాధికి ఔషధము వాడిన వృద్ధిచెందిన టాన్సిల్సుతగ్గి, వాని వలన కలిగిన యితరవ్యాధులనుకూడ నిస్సంశయముగా మాన్పి పుష్టినిచ్చును. పేరుకు వేలుపుదర్చి యోగ్యతాపత్రికలు పొందియున్నాము. అనేకమంది డాక్టర్లచే వాడబడుచున్నది.

వివరములకు నేడే వ్రాయుడు. వాడువిధానము సీసాపై నుండును.

శ్రీ చెన్నకేశవ ఆయుర్వేదఫార్మశీ, రాబర్టుసన్ పేట, మచిలీపట్నం.

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు దొరుకుచోటు.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి స్టాంపులు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీస్టాంపుల కవరుసహా పంపుటకు రు1/12/- నవగ్రహ వశీకరణయంత్రము రు. 3-8 0 లు. పండిత సేవాని సోమేశం శర్మ, కాకినాడ.

రు 4 లకు గడియారం ఇతరవస్తువులు

పుష్పరాజ్ హెయిర్ ఆయిల్ 4 బుడ్డు రు 4/- కు కానేవారికి వుచితంగా ఒక మెడగొలుసు, 5 నంబరు గ్యారంటీ జేబుదడియారం లేక చిన్నసైజు పొగడైన టిక్‌టాయ్ రిస్టువాచి. 1 టార్చిలైటు, 1 స్టేప్లరజర్ జేబు, 1 బ్రష్, 4 షర్టుగుండీలు, 1 రబ్బనంచి, 1 దేశరుమాలు, 1 నబ్బు, 1 స్టేపిపిన్, 1 కలము, 1 పెన్సిల్, 1 అత్తరుబుడ్డి యివ్వబడును. ప్యాకింగు పోస్టేజి 12 అణాలు. కాబులు ఇంగ్లీషులో వ్రాయాలి.

UNIVERSAL WATCH CO.,
103, Hari Ghosh Street, Calcutta

సాహిత్యంలో ఔచిత్యం

(2-వ పేజీ తరువాయి)

ఫలంలో ఔచిత్యము దేశకాలాల సంస్కృతిపై ఆధారపడి ఉంటుంది. కాని ఇంతమాత్రంచే సాహిత్యంలో సార్వజనీనత నశించిపోతున్నదని యెంచరాదు. దేశచరిత్రకు, సారస్వతచరిత్రకు అవినాభావసంబంధమున్నది. మహాకవి ఫక్త్ర మహాగానం చేయడు. తనకాలంలో కేంద్రీకరించిన శక్తులూనార్చే కల్లోలమును గమనించి యుక్తమార్గము నన్వేషిస్తాడు. కాలిదాస రచనలను గమనిస్తే జాతీయత, స్వాతంత్ర్యము, వైదికమతావలంబనము మొదలైన విషయాలతో బయలుదేరిన శుంగవంశీయుల పాలన, యవనులపరాజయము మొదలగువిషయాలు ధ్వనింపబడుటమే కాక, వ్యక్తులలో ఈ భావాలిప్పటికీ ఉద్బోధింపబడుతున్నవి. భారవికావ్యంలో శక కుషాణులపాలనకు లొంగిపోయి, దాన్యశృంఖలాలలో ఉన్న భారతదేశముద్బోధింపబడుతున్నది. విశాఖదత్తుని నాటకంలో ఐకమత్యము ఇతివృత్తము. హర్షునినాటకాలలో చీలిపోతూ, పేర్వేరుగా పరిణమించే బౌద్ధవైదిక సంస్కృతుల సమ్మేళన కనబడుతున్నది. ఈ విధంగా మహాకవులు తమ దేశకాలాల నతిక్రమించకుండా, సార్వజనీనభావాలను స్వీకరించి మహాకావ్యాల నల్లినారు.

తర్వాత గమనించవలసినది రూపంలోని ఔచిత్యము. రూపమంటే ఛందస్సు, అక్షరముల హ్రస్వదీర్ఘాలు, భావానుగుణ్యము మొదలైన వన్నీ సమన్వయింపబడగలవు. ఇవేవీ భావంకంటే వేరుచేయబడదగినవి కావు. ఉదాహరణ లీఔచిత్యమును స్పష్టం చేయగలవు. రతివిలాపము, అజవిలాపము ఏకయోగివృత్తంలో ఉన్నవి. భావమే విరోగము. ఛందస్సుకూడా అంతే. మేఘదూతంలో వృత్తం మందాక్రాంత. భరతనాట్యశాస్త్రంలో ఈపేరు కనబడదు. దీనిని శ్రీధరావృత్త మని భరతుని నామకరణము. కాని మందాక్రాంత అనటమే యుక్తము. శ్రేయసినిగూర్చిన దౌత్యకృత్యంలో మందత్వము, ఆక్రాంతత్వము సువ్యక్తాలు. ఆచార్యశంకరుల రచన అనబడే సౌందర్యలహరిలో శిఖరిణి కనబడుతుంది. ఇచట ఔచిత్యం పేరుగా చెప్పనక్కర లేదు. మోరోపంత్ వ్రాసిన కేకావలిలో పృథ్వీవృత్తం కలదని గ్రంథ. ఇతనిని మయూరకవి అనేవారట. అందుకనే కేకావలి వ్రాసినాడు. ఇంకా వసంతతిలకా, ప్రహర్షిణి మొదలైన వృత్తాలు అందలి భావములను సూచించేవే. మొదటినుంచీ ఛందస్సు భావమును ధ్వనింపజేసే సాధనంగానే పూర్వులు గ్రహించారు.

ఈ రూపౌచిత్యంలోనే శబ్దౌచిత్యం మొదలైనవి అంతర్భవిస్తాయి.

నవయౌవనము

ఋతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసినీయుక్తసేవనమందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లకాలము దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు.1/4- మదనమంజరిఫార్మసీ, 184, చైనాబజారు, మద్రాసు.
ఏలూరు:—రాజస్ మెడికల్ స్టోర్సు,
రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కం., సెయింట్‌కోట్టు.
పొలాల్లు:—దాంతే ట్రేడింగు కంపెని.
పోనూరు:—శక్తి మెడికల్ ఎంపోరియము.
బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రోలువారు.
తిరువరి:—త్రివింగ్ మెడికల్ స్టోర్సు, గాంధిరోడ్.
ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

కర్పాశము బలవర్ధకౌషధము

సుందరిసతి (రిజిస్టర్డు)

స్త్రీల సమస్త వ్యాధుల కిది దివ్యౌషధము. ఋతుదోషములు, ఋతుసమయమునబాధ, నడుమునొప్పి, పొత్తికడుపునొప్పి, కణతలనొప్పి, ఋతుస్రావమున అనారోగ్యకరమగు రంగు, వైల ఎక్కువగా యగుట మున్నగునవన్నియు నుండి పతి సేవించిన నిర్మూలమగును. సీసా ఖరీదు రు. 1-4-0. 8 సీసాల ఖరీదు రు. 7-0-0. కమీషను లందరికిన్ను దొరకును మదరాసులో దాదా అండ్ కంపెనీ, అప్పా అండ్ కంపెనీలలో దొరకును.

DAVE CHEMICAL WORKS, Kalbadevi, BOMBAY 2

బ్రిటానియా డైమండ్ కంపెనీ

రంగూన్ కమలములు రయారింపువారు. తిరుచినాపల్లి. ప్రస్తుత నిర్ణీత ధరలు.

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్‌ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	రంగూన్ పడుపు	పైకి
3	రు.140	రు.130	123	80	
4.4½	125	115	108	65	
5.6	100	90	83	55	5-6 75
7.8	90	80	73	50	7-10 65
9.10	80	70	63	45	11-20 50
11.15	70	60	53	40	
16.25	65	55	48	38	పుడపు
26.35	55	45	38	35	సైజు
36.50	50	40	33	30	క్వా॥ 4/8/-

శతఘడ్యాదికాదివేహ్యము & లోహభస్మకసిందూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భుజంగరావైద్యశాల,
తాళ్లరేవు, తూర్పు గోదావరి.

జయదేవుడు - గీతగోవిందం

శ్రీ నిర్వికల్పానందస్వామి

క్రీ. శ. 1169 నుంచి 1200 వఱకు వంగదేశమును పాలించిన శ్రీ లక్ష్మణసేనుని ఆస్థానమున ధోయీ, ఉమాపతిధరుడు, గోవర్ధనుడు, శరణుడు, జయదేవుడు అనుకవు లెదుగు రుండిరి. గోవర్ధనుడు ఆర్యాసప్తశతీకవయితగను, జయదేవుడు గీతగోవిందకర్తగను నేటికిని సంస్మరింపబడుచున్నారు.

జయదేవుడు జన్మించినది కేందులీ (కేందుబిల్వము) అను గ్రామమున. ఇది వీరభూమిల్లాలో అజయానదీతీరమున నున్నది. నేటికిని ప్రతిమాఘమాసమునను జయదేవుని స్మృతి నుద్దేశించి ఒక ఉత్సవము జరుగుచున్నది.

పద్మావతి

జయదేవుని తండ్రిపేరు భోజదేవుడు, తల్లిపేరు వామాదేవి. భార్యపేరు రోహిణి. పద్మావతి యను రమణి నృత్యమొనర్చునప్పుడు, ఆగతి ననుసరించి తాళము వేయగల దక్షత జయదేవుని కుండెను. 'గీతగోవిందము' పరాశరాదులను మిత్రుల కర్పింపజకినది.

దేవదాసి

పద్మావతి జయదేవునిభార్య యని 'సేక్షుశోదయా' యను గ్రంథము తెల్పుచున్నది. పద్మావతి జగన్నాథమందిరమందలి దేవదాసి యని మఱికొందఱు.

సంగీత బలం

ఒకప్పుడు వూధణమిశ్రుడను సంగీతవేత్త లక్షణసేనుని ఆస్థానమునకు వచ్చి 'పటమంజరీరాగము నాలపించి, అన్నటనున్న వృక్షపత్రములను రాల్చి, అందఱికిని విస్మయము గూర్చెనట. పద్మావతి గాంధారరాగము నాలపించి, నదీతరంగములను లేవదీసి ఒడ్డుననున్న పశువులను నదీగర్భమునకు ఈడ్చుకొనిపోయెనని యును, జయదేవుడు వసంతరాగము నాలపించి పత్రశూన్యమైన వృక్షమును చిగుర్పచేసెననియు కథ.

దేహిపద పల్లవముదారం

జయదేవు డొకప్పుడు దొంగలబారిబడ వారు హస్తపాదములను ఖండించి, సర్వస్వమును గైకొనిరి. కాని, దైవమహిమవలన మరల జయదేవుడు పూర్ణాంగత్వము నందెను. జయదేవుడు మరణించెనను మిథ్యావార్తను విని పద్మావతి ఆత్మహత్యనొనర్చుకొనెనట. 'దేహి పదపల్లవ ముదారమ్' అను వాక్యమును వ్రాయుటకు సందేహించుచుండగ శ్రీకృష్ణుడే జయదేవుని రూపమును ధరించి, జయదేవుడులేనిసమయమున ఆతనిగృహమున ప్రవేశించి ఆవాక్యమును లిఖించిపోయెనట - ఇట్టివే యనుపెక్కుకథలు జయదేవునిగుఱించి లభించుచున్నవి.

ప్రాకృత వృత్తచ్ఛాయలు

కథల కేమిగాని, నాటినుండి నేటివఱకు జయదేవుని గీతగోవింద మాకర్షించినంతగా, మఱి ఏగ్రంథమును భారతదేశమును ఆకర్షింపజాలకపోయినది. గీతగోవిందపదములను చిన్న గ్రామముగాని, ఆపదములతో ప్రతిధ్వనితముగాని విస్తృతమయముగాని భారతదేశమున లేనేలేదు. ఈగ్రంథ మంతగా ప్రచారితమగుటకు కారణము, ప్రాకృత వృత్తచ్ఛాయలను జయదేవు డనుసరించుటయే ముఖ్యకారణ మని పండితులు చెప్పుచున్నారు.

ఈగీతగోవిందమునకు ఇంతవఱకు సుమారు 38 వ్యాఖ్యలు సంస్కృతములో లభించుచున్నవి. 13కావ్యము లీఫక్కిలోనే నడచుచున్నవి దొరకినవి.

అప్రాకృతమగు ఈశ్వరానందం

ఈ గీతగోవిందమును చాలమంది శృంగారపర మనుకొందురు. శ్రీ చైతన్యదేవుడు రాత్రిందివము ఈగీతములను పాడుచు, బాహ్యమును విస్మరించుచుండెడువాడు. నేటికిని వైష్ణవపదగాయకులు వంగదేశమున గానము నారంభించునప్పుడు, స్నానమొనర్చి పట్టుబట్టలు గట్టుకొని, తిలకము దిద్దుకొని, జయదేవునకు ప్రణామ మొనర్తురు. కనుక, జయదేవుడు అప్రాకృతమగు ఈశ్వరానందమును, మనుష్యభాషలో వెలువరించినాడే కాని, శృంగారమును తలచలేదని ఊహ్యము.

కోమలవర్ణాలు

రసమున్నగు కర్కశేతరవర్ణములను లోపింపజేసి, లనమప్రభృతులగు కోమలవర్ణములనే జయదేవు డెక్కుడుగ వాడినాడు.

'అమల - కమల - దలలోచన - భవమోచన'
'త్రిభువన - భువన - భవన - నిదాన'
'అతిశుల - సంకుల - కుసుమ-సమూహ-నిరాకుల - బకుల - కలాపే'
'మగ్ధ మదన - మదన - మరోజం'
'కోకిల - కలరవ - కూజిత'
'చరణ - రణిత - మణినూపురయా పరిపూరితే - సుర - వితానం'
'నయన - నలినమివ - విదలి తనాలం'
'వసతి - విపిన - వితానే ... విలపతి - తవ నామ'
'మధుర - మధు - యామినీ'
'త్వమసి - మమ - భూషణం'

మున్నగు కీర్తనలు ఇందులకు సాక్ష్యమిచ్చుచున్నవి. జయదేవుడు శ్రీ రాధాకృష్ణ పాదసేవలలో నిమగ్నుడై ఈ గానములను రచించుటవలన, తద్భక్తియుతులకు నేటికిని ఇవి, ఉద్దీపకములుగ నున్నవి.

జయదేవుని సాధన

శ్రీ జయదేవుడు ఐశ్వర్యమూర్తియై ఎచ్చటనో వియన్మండలమున దాగి, ప్రపంచచక్రమును అవ్యాహతముగ త్రిప్పుచున్న, శ్రీ కృష్ణుని గోష్ఠికాపాదకమలమున గూర్చుండచేసినాడు. కేవలము భయనుతో సమ్మతముతో సర్వ ఈశ్వరార్పణ సర్వకుశలమనుకొనెడు. ఆ పరదేవత శిలమూర్తియగు మనసంకి తాడనములను పొందినచో, సఖ్యుడై చెవిలో రహస్యము చెప్పినచో, మనలో నొకడై మన హృదయముల నధిష్ఠించుడైనచో ఎట్టి తృప్తి, ఎట్టి ఆనందము! ఇట్లు దేవతను మర్త్యునకు దింప జయదేవుడు సమకట్టి, సాధించినాడు.

అనువాదాలు

సర్ విలియమ్ జోన్సు, ఎడ్విన్ ఆర్నాల్డ్‌లు గీతగోవిందమును ఆంగ్లములోనికి అనువదించినారు. లాసన్ ల్యాటిన్‌లోనికిని, రుకార్ట్ జర్మనుభాషలోనికిని అనువదించినారు. పార్సీ, అరబిక్ భాషలలో ఎన్నడో అనువాదములు వెలసినవి. భారతదేశ రాష్ట్రీయ భాషలలో అనువాదము లేని భాషయే లేదని చెప్పవచ్చును.

దక్షిణాఫ్రికాభారతీయులవిద్య

శిస్తు చెల్లించడంలో భేదమేమీ లేదు కానీ తత్ఫలితమును పొందడంలో యూరపియనులు కాని వారిది అధోగతే

శ్రీ ఎం. ఏ. జాడ్‌వట్

దక్షిణాఫ్రికాలోని విద్యాపద్ధతిని ప్రాంతీయ ప్రభుత్వమే చలాయిస్తుంది ప్రతి ప్రాంతంలోనూ. కాని కేంద్రప్రభుత్వం వారు స్కూలుకుపోయే ప్రతి యూరపియను బాలునకు 16 పౌనుల చొప్పుననూ, యూరపియనుకానిబాలునకు 5/5 పౌనుల చొప్పుననూ సహాయం చేస్తూవుంటారు. ఇండియనులు ఈ రెండోవర్గానికి చెందినవారే కాని ఆఫ్రికనులగాదు; ఆఫ్రికనుల విద్యావ్యయములు ఆజాతికి ప్రత్యేకించబడిన పన్నుల ద్వారా భరిస్తారు.

నేనెక్కడ ముఖ్యంగా నేటాలుప్రాంతంలోని విద్యావిషయమై యే చెబుతున్నాను. ఎందుకంటే అక్కడే ఇండియనులు బహుసంఖ్యాకులుగావున్నారు. ఇంచుమించుగా 60,000 మంది ఇండియను బాలకులున్నారు. అక్కడ స్కూలుకుపోయే యీడువాళ్ళు. అంటే 6 మొదలు 16 ఏళ్లలోపువారు. ఇటీవలి లెక్కల ప్రకారం ఈ (60,000 మంది) బాలకులలోనూ 50 % వంతులుమాత్రమే స్కూలుకు బోతున్నారు. 25,000 మంది విద్యాహీనులుగనే పెరుగుతున్నారు. ఈ పై చెప్పిన 50% వారైనా అందఱూ సమగ్రంగా విద్యను పొందుతారని అనుకోడానికి వీల్లు లేదు, వారిలో అనేకమంది ప్రథమాశ్రమంలోనే చదువు మానుకొంటారు అనేక కారణాలవల్ల. అందులో ముఖ్యమైనది తలిదండ్రుల అసమర్థత (పేదవారు కావడంచేత). స్త్రీవిద్య ఇంకా మరింత గుంటపూలు పూస్తూవుంది. 2700 8000 వరకూ వుంటారు స్కూల్లో చదివే బాలికలు. వీరిలో అనేకులు ఉన్నత విద్యకు పోనేపోరు.

నేటాలు పరిపాలనము ఇండియను విద్యావిషయంలో ఎట్లా ఆటలాడుతూ ఉంటుందో వినదగినది. ఇండియను బాలుర నిమిత్తం కేంద్ర ప్రభుత్వంవారిచ్చే ఆ సహాయకధనము అందునిమిత్తమే వాడబడుతూవుందని తలపగూడదు. రెండు వర్ణాలవారికీ ఇచ్చే సబ్సిడీ ధనమునంతేనూ వేరువేరుగా గాక ఒకేఫండులోచెట్టి ఇండియనుల విద్యకోసం చేయవలసినదానికంటే తక్కువఖర్చునే చేస్తుంటారు. అనగా ఇండియను కరదాత (Tax-payer) అతి భారమైన యూరపియను విద్యకోసం పన్ను చెల్లిస్తున్నాడన్నమాట.

డబ్బుఖర్చులేకుండా ప్రాథమికవిద్యను ఎన్ని సంవత్సరాలుగానో పొందుతున్నారు యూరపియను బాలురు బంధనపూర్వకంగా. కాని ఇండియను బాలుర కీ సౌకర్యము ఇటీవలనే లభించింది బ్రూంకమామను రిపోర్టు ఫలితంగా. ఈ వ్యయరహితవిద్యకు ఆరోతరగతివరకూ అభ్యసించడానికి ఇంకో ఆయిదు సంవత్సరాలు పడుతుంది. 127 ఇండియను స్కూల్లలోనూ 17 మాత్రమే గవర్నమెంటు కంట్రోలుక్రిందవున్నవి. తక్కిన 110 గవర్నమెంటుసహాయం పొందేవి మాత్రమే. ఇవన్నీ ముఖ్యంగా ఇండియనులవల్లనే సాగుతున్నాయి. మెట్రిక్యులేషను తరగతివరకు విద్యను ప్రసాదించే సెకండరీ కాలేజీ వక్కటే శాస్త్రికాలేజీ. దానిని ఇండియనులు ధనము పోగుచేసి స్థాపించి ప్రభుత్వానికి అర్పించారు.

సాంకేతిక విద్య

ఇండియనులకు సాంకేతికవిద్య నిచ్చే సంస్థ యేదీ లేదు. కాని సాంకేతికవిద్యా కమిటీమాత్రం వొకటుంది. అదే వ్యాపారిక విషయములను బోధించడానికి క్లాసుల నడపుతూ ప్రాథమిక విద్య లేనివాళ్లకు కూడా చదువు నేర్పుతూవుంది; ఆ వ్యాపారిక క్లాసుల పని అయిన తరువాత. దానశీలుడైన షుహమ్మదు సుల్తాను అను ఇండియను 17000 పౌనులను అర్పించాడు సర్వాంగీణమైన సాంకేతిక విద్యాకళాశాల నొకదానిని నిర్మించేటందుకుగాను, గవర్నమెంటుకూడా అంతే మొత్తం ఇచ్చే పరతుమీద. ఈమరణకు గవర్నమెంటువారయితే ఒప్పుకొన్నారు. కాని ఆ బిల్లును మునిసిపాల్టీ వారు ఈ అవశ్యకమైన సంస్థాభవననిర్మాణానికి సహకరించాలని తీర్మానించబడెను.

ఆరుఎకరాలనేలను ఇవ్వడానికి సమ్మతించారుకారు. అక్కడవున్న బొటానికలు తోటను పెంపొందించడమే ఇంతకన్న ఉత్తమమైన కార్యమని భావించారువారు. ఇదేమాదిరి 30,000 పౌనుల వ్యయంతో కట్టించనెంచిన మరొక బోర్డింగు, లాడ్జింగుభవన నిర్మాణ కార్యాన్నిగూడా అడగద్రొక్కి వుంచవలసివచ్చింది మునిసిపాల్టీవారి ఈతలబిరుసు తనంచేత. ఈ మునిసిపాల్టీకి పన్నులిచ్చేవారుది ఇండియనులే బహుసంఖ్యాకులు.

యూనివర్సిటీలు

ఇక యూనివర్సిటీ విద్యావిషయం: నేటాలు యూనివర్సిటీ కాలేజీ వారాంతములందు మేట్రిక్యులేషను అనంతర విద్యను బోధిస్తూనే వుంది. కాని ఇక్కడా వర్ణపతి బంధకమే (Colour-bar) అడ్డుతగిలేది ఆక్లాసులకు విద్యార్థులు చాలామంది పోతూవుంటారు, కాని జరిగేపని అసంతృప్తికరం.

ఇక ఉపాధ్యాయుల ట్రెయినింగువిషయంలో ఎంతతక్కువ చెబితే అంతమంచిది ఉపాధ్యాయులు ట్రెయినింగు క్లాసులకు పోతూనేవుంటారు. అయినప్పటికీ పోర్టు హేరువందున్న ట్రెయినింగుకాలేజికిపోయి తీరాలినిర్బంధంగా. కాని అక్కడికి చాలామంది పోలేరు ఆర్థికలోపంవల్ల. దక్షిణాఫ్రికావిద్యావిధానవిషయంలో వర్ణప్రతిబంధకద్వేషం ఇండియనులను ఎటూ తంటాలు పెడతున్నదో చదువరులు తెలుసుకోడానికి స్థూలదృష్ట్యా చెప్పిన ఈనాల్గుముక్కలూ చాలు. శిస్తుచెల్లించడంలో భేదమేమీ లేదు, కాని తత్ఫలమును పొందడంలో యూరపియనులు కానివారిది అధోగతే. ఇక వర్ణాక్యులరు స్కూల్లవిషయం: వేరు వేరు సంఘాలు చందాలూ వగైరాలూ వేసుకొని ధనం పోగుచేసుకొని వారివారి భాషలస్కూల్లను స్థాపించుకోవడమూ, నిర్వహించుకోవటమూ

(డానినుంచి)

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 7:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగుల) క్రొత్తరకం మెషినపప్పు టిలో ఆపిసువెం 54-4-0. 57-8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1 కి టెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సుతో సహా 140 0-0 పెంకాయ నూనె 38 పౌను గలడబ్బా 1 కి 18-2-9 కొబ్బరికాయలు (పిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ రివెరి) ఎక్సుపెల్లరు ఇంగ్లీషు కాండి 500 పౌనులగంటి 11 వరకం 170-0-0

చక్కెర: కాన్పూరు 47-5-6. 47-6-9: బంగారు, పెంటి: నవరను 1 కి (చిల్లరధర) 46-2-0 పెల్లబంగారు తులం 68-4-0. నీలపెంటి తులము 100 కి (రెడి) 125-0-0 తులం పెంటి 1 కి 1-5-0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం

న్యూయార్కు స్టాక్ మార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 6:

న్యూయార్కు పత్తి: అక్టోబరు 22-06/22.06 డిశెంబరు 21.91/21 91 జనవరి 21.84/21.84 మార్చి 21.94/21.95 మే 21 94/21 94 జూలై 21.61/21.61

మిడ్లింగ్ హోజరు 22.43

డిశెంబరు (గరిష్ఠధర)	21.95
(కనిష్ఠధర)	21.91

డిసంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21 93
నిన్న ..	21.93
నేటి ముగింపు వెల	21.91
నిన్న ..	21 94

తాడువలింగ నుచల్యారి

భూమాపటము

మదరాసు, అక్టోబరు 7: మదరాసు నిరసు అసోసియేషను ప్రత్యేక సమావేశము నిన్న సాయంకాలం సమీప భవనములో జరిగినది. యీ అసోసియేషను స్థాపకులు శ్రీ మేయరు రా. బసి తాడువలింగం మదల్యారి భూమాపటమును కొన్నాళ్ళకు పరిహరించాలని తీర్మానించబడెను.

మిక్కిలి ప్రీతితో నుంచుకొను
దివాళి అభినందనములు
బహుమతులు



మినియేచర్ "S-4"
18 క్యా॥ సాలిడ్ గోల్డు
హెవీ కేసు ... ... రు. 185



రెక్యులర్ అరబిక్ లేక న్యూస్టైలిష్ డయాన్సు - అడ్జస్టర్
గేట్‌లూప్ - రెక్టాంగ్యులర్
18 క్యా॥ సాలిడ్ గోల్డు
హెవీ కేసు ... ... రు. 304



మినియేచర్ "T"
18 క్యా॥ సాలిడ్ గోల్డు
హెవీ కేసు ... ... రు. 141

వెస్టెండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి అండ్ కలకత్తా.

రవాణాలు సరకుగా లేవందున, ప్రకటనలేసిన అన్నిరకాలు సప్లయిచేయు సాధ్యము కాకపోవచ్చును. కాని మూడవ్ సరకులు వున్నంతవరకు సాధ్యమైనంతవరకు ఆర్డర్లు నెరవేర్చుటానికి అన్నివిధాల ప్రయత్నము చేసెదము.

WEST END WATCH Co
BOMBAY — CALCUTTA.

పట్టణ వార్తలు

రైల్వే పనివారికి భత్యాలవృద్ధి

మదరాసు, అక్టోబరు 7: అ. భా. రైల్వే పని. కి ఫెడరేషను కార్యదర్శులగు ఎస్. సుబ్బయ్యగారు, రైల్వే బోర్డుగారు పనివారి కొసంగిన సౌకర్యములను గూర్చి తమకిట్లు తెలిపినట్లు ప్రకటించుచున్నారు:—

ఈనెలనుండి రైల్వేభాన్యపు దుకాణాలన్నిటియందు ప్రాండర్డు సుడ్డ పాలు, మున్నగు వస్తువులకు తప్పితే, తక్కిన వస్తువులన్నిటి ధరలు నూటికి 10 వంతు తగ్గించబడినవి అనగా 1943 ఫిబ్రవరి ధరలకు 32.5% వంతు తగ్గిన దన్నమాట

రూ 40 లకు మించిన జీతంగల నౌనుగజిటెడు ఉద్యోగులకు ఎ. బి. సి. ప్రాంతాలలో నున్నవారికి రూ 18, 14, 12 చొ॥న భత్యం లేదా జీతంలో 10% వంతు ఏది తక్కువయితే అది 1944 జులయి 1 నుండి యివ్వబడును మిలిటరీలో చేరిన వారికి యిపుడున్న అలవెన్సులేట్లు లేదా 10% వంతు ఏది తక్కువయితే అది 1-7-44 నుండి యివ్వబడును.

గజిటెడు ఉద్యోగులకు కేంద్రప్రభుత్వంవారు యిస్తున్న స్టేనివాహితులకు 10%, అవివాహితులకు 5% చొ॥న అలవెన్సు, రూ 50, 30 కి తక్కువకాకుండా యివ్వబడును.

కొయినా మాత్రలు

ఇతరవర కిచ్చిన 60 లక్షలు కాక, యింకో 60 లక్షల క్వైనైను మాత్రలు యీ దినువరితిని పంచి యిచ్చుటకు మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి:—

ప్రభుత్వాస్పత్రులు, మునిసిపలు బోర్డు ఆస్పత్రులకు—2,350,000 ప్రైవేటు డాక్టరులకు 800,000 పోస్టాఫీసులకు 22,50 000. ఆరోగ్యశాఖకు, ప్రైవేటు వ్యక్తులకు 13,70,000. ఇతర ఆస్పత్రులకు 4,50,000. తేయాకు తోటలకు 1,96,000 ఇతర ఫాక్టరీ యజమానులకు 28 000. గవర్నమెంటువద్ద నిలవా 56,000.

గుత్తివర్తకునిపై ప్రభుత్వం అపీలులో తీర్పు

మదరాసు, అక్టోబరు 7: గుత్తిలో నొక వర్తకుడు లెక్కలు సరిగా నుంచక తనికీ ఉద్యోగులకు సరకు చూపక, పుష్కలమైన కంట్రోలు అర్డరు నుల్లంఘించిన కేసులో సబు మేజస్ట్రేటు ముద్దాయినికి విడుదలచేయును, నేరం ఉద్దేశపూర్వకంగా చేయలేదనియు, లెక్కలు వ్రాయక పోవుట కేవలం టెక్నికలు లోపమనియు తీర్పు చెప్పెను. దీనిపై ప్రభుత్వంవారు హైకోర్టులో అపీలు చేయగా న్యా॥ బదరుద్దీను గారు మొన్నటినాడు జవాబు తీర్పు చెప్పి, ఇండియా డిఫెన్సురూల్సు ప్రకారం నేరంనకు ఉద్దేశతో సంబంధం లేకుండా దోషిగా నిర్ణయించి, ముద్దాయికి రూ 50 జరిమానా విధించిరి.

మదరాసు రేడియో

అక్టోబరు 8 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 హార్మోనియం సంగీతము (తెలుగు) మ॥ 1-0; రా॥ 7-10 పళని ఆర్. భాగీరథి 1-40, 2-30 కీర్తనలు. మ॥ 2-30 ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. 3-0 మాయవరం బి. సరస్వతి. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-30; రా॥ 8-45 యం. సత్యమూర్తి (ఫిడేలు) 7-55 శ్రోతల పరిచయము. 8-30 విశ్వవిద్యాలయములకై ప్రసారం.

మదరాసు 2. (80-98 మీటర్లు) ఉ॥7-40; మ॥ 2-5; సా॥ 7-25 తెలుగులో వార్తలు. 7-35 పళని ఆర్. భగీరథి. 9-30 హెచ్. రామచంద్రరావు (మురళి)

ఆంధ్ర అకడమికు కౌన్సిలు

ఈ దిగువ ఉపాధ్యాయులు ఆంధ్రవిశ్వవిద్యాలయం అకడమికు కౌన్సిలు సభ్యులుగ యెంచుకోబడిరని రిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు:—

డా॥ టి. భాస్కర మీనను గారు (విశాఖ) రా. బ. వి. కె. నారాయణమీనను (విశాఖ) కె. సత్యనారాయణ రాజమండ్రి. డా॥ రామస్వామి గుంటూరు. సి. వెంకటరావు గుంటూరు. పి కరణాకరమీనను గుంటూరు. పి. కృష్ణమాచారి - రాజమండ్రి. వి. బి. ఆర్. కృష్ణశాస్త్రి-మచిలీపట్నం. వి. నరసింహస్వామి - విజయనగరం. ఎ. వి. నారాయణస్వామి అయ్యరు - కాకినాడ. వి. సాంబమూర్తి సోమయాజులు-విశాఖపట్నం. హెచ్. హరిహరశాస్త్రి-నెల్లూరు. శ్రీమతి ఎ. కామాక్షి-గుంటూరు. బి. గోవిందరావు-గుంటూరు.

ఉభయభాషా ప్రవీణ దండపాణి మిశ్రోగారు, సోంపేట స్కూలులో ఒరియా పండితులు ఆంధ్ర సెనేటు సభ్యులుగ ఎన్నుకోబడిరి.

'శ్రీ గణపతిస్' జ్వరహరి

చలిజ్వరము పట్టు విడుపుగల జ్వరములను గ్యారంటీగా పరిహరించును. జెల 1 డ్రా॥ సీసా 1-కి 1-0-0 వి. పి. చార్జీ రు. 0-10-0.

ఈ క్రింది బోట్లు దొరకును:
1. పెంటెం మెడికలు హాలు, పీఠాపురం.
2. పూల్ల గోపాలంగారు, రేపూడిపాడు.
3. కరి రదువరిరావుగారు, నందిగామజోడు.
4. గుంటిపాటి హనుమంతరావుగారు, తెనాలి.
5. డా॥ పి. వి. రెడ్డిగారు, రేపల్లె.
6. డా॥ గుంటి మెడికల్ మయురభ్రాంతిగారు, తాగర్లమూడి.
7. పవరీ మెడికల్ స్టోరు, రాజమండ్రి.
8. యిమ్మిడిశెట్టి పన్నయ్య అండ్ బ్రదర్సు, చీరాల.

డాక్టరు పూర్ణ్ల పాపయ్య, చేబ్రోలు, గుంటూరు. లా, బ్రాంచి: చీరాల.

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7, Chambu Chetty Street, G. T, Madras